జూలై 16, 2009

గౌ।। శ్రీ జయరామ్ రమేష్ గారు,

కోస్తా, మేనేజ్‌మెంట్ జోన్ (CMZ) నోటిఫికేషన్ 2008 ముసాయిదా పై అందిన అభిప్రాయాలను పరిశీలించ వలసిందిగా మాకు ఇచ్చిన ఈ అవకాశానికి మీకు కృతజ్ఞతలు. పర్యావరణ విద్యా కేంద్రం, అహ్మదాబాద్ సంస్థ దేశవ్యాప్తంగా జరిపిన 35 సంప్రదింపులలో లిఖితపూర్వకంగాను, మౌఖికంగాను విస్తృత స్థాయిలో అందిన లబ్దిదారుల అభిప్రాయాలను కూడా మేము అధ్యయనం చేయడం జరిగింది. దీంతోపాటు (జతచేసినటువంటి మా) ఈ నివేదికలో మేము ఇంకా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోను, ముంబై మెట్రోపాలిటన్ ప్రతినిధులతోను, అలాగే, పల్లె వారి (చేపలు పట్టే వారి) ప్రతినిధులతోను, అనేకమంది స్త్రీలతోను జరిపిన చర్చల ఆధారంగా మేము మా సిఫార్సులను తయారు చేయడం జరిగింది.

CMZ నోటిఫికేషన్ 2008ను గడచిపోయిన కాల దోషం పట్టిన చట్టంగా వదిలివేయవలసిందిగా మేము విజ్ఞప్తి చేస్తున్నాము. CMZ నోటిఫికేషన్ 1991ను ఒక మౌలికమైన ఆధారంగా పెట్టుకుని శీతోష్ణస్థితిలోని మార్పులచే ప్రభావితం చేయబడే సముద్ర మట్టం పెరుగుదల వంటి రాబోయే సవాళ్లను, విపరీతంగా పెరిగిపోతున్న తీరప్రాంతపు జనాభా ఫలితంగా తీరప్రాంతపు వనరులపై కలిగే ఒత్తిళ్లను మరియు వివిధ రకాలైన జీవసంబంధిత వైవిధ్యంపై ఒత్తిళ్ళను కూడా పరిగణనలోనికి తీసుకుంటూ దానిలో మార్పులు చేయాలి. తీరం వెంబడి నివసిస్తూ వుండే ఇంచుమించు 25 శాతం జనాభా, తీరప్రాంతానికి రమారమి 50 కి.మీ. దూరంలో నివసిస్తూ వుండే వారిపైన, అలాగే, రమారమి 10 మిలియన్ల జాలరుల జనాభాపైనా, వారి జీవిత, జీవనోపాధుల భద్రతలు మనం ఇప్పుడు తీసుకునే నిర్ణయంపై ఆధారపడి వుంటాయి. కోస్తా ప్రాంతపు జీవావరణ వ్యవస్థ ద్వారా సంక్రమిస్తున్న వినూత్నమైన లబ్ధిని చిరకాలం కాపాడుకోవటానికి నియమ నిబంధనలతో పాటు, పంచాయితీలకు, నగరపాలకులకు ఇంకా ఇతర స్థానిక సంస్థలను సామాజిక స్పృహను కలిగించటం, చైతన్యవంతులను చేయటం ఎంతైనా అవసరం.

ఈ ముఖ్యమైన బాధ్యతను మేము ఒక నెలలోపునే నిర్వర్తించడానికి సహాయ, సహకారాలను అందించిన మీకు, మంత్రిత్వశాఖలోని అధికారులకు మేము మరోసారి కృతజ్ఞతలను తెలుపుకుంటున్నాము.

అభినందనలతో,

మీ విశ్వాసపాత్రులు,

సం.
**ప్రొ।। ఎమ్.ఎస్. స్వామినాథన్**
(ఛైర్మన్)
ఛైర్మన్, ఎమ్.ఎస్.ఎస్.ఆర్.ఎఫ్.

సం.
**డా।। శైలేష్ నాయక్,**
(సభ్యుడు)
కార్యదర్శి, ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వశాఖ

సం.
**Ms. సునితా నారాయణ్,**
(సభ్యురాలు)
డైరెక్టర్,
సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్.

సం.
**శ్రీ జె.ఎమ్. మౌస్కర్,**
(సభ్యుడు)
అదనపు కార్యదర్శి,
పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వశాఖ

# విషయసూచిక

| | | |
|---|---|---|
| సంక్షిప్త సారాంశం | | 3 |
| కమిటీ యొక్క పరిశీలనాంశాలు మరియు కమిటీ బాధ్యతలు | | 5 |
| పరిచయం : CMZ నోటిఫికేషన్ 2008కు దారితీసిన సంఘటనలు | | 6 |
| CMZ ముసాయిదా నోటిఫికేషన్‌పై అభిప్రాయాలు | | 9 |
| పరిశీలనాంశాలు 1 : | మంత్రిత్వశాఖ, CMZ 2008 ముసాయిదా నోటిఫికేషన్ పై అందుకున్న అభిప్రాయాలను పరిశీలించడం. | 11 |
| పరిశీలనాంశాలు-1 : | కమిటీ యొక్క సిఫార్సులు | 13 |
| పరిశీలనాంశాలు-2 : | ఇంటిగ్రేటెడ్ కోస్టల్ జోన్ మానేజ్‌మెంట్ కోసం తయారుచేసిన విధి విధానాలపై సలహాలు ఇవ్వటం. | 14 |
| భవిష్యత్‌కు ఎజెండా | | 15 |
| అనుబంధాలు | | 27 |

*తెలుగు అనువాదం మరియు ముద్రణ సహకారం : CEE*

## సంక్షిప్త సారాంశం :

**CMZ** నోటిఫికేషన్ 2008 ముసాయిదాపై భవిష్యత్తులో చేపట్టవలసిన చర్యలను గురించి సిఫార్సు చేయవలసిందిగా, పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము, జూన్ 15, 2009 నాడు ప్రొ. ఎమ్.ఎస్. స్వామినాథన్ అధ్యక్షతన, నలుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీలో ఇతర సభ్యులు – డా. శైలేష్ నాయక్, కార్యదర్శి, ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వశాఖ; శ్రీ. జె.ఎమ్.మౌస్కర్, అదనపు కార్యదర్శి, పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వశాఖ మరియు శ్రీమతి సునితా నారాయణా, డైరెక్టర్, సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్. ఈ కమిటీకి క్రింద వివరించిన పరిశీలనాంశాలు (టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) ఇవ్వబడ్డాయి.

- CMZ నోటిఫికేషన్ 2008 ముసాయిదాపై మంత్రిత్వశాఖ అందుకున్న అభిప్రాయాలను పరిశీలించడం.
- సంయుక్త తీరప్రాంత నిర్వహణకై (ఇంటిగ్రేటెడ్ కోస్టల్ జోన్ మానేజ్‌మెంట్) కు విధి, విధానాలపై సలహానివ్వడం.

ఈ కమిటీ తన వివిధ సమావేశాలు, చర్చలలో కోస్తా ప్రాంతానికి సంబంధించి త్వరలో పరిష్కరించవలసిన అనేక సమస్యలు ఉన్నట్లుగాను గమనించింది. తమకిచ్చిన కాలపరిమితి తక్కువగా వుండడం వల్ల, ఈ కమిటీ తన నివేదికలో ఈ అంశాలను రేఖామాత్రంగానే వివరించింది, వీటిపై తీసుకొనవలసిన చర్యలను తీసుకునేందుకు వీలుగా, ప్రభుత్వము అవసరమైన చర్చలను ప్రారంభించి వీటి ఫలితాల ఆధారంగా CRZ నోటిఫికేషన్ 1991కు మార్పులు, చేర్పులు చేయవలసిందిగా సలహానిచ్చింది.

### కమిటీ ఇచ్చిన సిఫార్సులు, సంక్షిప్తంగా ఈ క్రింద వివరించబడ్డాయి :

కమిటీ నేడు భారత తీరప్రాంతం రెండింతలుగా ఒత్తిడులకు గురయ్యే అవకాశం వున్నది అని అభిప్రాయపడుతోంది. ఒక వైపు ఊహించని విధంగా పట్టణ మరియు పారిశ్రామిక అభివృద్ధి, ఫలితంగా సంభవించే ఒత్తిడిని ఎదుర్కొనవలసి వస్తోంది. మరో వైపు చూస్తే 'వాతావరణంలో మార్పు' ప్రభావం వల్ల అధికమౌతున్న తుఫానులు, వరదలు, సముద్ర మట్టం పెరుగుదల వల్ల ప్రమాదాలు ఎదుర్కొనే పరిస్థితి ఉంది. ఇవన్నీ కూడా కోస్తా ప్రాంత పరిరక్షణకు మరియు అక్కడి నివాసుల భద్రతకు అమిత శ్రద్ధాసక్తి మరియు కడు జాగ్రత్త అవసరం అని స్పష్టం చేస్తున్నాయి. తీర ప్రాంతాలు చేపలు పట్టే పల్లెవారికి నివాసాలు అన్న విషయం మనందరికి తెలిసిందే. ఈ జాతి వారు ప్రస్తుతం అత్యధిక ప్రమాదకర పరిస్థితిలో వున్నారు. బాధాకరమైన విషయం ఏమిటంటే ఈ ప్రమాదం ఒకవైపు పర్యావరణ పరిరక్షణ పథకాల ద్వారా అలాగే, మరో వైపు అభివృద్ధి పథకాల వల్ల జరుగుతుంది. తీరప్రాంతాలు చేపలుపట్టే వారికి ఆవాసాలు అన్న విషయం మన అందరికీ విదితమే. దీనిని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్‌లోని కోస్తా ప్రాంత నిర్వహణకు ప్రతిపాదించే పాలసీలు ఈ చెడు ప్రభావాలను త్రిప్పికొట్టగలిగవే విధంలో రూపొందించాలి. అలాగే సున్నిత ఆవరణాల సంరక్షణకు మరియు జీవనోపాధుల భద్రతకు సక్రమ మార్గాలు కనుక్కోవటం అనేది మనముందున్న సవాలు.

**టి.ఓ.ఆర్-1 (టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) కు సిఫార్సులు :** CMZ నోటిఫికేషన్ 2008ను కాలదోషం (Lapse) పట్టనివ్వండి. అలాగే ప్రస్తుతం వున్న CRZ నోటిఫికేషన్ 1991లో, ఈ సిఫార్సులను బట్టి తీరప్రాంత నిర్వహణను మెరుగుపరచడం కోసం మార్పులు, చేర్పులు తీసుకురావాలి.

**టి.ఓ.ఆర్-2 (టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) కు సిఫార్సులు :** కోస్త ప్రాంతాలకు ఒక ఎజెండా

- CRZ విషయంలో జరుగుతూ వుండే ఉల్లంఘనలను అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానంతో పర్యవేక్షించటం ద్వారా, అలాగే పటిష్టమైన అమలు విధానం ద్వారా, రెగ్యులేటరీ మరియు న్యాయపరమైన సంస్కరణల ద్వారా నిరోధించాలి.
- CRZలో మార్పుల ద్వారా జాలరుల కుటుంబాలకు, జీవనోపాధులకు, పరిసర ప్రాంతాలకు భద్రత కల్పించాలి.
- ముంబై పరిసర ప్రాంతాలలో అభివృద్ధి, పునరాభివృద్ధి అన్నదానికి సంబంధించిన అంశాలను స్థానిక ప్రాంతీయ సవరణలు ద్వారా పరిష్కరించాలి.
- తీరప్రాంతాలలో పోర్ట్‌లు విస్తృతంగా అభివృద్ధి చెందకుండా, వీటి వల్ల తీర ప్రాంతంపై పడే మొత్తం చెడు ప్రభావాన్ని పరిగణిస్తూ సరైన నియమ నిబంధనలను ప్రవేశపెట్టాలి.
- భూ సంబంధ పరిశ్రమల కాలుష్య జలాల విడుదలకు, చవకైన ప్రత్యామ్నాయంగా తీర ప్రాంతాలు తయారు కాకుండా , సముద్రపు నీటిలోనికి వ్యర్థ జలాలను, కాలుష్యమైన నీటిని విడుదల చేయటంలో పాటించవలసిన ప్రమాణాలను ఇంకా కఠినతరం చేయాలి.
- చర్చలు, సంప్రదింపులు జరిపిన తర్వాత అండమాన్, నికోబార్, అలాగే లక్ష ద్వీపాలకు కొత్త మేనేజ్మెంట్ విధానాన్ని ప్రవేశ పెట్టాలి.
- సున్నితమైన కోస్తా ప్రాంతాల సంరక్షణ వంటి ఏదైనా ఒక నూతన సంరక్షణ విధానాన్ని ప్రవేశపెట్టేటప్పుడు వాటి / దాని యొక్క ప్రభావం అక్కడి వాస్తవ్యులపై ప్రాముఖ్యంగా చేపలు పట్టి జీవించే వారిపై ఏవిధంగా ఉంటుంది అనే దానిని జాగ్రత్తగా పరిగణించిన తరువాత ప్రవేశపెట్టాలి.
- స్పష్టమైన నిర్వచనాలు, వివరణల ద్వారా మడ అడవుల సంరక్షణను పటిష్టం చేయాలి.
- పల్లెవాసులకు జాలరుకు వారి జోవనోపాధికి ఏ విధమైన అడ్డు, ఆంక్షలు కలుగకుండా సముద్రం వైపుకు గల ప్రాంతాన్ని కూడా చేర్చి ప్రస్తుత భవిష్యత్ కాలంలో జరిగే జరగబోయే నష్టాల నుండి భద్రత కల్పించాలి.
- పరిశోధన మరియు క్రమపరచే / నిరోధించే సామర్థ్యాన్ని అన్ని స్థాయిలలో కూడా బలోపేతం చేస్తూ, తగిన చర్యలు చేపట్టాలి.
- భవిష్యత్తులో సంభవించబోయే సముద్ర మట్టం పెరుగుదల మరియు తీరప్రాంతాలు ఎదుర్కోబోయే ఇతర ప్రమాదాలను తట్టుకుని నిలబడగలిగే విధానాలను ప్రవేశపెట్టాలి.

## 1. కమిటీ యొక్క పరిశీలనాంశాలు, పురమాయించిన పని :

**CMZ** నోటిఫికేషన్ 2008 ముసాయిదాపై భవిష్యత్తులో చేపట్టవలసిన చర్యలను గురించి సిఫార్సు చేయవలసిందిగా, పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము, జూన్ 15, 2009 నాడు ప్రొ. ఎమ్.ఎస్. స్వామినాథన్ అధ్యక్షతన నలుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీలోని ఇతర సభ్యులు – డా. శైలేష్ నాయక్, కార్యదర్శి, ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వశాఖ; శ్రీ జె.ఎమ్.మౌస్కర్, అదనపు కార్యదర్శి, పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వశాఖ మరియు శ్రీమతి సునితా నారాయణ్, డైరెక్టర్, సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్. ఈ కమిటీ క్రింద వివరించిన పరిశీలనాంశాలను (టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) ఇవ్వబడింది.

- CMZ నోటిఫికేషన్ 2008 ముసాయిదాపై మంత్రిత్వశాఖ అందుకున్న అభిప్రాయాలను పరిశీలించడం.
- సంయుక్త తీరప్రాంత నిర్వహణకై విధి, విధానాలపై సలహానివ్వడం.

ఈ కమిటీ పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వశాఖ (MoEF) అందుకున్న అభిప్రాయాలను పరిశీలించింది. వివిధ గ్రూపుల ప్రతినిధులతోను, CMZ నోటిఫికేషన్ 2008 ముసాయిదా పైన తమ అభిప్రాయాలను వెలిబుచ్చిన వారితో ఈ కమిటీ 5 సమావేశాలను నిర్వహించింది. ఈ సమావేశాలు ఈ క్రింది విధంగా జరిగాయి.

- జూన్ 27, 2009 – CRZ మరియు CMZ కు సంబంధించిన విషయాలపై చర్చించడానికి.
- జూలై 7, 2009 – కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులను కలవడానికి.
- జులై 8, 2009 – ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రతినిధులను కలవడానికి.
- జూలై 11, 2009 – N.G.O.లను మరియు సముద్ర జాలరుల సంఘాల ప్రతినిధులను కలవడానికి.
- జూలై 16, 2009 – నివేదికను పూర్తిచేయడానికి.

## 2. పరిచయం - CMZ నోటిఫికేషన్ 2008కు దారితీసిన సంఘటనలు :

**1980** ల ప్రారంభదశలో అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ తీసుకున్న చొరవతో భారతీయ తీరప్రాంతాన్ని రక్షించుకోవడానికి, కాపాడుకోవడానికి ప్రయత్నాలు మొదలు పెట్టబడ్డాయి. 1981లో శ్రీమతి ఇందిరా గాంధీ తీరప్రాంతపు ప్రభుత్వాలకు తీరప్రాంతపు అభివృద్ధిని చేపడుతూ వుంటూనే, తగినన్ని జాగ్రత్త చర్యలను తీసుకోవాలని సలహా ఇస్తూ ఒక 'అడ్వజరీ' ను పంపడం జరిగింది. అటుపిమ్మట, సముద్రపు ఒడ్డులను (బీచ్‌లను) రక్షించడానికి జారీ చేసిన మార్గదర్శక సూత్రాలు చట్టపరమైన సహాయ, సహకారాలు సరిగ్గా లభ్యమవకపోవడంవల్ల పనిచేయడం లేదని తెలిసింది. దీన్ని అనురించి ఫిబ్రవరి 1991లో పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వశాఖ CRZ నోటిఫికేషన్‌ను జారీచేసింది.

CRZ 1991 నోటిఫికేషన్ High tide line నుండి 500 మీటర్ల భూమి వైపుకు మరియు 100 నుండి 150 మీటర్ల భూమి వైపుకు జరిగే కార్యకలాపాలను HTL నుండి భూమికి 100 మీటర్ల నుండి 150 మీటర్ల లోపున సముద్రపు పోటు ప్రభావంతో వుండేటటువంటివి, అంటే సముద్రపు చీలికలు, నదీముఖ ద్వారాలు, అఖాతాలు మున్నగు వాటిని కూడా నిరోధిస్తుంది, మరియు నియంత్రిస్తుంది. మరియు 500 మీటర్ల ప్రాంతాన్ని అక్కడి పరిస్థితిని బట్టి 4 జోన్లుగా విభజించటం ద్వారా క్రమబద్ధకరించటం జరిగింది. ఈ విభజించబడిన ప్రాంతాలు CRZ -I (పర్యావరణ పరంగా సున్నితమైన ప్రాంతాలు మరియు ఆటుపోట్లకు గురయ్యేవి). CRZ II (పట్టణ లేదా అభివృద్ధి చెందిన ప్రాంతాలు) CRZ III (గ్రామీణ ప్రాంతాలు) మరియు CRZ IV (అండమాన్ నికోబార్ మరియు లక్షదీవులు).

గడిచిన 18 సంవత్సరాలలో ఈ మంత్రిత్వశాఖ CRZ నోటిఫికేషన్‌లో 25 సార్లు మార్పులు, చేర్పులు చేసింది. CRZ ను పర్యవేక్షించడంలోను, అమలు చేయడంలోనూ సంబంధం వున్న అనేక విషయాలు చర్చింపబడి, దేశంలోని వివిధ కోర్టులలో నిర్ణయాలు తీసుకోబడ్డాయి. ఏప్రిల్ 18, 1986 నాడు గౌ. సుప్రీమ్‌కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఈ మంత్రిత్వశాఖ రాష్ట్ర స్థాయిలోను, జాతీయ స్థాయిలోను 13 కోస్టల్ జోన్లకు మేనేజ్‌మెంట్ అథారిటీలను నెలకొల్పింది. ఈ రాష్ట్ర/కేంద్ర పాలిత ప్రాంత అథారిటీలు పర్యావరణ (రక్షణ) చట్టం 1986 క్రింద నెలకొల్పబడి, CRZ నోటిఫికేషన్ అమలు మరియు పర్యవేక్షణ అధికారాన్ని చట్ట ప్రకారం కలిగివున్నాయి. అయితే, ఈ కాలంలో కూడా అతిక్రమణలు, ఉల్లంఘనలు కొనసాగుతూనే వున్నాయి. దానితోపాటు ఒరిజినల్ నోటిఫికేషన్లో వివిధ అంశాలను పునః పరిశీలించాలి అనే డిమాండ్ కూడా.

అయితే, అనుకున్నట్లుగా CRZ నోటిఫికేషన్‌ను అనుసరించడం, అమలు చేయడం విజయవంతం కాలేదనే విషయం మాత్రం ఋజువయిపోయింది. ఈ సందర్భంలోనే 2004లో, మంత్రిత్వశాఖ ప్రొ. ఎమ్.ఎస్. స్వామినాథన్ అధ్యక్షతన ప్రస్తుతం వున్న CRZ ను పునః పరిశీలించవలసిందిగా, అలాగే తీర ప్రాంతాల నిర్వహణకు ఒక ఎజెండాను సమర్పించడానికి నియమించడం జరిగింది. ఫిబ్రవరి 2005లో ఈ కమిటి తన నివేదికను మంత్రిత్వశాఖకు సమర్పించింది. ఈ నివేదిక తీరవాసుల జీవనోపాధులను పరిరక్షించి, తీర ప్రాంతాన్ని కాపాడడానికి స్పష్టమైన సిఫార్సులు చేసింది. **(బాక్స్ చూడండి : కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ : ఎమ్.ఎస్. స్వామినాథన్ రిపోర్టు ద్వారా సిఫార్సు చేయబడిన మార్గదర్శక సూత్రాలు).**

దీనిలో వుండే అంశాలన్నింటినీ సంపూర్ణంగా పరిశీలించే దృష్టితో మంత్రిత్వ శాఖ జూన్ 2004లో ప్రొ॥ ఎమ్.ఎస్. స్వామినాథన్ గారి అధ్యక్షతన ఒక నిపుణుల కమిటీని నియమించింది. ఈ కమిటీ తన నివేదికను 2005లో సమర్పించింది. ఈ కమిటీ సిఫార్సుల ఆధారంగా మంత్రిత్వశాఖ 1.5.2008 నాడు ఒక కోస్టల్ మేనేజ్‌మెంట్ జోన్ (CMZ) నోటిఫికేషన్ ముసాయిదాను జారీ చేసింది. తిరిగి 9.5.2008 తేదీన ఈ చట్టంలో మార్పులు చేస్తూ ఒక సవరణ (ఎమెండ్మెంట్)ను జారీ చేస్తూ ఎన్విరాన్‌మెంట్ (ప్రొటెక్షన్) యాక్టు 1986 ననుసరించి, ప్రజానీకం వద్ద నుండి సూచనలు, అభ్యంతరాలను ఆహ్వానిస్తూ, నోటిఫికేషన్ జారి చేసిన తేదీ నుండి 60 రోజుల లోపున వాటిని సమర్పించవలసినదిగా కోరింది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వాల అభ్యర్థనల మేరకు ఈ నోటిఫికేషన్ ముసాయిదాను తిరిగి 22.7.2008 నాడు మరోసారి (రి)నోటిఫై చేసి సూచనలను, అభ్యంతరాలను అందుకోవడానికి కాలవ్యవధిని పెంచడం జరిగింది.

**కోస్తాజోన్ల నిర్వహణ : ఎమ్.ఎస్. స్వామినాథన్ నివేదిక 2005లో పొందుపరచిన మార్గదర్శక సూత్రాలు**

- చేపలను పట్టే పల్లెవారి జీవనోపాధులకు వారి ఆవాసాలకి భద్రత కల్పించాలి. కారణం వారందరూ వారి ఆహారం కోసం, సంపాదన కోసం సముద్రపు సంపదపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అంతే కాకుండా తీరం వెంబడి వ్యవసాయం వృత్తిగా గల రైతులు ఎదుర్కొనబోయే సమస్యలపై దృష్టి సారించాలి.
- తీరప్రాంతం వెంబడి వుండే సహజ సంపదను సాంస్కృతిక వారసత్వపు సంపదను, రామ్సర్ సైట్స్‌తో పాటుగా ఆలివ్ రిడ్లీ తాబేళ్లు గుడ్లు పెట్టివుండే ప్రదేశాలను కూడా సంరక్షించాలి.
- మడ అడవుల సంరక్షణ, రక్షణ కవచంగా ఉండే వృక్ష సంపదను మరియు జీవ వైవిధ్యాన్ని కాపాడటం ద్వారా జీవావరణ పరిరక్షణను చేపట్టాలి.
- వాతావరణ మార్పుల వల్ల సంభవించే సముద్ర మట్టం పెరుగుదల, తుఫానులు, వరదలు, ఉప్పెనలు మరియు సునామీలను తట్టుకోగలిగే విధంగా కోస్తా ప్రాంత వాసులను బలోపేతం చేయాలి.
- సముద్రపు నీరు కాలుష్యం అవడాన్ని నిరోధించాలి. స్వదేశి మార్కెట్లో అమ్మబడేవి లేక ఎగుమతి చేయబడే చేపలు మరియు ఇతర సముద్ర ఉత్పత్తులలో ఏవిధమైన పురుగుల మందులు, క్రిమిసంహారకాలు, లేక విషపూరితమైన అవశేషాలు గాని వుండకుండా చూడాలి. దీనిద్వారా బెస్త/పల్లెవారి ఆదాయానికి భద్రతకుకూడా అందించగలుగుతాము.
- తీరప్రాంతంలో నివసిస్తూ వుండే ఇంచుమించు 25 కోట్ల జనాభా యొక్క జీవితాలను, వారి జీవనాధారాన్ని కాపాడడానికి తగిన చర్యలు చేపట్టడం ప్రారంభించాలి. అలాగే తీర ప్రాంతాలలో మెగా సిటీలను కాపాడడానికి చర్యలు తీసుకోవాలి.

CRZ నోటిఫికేషన్‌కు ఇప్పుడు ప్రతిపాదించిన CMZ ప్రతిపాదనకు మధ్య వున్న కీలకమైన తేడాలివి.

- 1991 నాటి CRZ నోటిఫికేషన్ అన్నది ఒక నియమబద్ధమైన నియంత్రణ మీద ఆధారపడి వుంటే, 2008నాటి CMZ నోటిఫికేషన్ ప్రణాళిక ఆధారంగా నిర్వహణ, యాజమాన్యం పై దృష్టి సారిస్తోంది. అంతేకాకుండా CRZ ఆటు, పోటు మధ్య ప్రాంతానికి అంటే HTL నుండి 500 మీటర్లు భూమివైపు ప్రాంతంలో కార్యకలాపాలను క్రమబద్ధీకరిస్తుంది. అయితే జలాశయాలు, ఇతర నీటి వనరులు ఇందులో కలుపబడలేదు. CMZ పరిధి సముద్రములోని 12 నాటికల్ కి.మీ. వరకు విస్తరించి వుంటుంది మరియు భూమి వైపుకి ఆ ప్రాంత మునిసిపాలిటీ లేదా పంచాయితీల పరిపాలనా పరమైన సరిహద్దు (జ్యూరిడిక్షన్) లేకపోతే జీవావరణపరమైన సరిహద్దు వరకూ వ్యాపించి ఉంటుంది. దీనిలో సముద్ర ఆటు పోట్లకు గురయ్యే ప్రాంతం, నీటి గుంతలు ఇంకా Sea bed కూడా కలుపబడింది.
- CRZ, HTL నుండి భూమివైపు 500 మీటర్ల లోపు కార్యకలాపాలను క్రమబద్ధీకరిస్తుంది. ఈ ప్రాంతం కోస్తా ప్రాంతం అంతా కూడా ఒకే విధంగా (500 మీటర్లు) వుంటుంది. అయితే ఏదైనా ఒక నిర్దిష్టమైన ప్రదేశానికి దీనికి మించి సంరక్షణ అవసరమైనా కూడా దీనికి అవకాశం లేదు. CMZ ప్రాంతాలకు అయితే ఒక సెట్ బ్యాక్ లైన్ ఆధారంగా ఇటువంటి సంరక్షణ అవసరమయిన నిర్దిష్ట ప్రాంతాలను గుర్తింపబడతాయి. ఈ సెట్‌బ్యాక్ లైన్ అనేది ఆ ప్రాంతం ఉపరితలం ఎత్తూ, భూమి స్వరూపం, సముద్రమట్టపు తీరుతెన్నులు మరియు ఒడ్డు కోతకు గురికావడం, స్థానభ్రంశం చెందటం, మున్నగు ఆధారాలతో నిర్ణయించబడుతుంది. మరోలా చెప్పాలంటే CMZ ప్రాంతం 500 మీటర్ల వెడల్పు కన్నా ఎక్కువ కానీ తక్కువకానీ ఉండవచ్చు. ఆ ప్రాంతం యొక్క దుర్భలత్వాన్ని బట్టి ఇటువంటి సెట్‌బ్యాక్ మంత్రిత్వశాఖచే అనుమతింపబడిన అధీకృతమైన ఏజెన్సీల ద్వారా నోటిఫికేషన్ ఇచ్చిన తేదీ నుండి 2 సం॥రాలలో నిర్ణయింపబడుతుంది.
- CRZ లో క్రమబద్ధీకరించిన ప్రాంతం 4 కేటగిరీలుగా విభజింపబడింది. భద్రత కల్పించవలసిన స్థాయి మరియు నిషేధాల గురించి నిర్ణయిస్తూ అయితే, CMZ లో కేటగిరీలు ఇంచుమించుగా

ఒకేలాగ ఉన్నా, వాటిని క్రమబద్ధీకరించే పద్ధతి మారుతోంది. CRZ లోను అలాగే CMZ లోను కూడా జోన్ 1 జీవావరణపరంగా సున్నితమైనవిగా నిర్దేశింపబడిన ప్రాంతాలను కలిగి వుంటుంది. అయితే క్లిష్టమైన తేడా ఏమిటంటే CRZ లో కేటగిరి 1 గా వర్ణింపబడిన ప్రాంతం "అభివృద్ధి సాధ్యం కాని" ప్రాంతం. దానిలో కొన్ని కార్యక్రమాలకు మాత్రమే అనుమతి ఉంది. అయితే ఏళ్లు గడిచే కొద్దీ, ఒక దాని తర్వాత ఒకటిగా వచ్చిన అమెండ్‌మెంట్స్ ఫలితంగా ఈ కార్యకలాపాల పరిధి ఇంకా విస్తృతం అయ్యింది. అయితే CMZ విషయంలో ఇది ఇలా లేదు. జోన్1లో అనుమతింపబడిన కార్యక్రమాల పరిధి ఇంటిగ్రేటెడ్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ ప్లాన్ ద్వారానే వివరించడానికి వదిలివేయబడింది. CRZ కేటగిరీ II లో క్రమబద్ధీకరింపబడిన జోన్ – పట్టణ మరియు మునిసిపల్ ప్రాంతాలలోనైనా సరే 500 మీటర్ల వరకు నియంత్రీకరించబడింది. అదే CMZ II లో అన్ని పట్టణ మరియు పారిశ్రామిక వాడలు అలాగే 'ప్రత్యేక ఆసక్తి కలిగిన ప్రాంతాలు' కూడా ఉంటాయి అనే విషయం తెలుస్తుంది. CRZ మాదిరిగా కాకుండా CMZ నోటిఫికేషన్ పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల మధ్య ఏ విధమైన ప్రత్యేకతను, విశిష్టతను / తేడాను చూపదు. అంతే కాకుండా CRZ లో మాదిరిగా నియంత్రీకరించిన సరిహద్దు రేఖ, ఈ విషయంలో 500 మీటర్లు కాదు కాని అది పూర్తిగా మునిసిపాలిటీ లేక కార్పోరేషన్ సరిహద్దులు అయి వుంటుంది. CMZ జోన్ III లో ఇతర ఖాళీ స్థలాలన్నీటితో పాటు ఆటు పోట్ల ద్వారా ప్రభావితం కలిగిన లోతట్టు నీటి ప్రాంతాలన్నీ కలిసి వుంటాయి. కానీ CRZ మరియు CMZ లలో, జోన్– IV అండమాన్ నికోబార్ మరియు లక్షద్వీపాలకై వుంది. కానీ CRZ లో ఉన్న తేడా ఏమిటంటే ఈ ద్వీపాలు/దీవులలో కూడా 500 మీటర్ల ప్రాంతం అంతా క్రమబద్ధీకరించబడినది. CMZ లో మాత్రం ద్వీపంలో వుండి అన్ని కార్యక్రమాలు కూడా సంయుక్త ప్రణాళిక ద్వారానే నిర్వహింపబడతాయి.

- CRZ లో II మరియు III కేటగిరీలలో నిషేధింపబడిన మరియు అనుమతించబడిన కార్యకలాపాల లిస్టు వుంది. కేటగిరీ I లో పరిమితమయిన అభివృద్ధి కార్యకలాపాలకు అనుమతి ఇవ్వబడింది. కార్యకలాపాలకై అనుబంధం II ను చూడండి. CMZ లో, జోన్–I మరియు II లలో నిర్వహణ అనేది ఒక సంయుక్త తీరప్రాంతపు జోన్ మేనేజ్‌మెంట్ ప్రణాళికను తయారుచేయడం ద్వారా జరుగుతోంది. అయితే, ఇటువంటి ప్రణాళిక తయారుచేయబడిన తరువాత దానికి కేంద్ర ప్రభుత్వపు అనుమతి కావాల్సి వుంటుంది. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే సెట్ బ్యాక్ లైన్ నుండి భూమి వైపునకు చేసే అభివృద్ధి, ప్రాంతీయత టౌన్ మరియు కంట్రీ ప్లానింగ్ రూల్స్‌నకు లోబడి **('నోటిఫికేషన్ జారీ చేయబడిన రోజున ఉన్న పద్ధతుల ప్రకారం)** ఉంటుంది.

- మరోలా చెప్పాలంటే అభివృద్ధికోసం వున్న రూల్స్ ఘనీభవించబడినవి (ఫ్రోజెన్) మరియు తదుపరి చేయు మార్పులకు కేంద్ర ప్రభుత్వము వారి అనుమతి తీసుకోవాల్సి వుంటుంది. ముఖ్యంగా కంట్రోల్ జోన్ ఇక మీదట 500 మీటర్లు కాదు. కానీ పూర్తిగా ఆ ప్రాంత మునిసిపల్ లేక కార్పోరేషన్ లిమిట్స్ అయి వుంటుంది. CMZ జోన్ –II లో చేపట్టడానికి అనుమతింపబడిన అభివృద్ధి పనులు నోటిఫికేషన్‌లోని అనుబంధం – IV లో చూపబడినవి. ఈ అనుబంధంలోనే ఇతర వివరాలు అంటే ఈ కార్యకలాపాలకు వివిధ స్థాయిలలో వుండే పనులకు అనుమతినిచ్చే ఏజెన్సీ గురించి, వివరణగా చూపబడ్డాయి. అందుచేత ఉదాహరణకు చేపల వేటకు సంబంధించి సాంప్రదాయబద్ధమైన ఫిష్ ప్రోసెస్సింగ్, ఐస్ ప్లాంట్, క్రషింగ్ సౌకర్యాలకు అనుమతి కేవలం స్థానిక / ప్రాంతీయ అధికారుల నుండే కావలసి వుంటుంది. అయితే, జెట్టీల మరియు ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణానికి అనుమతి రాష్ట్ర స్థాయిలో వుండే తీర ప్రాంతపు మేనేజ్‌మెంట్ అధికారుల వద్ద నుండి తీసుకోవలసి వుంటుంది. అదేమాదిరిగా పర్యావరణ ప్రభావం కలిగిన మదింపు (ఇంపాక్ట్ ఎసెస్‌మెంట్) చేయబడిన నివేదిక ఆధారంగా ఒక సంయుక్తంగా వుండే పోర్ట్, హార్బర్, జెట్టీ లేక లంగరువేసే సౌకర్యానికి మంత్రిత్వశాఖ (MoEF) మాత్రమే అనుమతినివ్వ వలసి వుంటుంది.

# 3. CMZ నోటిఫికేషన్ ముసాయిదాపై అభిప్రాయాలు

నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత మంత్రిత్వశాఖ అధిక సంఖ్యలో సూచనలను మరియు అభ్యంతరాలను లబ్దిదారులలోని వివిధ వర్గాల నుండి, అంటే రాష్ట్ర ప్రభుత్వాలనుండి, పల్లె వారి సంఘాల వరకు అందుకుంది. ప్రజానీకంతో సంప్రదింపులు, చర్చలు జరపడానికి వీలుగా అహ్మదాబాద్ కేంద్రంగా గల సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ – CEE అనే సంస్థ సహకారాన్ని తీసుకుంది. CEE ఇంతవరకు స్థానిక ప్రజాప్రతినిధులతోను, ప్రభుత్వేతర సంస్థలతో 35 సంప్రదింపులు జరిపింది. CEE సెప్టెంబరు 2008లో తన నివేదికను సమర్పించింది. ఈ నివేదికలోని కీలకాంశాలన్నిటిని CEE Director చేసిన ఒక ప్రజెంటేషన్‌లో సంక్షిప్తపరచి, జూన్ 27, 2009 నాడు జరిగిన కమిటీ మొదటి సమావేశంలో చర్చించటం జరిగింది. **(CEE నిర్వహించిన చర్చల వివరాలకోసం బాక్స్ చూడండి)**

2008లో సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ ఫారెస్ట్స్ మంత్రిత్వశాఖపై ఏర్పాటుచేయబడిన పార్లమెంటరీ కమిటీ ఈ నోటిఫికేషన్ ముసాయిదాను పరిశీలించింది. చర్చల తర్వాత పార్లమెంటరీ సంఘం "లబ్దిదారులు ముఖ్యంగా జాలరులు / బెస్తవారి, తీరప్రాంతపు వాసుల నుండి తెలుపబడిన సమస్యలను చక్కబెట్టకుండా 'ఈ CMZ నోటిఫికేషన్ అమలు చేయడంలో

### సి.ఇ.ఇ. వారు జరిపిన సంప్రదింపుల ఫలితాలు సంక్షిప్తంగా...

- CRZను అలాగే వుంచి, ఇంకా మెరుగుపరచేందుకు దాంట్లో మార్పులు చేయాల్సిన అవసరం వుంది. అంతేకాకుండా సెట్ బ్యాక్ లైన్, జీవావరణపరంగా సున్నితమైన ప్రాంతాల విషయంలోను, సంయుక్త తీరప్రాంత జోన్ నిర్వహణను మరియు కార్యనిర్వహణలో విధి విధానాలలో ఇంకా స్పష్టతను తీసుకురావాలి.
- ప్రస్తుతం వున్న CRZ నోటిఫికేషన్ 1991ను సక్రమంగా అమలుపరిస్తే తీరప్రాంతపు జోన్లను సక్రమముగా నిర్వహించడానికి తగిన అవకాశం వుంది. కానీ ప్రస్తుతం వున్న ఉల్లంఘనలకు, అతిక్రమణలకు సరైన జరిమానాలను, శిక్షా విధులను ఏర్పాటు చేయాలి.
- CRZ 2008 నోటిఫికేషన్ ముసాయిదాను తయారు చేయడంలో వివిధ లబ్దిదారుల ప్రతినిధులను, ముఖ్యంగా ప్రాంతీయవాసులను, దీనికి సంబంధించిన ప్రతి ప్రక్రియలోను కూడా పూర్తిగా పాల్గొనేటట్లు చేయాలి.
- CMZ నోటిఫికేషన్ ముసాయిదా 2008లో ప్రవేశపెట్టిన కొత్త కార్యనిర్వాహక విధానాలను, అవి తప్పు మార్గంలో / లేదా తప్పుడు అర్థం వచ్చే రీతిలో అన్వయించుకోవటానికి అవకాశం ఉంది. ఇది ప్రైవేటు సంస్థలు, కార్పొరేట్ల అతిక్రమణలను న్యాయపరంగా చూపించటానికి వినియోగించబడవచ్చు.
- CRZ నోటిఫికేషన్ 2008 ప్రత్యేక ఎకనమిక్ జోన్లను (ఆర్థిక మండళ్లు) నిర్మించడానికి ప్రోత్సహిస్తుంది. ఆ విధంగా స్థానిక వాసుల శ్రేయస్సు, హక్కులతో సంబంధం లేకుండా తీరప్రాంతాన్ని మరియు తీరప్రాంతపు వనరులను పారిశ్రామిక రంగాలకు చేరవేస్తుంది.
- CRZ నోటిఫికేషన్ ముసాయిదా 2008లో నిర్వహణాపరమైన విధి, విధానాలను, ప్రాంతీయ ఆధారిటీలు మరియు రాష్ట్ర ప్రభుత్వం యొక్క పాత్రలను స్పష్టంగా వివరించడం జరగలేదు. ప్రస్తుతం ప్రతిపాదించబడిన తీరప్రాంత జోన్ మేనేజ్‌మెంట్ ప్లాన్ ప్రక్రియలో స్థానికవాసుల మరియు వారి ప్రతినిధుల (పంచాయత్ మెంబర్లు) ప్రమేయం లేకుండా ఉంది. దీని ద్వారా వారి మౌలిక హక్కులను, వారి భాగస్వామ్యం ద్వారా వారి స్థానిక వాతావరణంలోను, వారు స్థిరపడ్డ ప్రాంతాలలోను, అక్కడి కార్యకలాపాల ప్రణాళికలలో పాల్గొనడానికి ఉన్న అవకాశాలను తుంచివేసినటు కనిపిస్తోంది.
- CRZ నోటిఫికేషన్ 1991 విషయంలో జరిగిన వసరణలు దాని అసలు లక్ష్యాలను పలుచబడేటట్లు చేసాయి. ఇది CMZ నోటిఫికేషన్ 2008 విషయంలో కూడా జరగవచ్చును అన్న అనుమానాలు, సందేహాలు, వ్యక్తమవుతున్నాయి. ఇటువంటి మార్పుల (ఎమెండ్ మెంట్స్) వల్ల పల్లె/బెస్తవారి మీదపడే ప్రభావాలు తీవ్రంగా ఉంటాయి.
- తీరప్రాంతపు నిర్వహణపై ఒక శాసనం లేక చట్టం చేయడం అవసరం, తీరప్రాంతపు జీవ్యావరణాన్ని కాపాడడానికి, అలాగే, సాంప్రదాయబద్దమైన తీరప్రాంతం వారి మౌలిక హక్కులను రక్షించడానికి కూడా. ఎన్నికోబడిన శాసనసభ సభ్యులు అటువంటి చట్టాన్ని తీసుకురావడానికి తీరప్రాంతపు విధానాలపై చర్చించాలి. తీరప్రాంతపు జోన్లపై ఒక సమగ్రమైన శాసనం చేయబడేంతవరకూ CRZ నోటిఫికేషన్ 1991ను అతిక్రమణలను, ఉల్లంఘనలకు అవకాశం లేకుండా మార్పులు చేయకుండా, సమర్థవంతంగా, ఖచ్చితంగా అమలు చేయవలసి వుంటుంది.

మంత్రిత్వశాఖ తొందరపడకూడదు" అని అభిప్రాయపడింది. ఈ కమిటీ ఇంకా సిఫార్సు చేసిందేమిటంటే 'CMZ నోటిఫికేషన్‌ను ప్రస్తుతానికి అలాగే పెండింగ్‌లోనే వుంచి, దాని అమలుకు తగ్గ యంత్రాంగం / యంత్ర పరివారాన్ని శాసనాల ద్వారా, చట్ట సభల ద్వారా చేయబడి, సిద్ధమైన తర్వాత తీరప్రాంత వాసులను భాగస్వాములుగా గుర్తిస్తూ వారిని నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలోనూ, నియంత్రణా విధానాలలోనూ వారు పాలుపొందేలా చేయాలి'.

## 4. TOR 1 : పరిశీలనాంశాలు - తీర ప్రాంత నిర్వహణ జోన్ CMZ నోటిఫికేషన్ 2008 ముసాయిదాపై మంత్రిత్వశాఖ అందుకున్న అభిప్రాయాలను పరిశీలించడం

CMZ నోటిఫికేషన్ ముసాయిదాపై వ్రాతపూర్వకంగా అందుకున్న విన్నపాలను కమిటి సమీక్షించింది. అంతే కాకుండా తమ అధీనంలో వున్న కొద్ది సమయంలోనే వారు ఈ విషయాలన్నింటినీ, కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీల, రాష్ట్ర ప్రభుత్వాల, పబ్లిక్ రంగంలో వున్న పరిశ్రమల, ప్రైవేటు రంగంలో ఉన్న కంపెనీల, ఫిషరీస్ మరియు పర్యావరణ సంబంధిత బృందాల ప్రతినిధులతోను చర్చించింది. **(అందుకున్న అభిప్రాయాల సారాంశం కొరకు అనబంధం-I మరియు సమావేశపు వివరాల కోసం అనుబంధం-III చూడండి).** వారు నిర్వహించిన సమీక్ష మరియు చర్చల ఆధారంగా, ఈ క్రింది విషయాలు గమనించబడ్డాయి :

- CMZ నోటిఫికేషన్ ముసాయిదాపై తీవ్రమైన, విస్తృతమైన వ్యతిరేకత వ్యక్తమైంది. లిఖితపూర్వకంగా అభిప్రాయాలను వెల్లడిస్తూ 8 రాష్ట్ర ప్రభుత్వాలు కూడా CMZ 2008ను పూర్తిగా ఉపసంహరించుకోవాలని సిఫార్సు చేసేయి. అలాగే, ఈ ముసాయిదాని పర్యావరణ సంబంధిత N.G.O. లతో సహా ఫిషరీస్ సంఘాలు కూడా తిరస్కరించేయి. చివరికి రియల్ ఎస్టేట్ డెవలపర్లు మరియు ప్రైవేట్ రంగం కూడా దీనిపట్ల తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేయడం జరిగింది.

- ముసాయిదాలో ప్రతిపాదించిన శాస్త్రయుక్తమైన నిర్వహణా విధానం అనేక అపార్థాలకు, అపోహలకు, దుర్వినియోగాలకు తావిస్తుంది అనే అనుమానం విస్తృతంగా కనిపించింది. ఇందులో వాడినటువంటి శాస్త్రీయ పరిభాష (సైంటిఫిక్ టెర్మినాలజీ) కాస్త అస్పష్టంగాను, సందిఘ్దత కలిగించేదిగాను వుంది, ముఖ్యంగా సెట్ బ్యాక్ లైన్‌ను నిర్ధారించడంలో. అన్ని గ్రూపులలోనూ కూడా ఇంచుమించు ఒకే విధమైన అనిశ్చితి నెలకొని వుంది. ఈ సెట్ బ్యాక్ లైన్ నిర్ధారించే శాస్త్రీయ పద్ధతులు మరియు సంబంధిత సమాచారంలలో గల సమస్యల వల్ల ప్రమాదాలు కొని తెచ్చుకోవచ్చు మరియు దీనిని అమలు చేయడంలో జాప్యం జరుగవచ్చు. ఈ సెట్ బ్యాక్ లైను పై వివరణ స్పష్టంగా లేకపోవటంలో CMZ నిర్వహణా పరిస్థితి ద్వారా లభ్యపడే ప్రైవేటు డెవలపర్సు కూడా, వారిపై ఇది ఎటువంటి ప్రభావాన్ని కలిగిస్తుందో అని సందిగ్దంలో వున్నారు. ఈ ముసాయిదా నోటిఫికేషన్ అనేక పరస్పర విరుద్దమైన విషయాలతో నిండివుందని అలాగే, నియమ, నిబంధనలు, ప్రతిపాదనలు – ఏవీ కూడా స్పష్టంగా వివరించబడలేదు అని కూడా వేలెత్తి చూపడం జరిగింది. ఇటువంటి పరిస్థితి ద్వారా ఎవరి లబ్ధికి వారు ఈ నోటిఫికేషన్‌ను అన్వయించుకోవడానికి వీలుగా వుండడమే కాక అత్యధిక నష్టాలను కలిగిస్తుందని అభిప్రాయబడ్డారు. ఈ విషయాలన్ని తీరప్రాంత రక్షణకు, భద్రతకు హానికరమైన వ్యక్తి ఋజువవుతోంది. అయితే జరిగిన చర్చలనుండి ఒక విషయం మాత్రం వెల్లడయింది. అది ప్రస్తుతపు 500 మీటర్లపై ఆధారపడి నిర్ధారించిన డిమార్కేషన్ ఎంత అశాస్త్రీయంగా వున్నప్పటికీ, దీనిని సమర్ధించవలసిందే, ఎందుకంటే అది కాలపరిక్ష (టైమ్ టెస్టెడ్)కు తట్టుకోగలిగింది మరియు అందరి భాగస్వాములచే స్పష్టంగా అర్థం చేసుకోబడింది కాబట్టి.

- సెట్ బ్యాక్ లైన్ నిర్ధారించబడడానికి మరియు సమగ్ర కోస్టల్ మేనేజ్‌మెంట్ ప్లాన్ (ఇంటెగ్రేటెడ్ కోస్టల్ జోన్ మేనేజ్ మెంట్ ప్లాన్)ను తయారుచేసి దానిని కేంద్ర ప్రభుత్వం ఆమోదించడానికి గల మధ్యకాలంలో కొన్ని అమితాశక్తి గల వ్యక్తుల, పరిశ్రమల వారిచే విపరీతమైన కార్యకలాపాలు చోటుచేసుకునే అవకాశం ఉంది అనే అనుమానం వ్యక్తం అవుతోంది. కేంద్ర వ్యవసాయ, శాఖ మరియు మత్స్యశాఖలు ఈ సెట్ బ్యాక్ లైన్‌ను నోటిఫికేషన్ కన్నా ముందే నిర్ణయించవలసిందిగా కోరాయి. వీరు కూడా ఈ సెట్‌బ్యాక్ లైన్ యొక్క నిర్వచనం స్పష్టంగా లేదని, తప్పుడు అర్థాలకు తావిచ్చే (వక్రీకరణకు) అవకాశం కలిగి ఉందని అభిప్రాయపడ్డరు.

- నియంత్రణ మరియు నిషేధంపై, చేసిన మార్పులను గురించి కూడా తీవ్రమైన ఆందోళన వ్యక్తమైంది మార్పులు ఇది విస్తృతమైన, వ్యాపారసంబంధమైన, వాణిజ్యపరమైన కార్యకలాపాలకు దారితీయవచ్చు, అనే ఉద్దేశ్యంతో. అలాగే, తీరప్రాంతమంతా నగరీకరణ (అర్బనేజేషన్)కు గురికావచ్చును అని కూడా. CRZ క్రింద ఇప్పటి జరిగిన ఉల్లంఘనలన్నీ CMZ క్రింద న్యాయపరమైన, క్రమబద్ధీకరణ చేయబడినవిగా అవుతాయని, కర్నాటక మరియు కేరళ ప్రభుత్వము వారు ఆందోళనను వ్యక్తం చేయడం జరిగింది. చివరికి గోవా ప్రభుత్వం కూడా ప్రస్తుతం అక్కడ జరిగిన ఉల్లంఘనలనెలా క్రమబద్ధీకరించి, న్యాయబద్ధం చేయాలా అని తలబాదుకుంటున్నటువంటి పరిస్థితిలో ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వం కూడా ఈ అభిప్రాయంతో వ్రాతపూర్వకంగా ఏకీభవించింది. మహారాష్ట్ర ప్రభుత్వం ఈ CMZ తీరప్రాంతాన్ని వ్యాపార అవసరాలకు మలచుకునే అవకాశాన్ని కల్పిస్తుంది అని అభిప్రాయపడింది. ఒరిస్సా ప్రభుత్వం ఉద్దేశ్యంలో ఈ నోటిఫికేషన్ అతి సున్నితమైన జీవావరణ వ్యవస్థలో కూడా మార్పులు ప్రేరేపిస్తుంది అని సూచించింది. చివరికి సంబంధిత పర్యావరణ సంఘాలన్నీ కూడా CMZను ఈ కారణం మీదనే తీవ్రంగా ప్రతిఘటించేయి అని వేరే చెప్పనక్కర్లేదు.
- నోటిఫికేషన్ ముసాయిదాలో చేపలు పట్టి జీవిస్తూవుండే పల్లె/బేస్తవారి జీవన హక్కులు, జీవనోపాధులు అన్నీ కూడా ఈ నోటిఫికేషన్ వల్ల విస్మరించబడ్డాయి అని కూడా చెప్పబడుతోంది. జాతీయ బెస్త వారి ఫోరమ్ సముద్రంలోకి ప్రాంతీయవాసుల ప్రవేశ యోగ్యత (యాక్సెస్సిబిలిటీ)ను ఈ నోటిఫికేషన్ అడ్డుకుంటుంది అని చెప్తుంది. అంతే కాక ఇది పెద్ద పెద్ద కార్పోరేట్ సంస్థలకు మరియు వివిధ రంగాలలోని పెద్ద పెద్ద పెట్టుబడిదార్లకు లబ్దిని చేకూరుస్తుంది అని వారి అభిప్రాయం. ప్రభుత్వ, ప్రభుత్వేతర ఏజెన్సీలన్ని కూడా ఇదే అభిప్రాయాన్ని ఏకగ్రీవంగా వెలిబుచ్చడం జరిగింది. కేరళ ప్రభుత్వమైతే ఇంకా ఖచ్చితంగా "తీరప్రాంతమంతా, సాంప్రదాయబద్ధంగా, వారసత్వంగా, పల్లెవారికే దక్కుతుంది. వారిని, వారి నివాసాలను అన్యాక్రాంతం చేయడం తగదు' అని వక్కాణిస్తుంది.
- CEE వారు చేపట్టిన ఈ చర్చలు / సమావేశాలలో ఈ నోటిఫికేషన్‌ని ప్రాంతీయ భాషలోకి తర్జుమా చేసి అందించాలి అని ప్రయత్నించినప్పటికి ఈ నోటిఫికేషన్ పూర్తిగా, విస్తృతస్థాయిలో పంచబడలేదు. దీన్ని గురించి వివరంగా తీరప్రాంత గ్రామవాసులకు చెప్పడానికి మరియు చర్చించడానికి కూడా అవకాశాలు కలుగలేదు. తీరప్రాంతాలలో వుండే అనేకమంది జనాలకు ఈ నోటిషికేషన్ ప్రతిపాదించిన మార్పులు సరిగా అర్థం కాలేదేమోనని లేక అత్యధిక సంఖ్యలో తీరప్రాంత వాసులు దీనిని అంగీకరించారని అని ఆందోళన కలుగుతోంది. ఈ మాదిరి విన్నపాలు చూస్తుంటే ఈ నోటిఫికేషన్ తయారు చేసే ప్రక్రియలో ప్రాంత వాసులు కూడా చర్చలలో పాల్గొనడం ఆవశ్యకం అనిపిస్తోంది.
- ప్రస్తుతం 32 మంది సభ్యులుండాలని ప్రతిపాదించబడిన నేషనల్ బోర్డ్ ఫర్ సస్టైనబుల్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ లో తమ ప్రతినిధులుండాలని అనేక ఏజెన్సీలు కోరడమైనది.
- నోటిఫికేషన్ ముసాయిదాపై అనేక గ్రూపులు అనేక అంశాలను లేవనెత్తడంతో పాటు, చాలామంది ప్రస్తుతం అమలులో ఉన్న CRZ నోటిఫికేషన్ అమలు విధానంలో ఉన్న సమస్యలను ఎత్తి చూపడం జరిగింది. వీరంతా CRZ నోటిఫికేషన్‌లో మార్పులు చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం అమలులో ఉన్న పర్యవేక్షణా విధానం కూడా బలహీనంగా ఉందని, ఉల్లంఘనలు అతి సామాన్యంగా తయారయ్యేయని కూడా వేలెత్తి చూపించడం జరిగింది.

## 5. TOR 1 : పరిశీలనాంశాలు - కమిటి సిఫార్సులు :

కమిటీ ఈ క్రింద ఉదహరించిన 4 ప్రత్యామ్నాయాలను చర్చింది.

- ప్రస్తుతం ఉన్న CRZ 1991 నోటిఫికేషన్‌ను అమలుపరచటం
- క్రొత్తగా చేసిన సూచనలను, అభ్యంతరాలను పొందుపరుస్తూ సవరింపబడిన CMZ నోటిఫికేషన్ 2008ను జారీచేయటం.
- CMZ నోటిఫికేషన్‌కు కాలదోషం పట్టనిస్తూ, అలాగే మెరుగైన తీరప్రాంతాల నిర్వహణ కోసం ఇవ్వబడిన కొన్ని అభివృద్ధికరమైన సూచనలను ప్రస్తుతం అమలులోవున్న CRZ నోటిఫికేషన్ 1991లో పొందుపరచడం.
- CMZ నోటిషికేషన్ 2008ను కాలదోషం పట్టనిస్తూ CRZ 1991 మరియు CMZ 2008లలో వున్న కీలకాంశాలను ఏకీకరణం చేస్తూ పూర్తిగా కొత్తదైన నోటిఫికేషన్‌ను జారీ చేయడం.

అందుకున్న వివిధ సూచనలు, అభ్యంతరాలు మరియు వాటి ఆధారంగా వివిధ ప్రత్యామ్నాయాలు చర్చించిన తర్వాత జూన్ 27, 2009 నాడు జరిగిన సమావేశంలో, ప్రత్యామ్నాయం 3ను ఎంచుకోవాలని కమిటీ ఏకాభిప్రాయానికి వచ్చింది.

**పరిశీలనాంశాలు-1 (TOR) పై సిఫార్సులు : CMZ నోటిషికేషన్ 2008ను కాలదోషం పట్టనివ్వడం మరియు ప్రస్తుతం వున్న CRZ 1991లో మెరుగైన తీరప్రాంత నిర్వహణ కోసం సిఫార్సు చేయబడిన విధంగా మార్పులను పొందుపరచడం.**

## 6. పరిశీలనాంశాలు-2 : సమగ్ర తీరప్రాంతపు జోన్ నిర్వహణ విధానంపై (Integrated Coastal Zone Mangement) న్యాయపరమైన విధి విధానాల కొరకు సలహాలు

కమిటీ నేడు భారత తీరప్రాంతం రెండింతలుగా ఒత్తిడులకు గురయ్యే అవకాశం వున్నది అని అభిప్రాయపడుతోంది. ఒక వైపు ఊహించని విధంగా పట్టణ మరియు పారిశ్రామిక అభివృద్ధి, ఫలితంగా సంభవించే ఒత్తిడిని ఎదుర్కొనవలసి వస్తోంది. మరో వైపు చూస్తే 'వాతావరణంలో మార్పు' ప్రభావం వల్ల అధికమౌతున్న తుఫానులు, వరదలు, సముద్ర మట్టం పెరుగుదల వల్ల ప్రమాదాలు ఎదుర్కొనే పరిస్థితి ఉంది. ఇవన్నీ కూడా కోస్తా ప్రాంత పరిరక్షణకు మరియు అక్కడి నివాసుల భద్రతకు అమిత శ్రద్ధాసక్తి మరియు కడు జాగ్రత్త అవసరం అని స్పష్టం చేస్తున్నాయి.

తీర ప్రాంతాలు చేపలు పట్టే పల్లెవారికి నివాసాలు అన్న విషయం మనందరికి తెలిసిందే. ఈ జాతి వారు ప్రస్తుతం అత్యధిక ప్రమాదకర పరిస్థితిలో వున్నారు. బాధాకరమైన విషయం ఏమిటంటే ఈ ప్రమాదం ఒకవైపు పర్యావరణ పరిరక్షణ పథకాల ద్వారా అలాగే, మరో వైపు అభివృద్ధి పథకాల వల్ల జరుగుతుంది. తీరప్రాంతాలు చేపలుపట్టే వారికి ఆవాసాలు అన్న విషయం మన అందరికీ విదితమే. ఒకవైపు మెరిన్ పార్కులు, దీవుల్లో అడవుల సంరక్షణ చర్యల నిమిత్తం వీరు తమ భూముల నుండి వేరు చేయబడ్డారు. మరోవైపు అతిపెద్ద పరిశ్రమల, అభివృద్ధి కార్యక్రమాల మూలంగా వారు నిర్వాసితులైనారు. వారి జీవనోపాధులను కూడా కోల్పోయారు. వారి భూములు ఈ రోజు పర్యాటక కేంద్రాలకు మరియు నివాసాలకు (పెద్ద భవంతులు) అతి విలువైనవిగా మార్చబడ్డాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్‌లోని కోస్తా ప్రాంత నిర్వహణకు ప్రతిపాదించే పాలసీలు ఈ చెడు ప్రభావాలను త్రిప్పికొట్టగలిగవే విధంలో రూపొందించాలి. అలాగే సున్నిత ఆవరణాల సంరక్షణకు మరియు జీవనోపాధుల భద్రతకు సక్రమ మార్గాలు కనుక్కోవటం అనేది మనముందున్న సవాలు.

ఈ కమిటీ తన వివిధ సమావేశాలు, చర్చలలో కోస్తా ప్రాంతానికి సంబంధించి త్వరలో పరిష్కరించవలసిన అనేక సమస్యలు ఉన్నట్లుగాను గమనించింది. తమకిచ్చిన కాలపరిమితి తక్కువగా వుండడం వల్ల, ఈ కమిటీ తన నివేదికలో ఈ అంశాలను రేఖామాత్రంగానే వివరించింది, వీటిపై తీసుకొనవలసిన చర్యలను తీసుకునేందుకు వీలుగా, ప్రభుత్వము అవసరమైన చర్చలను ప్రారంభించి వీటి ఫలితాల ఆధారంగా CRZ నోటిఫికేషన్ 1991కు మార్పులు, చేర్పులు చేయవలసిందిగా సలహానిచ్చింది.

# 7. భవిష్యత్ కార్యక్రమం (ఎజెండా ఫర్ ది ఫ్యూచర్)

పరిష్కరించవలసిన ప్రత్యేక అంశాలను కమిటీ క్రింద పొందుపరచింది.

## 7.1 CRZ విషయంలో జరుగుతూ వుండే ఉల్లంఘనలను అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానంతో పర్యవేక్షించటం ద్వారా, అలాగే పటిష్టమైన అమలు విధానం ద్వారా, రెగ్యులేటరీ మరియు న్యాయపరమైన సంస్కరణల ద్వారా నిరోధించాలి.

CRZ 1991 నోటిఫికేషన్ అమలుకు ఖచ్చితంగా అవసరమయ్యే యంత్రాంగాన్ని సవివరంగా తెలియచేయలేదు. ఈ నోటిఫికేషన్ ప్రకారం : "పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వశాఖ, రాష్ట్ర లేక కేంద్రపాలిత ప్రభుత్వాల లేదా రాష్ట్రస్థాయి మరియు యూనియన్ టెరిటరీ స్థాయిలో వుండే ఇతర అథారిటీలెవరైనా సరే ఈ చట్టం అమలు కోసం నియమింపబడి ఈ నోటిఫికేషన్‌లో వున్న నియమ, నిబంధనల అమలు, పర్యవేక్షణకు బాధ్యులుగా ఉంటారు".

1993లో ఇండియన్ కౌన్సిల్ ఫర్ ఎన్విరో లీగల్ యాక్షన్ వారు గౌ. సుప్రీమ్ కోర్టులో తీరప్రాంతపు జోన్ల నిర్వహణపై ఒక రిట్ పిటిషన్‌ను వేయడం జరిగింది. 1996 జోన్‌లో గౌ. సుప్రీమ్ కోర్టు పర్యావరణ (రక్షణ) చట్టం 1986 కోస్టల్ మేనేజ్‌మెంట్ అథారిటీలను నెలకొల్పమని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదనంతరం ఢిల్లీ కేంద్రంగా నేషనల్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ, పర్యావరణ మరియు అటవీ శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో నియమించబడింది. మరో 13 రాష్ట్ర / కేంద్రపాలిత ప్రాంతాలకు కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీలు (సి.జడ్.ఎమ్.ఏ.లు) నెలకొల్పబడ్డాయి.

పర్యావరణం (రక్షణ) చట్టం 1986 క్రింద ఉల్లంఘనలపై శిక్షాత్మకమైన చర్యలు తీసుకోవడానికి వీలుకల్పిస్తూ ఈ పై అథారిటీలకు అధికారాలివ్వబడ్డాయి. పర్యావరణం (రక్షణ) చట్టం 1986 క్రింద 5, 19 మరియు 10 సెక్షన్ల వారికి ఉల్లంఘనలపై విచారణ జరిపించడానికి, నిజా, నిజాలను పరిశీలించి ధృవపరచుకోవడానికి, అలాగే శిక్షాత్మకమైన కఠిన చర్యలు చేపట్టడానికి – అంటే కలుషితం చేస్తున్న మరియు ఉల్లంఘిస్తున్న యూనిట్లను తాత్కాలికంగా మూసివేయించడానికి, అధికారం ఇవ్వబడింది. గడిచిన కొన్ని ఏళ్ళలో ఈ అధికారాలు వాస్తవంగా జరుగుతున్న ఉల్లంఘనలను అరికట్టడానికి ఉపయోగించబడినా, ఇంకా తీవ్రమైన, కఠినమైన చర్యలు తీసుకోవడానికి సంస్కరణలను చేయవలసిన అవసరం వుంది.

ప్రస్తుతం CRZ పరిధిలోకి వచ్చే ప్రాజెక్టులు పరిశీలన మరియు అనుమతి కోసం రాష్ట్ర అథారిటీలకు పంపబడతాయి. (రూ॥లు 5 కోట్లు పెట్టుబడికి లోపల ఉన్న ప్రోజెక్టులు రాష్ట్ర స్థాయిలోనే అనుమతింపబడతాయి. మిగతావి మాత్రం కేంద్ర మంత్రిత్వ శాఖ పర్యావరణ మరియు అటవీ శాఖకు పంపాల్సి ఉంటుంది). రాష్ట్ర అధికారులు ఇచ్చిన సిఫార్సుల మేరకు ప. మరియు అ. శాఖ వీటిపై నిర్ణయాలు తీసుకుంటుంది. అదనంగా పెద్ద, భారీ ప్రాజెక్టుల కోసం అంటే – పోర్టులు, హార్బర్లు మొ॥ వాటికి CRZ చట్టం ప్రకారం మరియు EIA ప్రకారం CRZ క్లియరెన్స్‌లు కేంద్ర ప్రభుత్వం నుండి అవసరం. ఈ ప్రక్రియలను మరింత పటిష్టం చేయవలసి ఉంది.

కమిటీ ఈ క్రింది చర్యలు చేపట్టాలని సిఫార్సు చేస్తోంది.

7.1.1. CRZ ప్రాంతంలో జరిగే ఉల్లంఘనలను అదే సమయంలో వెంటనే తెలుసుకోవటానికి తీర ప్రాంతాన్ని మ్యాప్ చెయ్యటానికి ఉపగ్రహ మరియు సమాచార, సాంకేతిక పరిజ్ఞానాన్ని (Satellite & IT) ఉపయోగించాలి. గౌ. హైకోర్టు, ముంబై వారిచ్చిన నిర్ణయం ఆధారంగా ఇటువంటి యంత్రాంగాన్ని ఉల్లంఘనలను కనిపెట్టడానికి గోవా రాష్ట్రంలో ఉపయోగించడం జరిగింది. అక్కడి ప్రభుత్వం మొత్తం తీరప్రాంతాన్ని మ్యాప్ చేసే చర్యలు చేపట్టింది. **(పేజీ 16లోని బాక్స్ చూడండి – గోవా: ఉల్లంఘనలను నమోదు చెయ్యడానికి).** మంత్రిత్వశాఖ జాతీయ స్థాయిలో తీర ప్రాంతాన్ని మ్యాప్ చెయ్యడానికి మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చెయ్యడానికి ఒక కార్యక్రమాన్ని చేపట్టాలని కమిటీ సిఫార్సు చేసింది. సంభవిస్తూ ఉండే మార్పులు / ఉల్లంఘనలను గురించి ఇది అప్పటికప్పుడే సంబంధిత అధికారులకు తెలియజేస్తూ ఉంటుంది.

### గోవా : చర్యలు చేపట్టవలసిన ఉల్లంఘనలు

రాష్ట్రంలో CRZ నోటిఫికేషన్ 1991 అమలులో ఉల్లంఘనలు జరుగుతున్నాయని 1998లో, గోవా రాష్ట్రాన్ని కేంద్రంగా చేసుకుని పనిచేస్తూ ఉండే గోవా ఫౌండేషన్ అనే పర్యావరణ సంబంధిత స్వచ్ఛంద సంస్థ NGO (నం. 422 ఆఫ్ 1998, నం. 99/1999తో) CRZ-III జోన్ గృహసముదాయాలకు మరియు జీవనోపాధి కోసం శ్రమపడే గ్రామీణవాసులకు, సముద్రపు ఒడ్డుకు దగ్గరగా నివసిస్తూ వుండే వారికే, ఉద్దేశింపబడి వున్నప్పటికీ, ఇతర నిర్మాణపు పనులు చేపట్టబడ్డాయని అని ఒక రిట్ పిటిషన్‌ను ఫైల్ చేసింది.

CRZ నోటిఫికేషన్‌కు వ్యతిరేకంగా ప్రభుత్వం ప్రాజెక్టులకు అనుమతులనిస్తోందని పిటిషనర్ వాదన. CRZ నోటిఫికేషన్ 1991 ప్రకారం నిర్మాణం మరియు పునర్నిర్మాణం అనుమతింపతగ్గదే. CRZ-III ప్రాంతంలో HTL నుండి 200–500 మీటర్ల మధ్యలో ప్రస్తుతం ఉన్న గృహాల విషయంలో అయితే అది సాంప్రదాయ హక్కులు మరియు సాధారణంగా ఒక వాడుకగా/ రివాజుగా ఉపయోగించుకునే హక్కులకు లోబడి వున్నంతవరకే. అంతేకాక మొత్తం గృహ నివాసాల సంఖ్య ప్రస్తుతం ఉన్న వాటికంటే రెండు రెట్ల కంటే మించి వుండకూడదు మరియు ఫ్లోర్ ఏరియా రేషన్ (FAR) ప్లాటు సైజులో 33 శాతంకు మించకూడదు. 9 మీటర్ల ఎత్తుతో మరియు 2 ప్లస్ 1 అంతస్తులు మాత్రమే ఉండాలి.

అసలు CRZను ఇలాంటి పనులు జరగకూడదు అనే ఉద్దేశ్యంతో తయారుచేసినప్పటికీ CRZకు వ్యతిరేకంగా అధికారులు ఇళ్ళ నిర్మాణాలకు అనుమతించారు, మరియు 'రెండు గ్రామాలు పూర్తిగా కాంక్రీట్ అడవిలాగ మార్చేందుకు ప్రయత్నాలు జరిగాయి' అని పిటిషనర్ వాదన. ఈ ఫిర్యాదు దారులు ఇంకా వాదించేదేమంటే జనావాసాలు అనే ముసుగులో వాటిలో వాస్తవంగా షాపులను, హోటల్ గదులను, బీచ్‌లో వుండే రిసార్టులను మొ॥గు వాటిని నిర్మించుకున్నారు' అని.

అక్టోబర్ 13, 2006 తేదీ నాటి వారి ఆదేశాల ద్వారా గౌ. బాంబే హైకోర్టు వారు ఒక సం॥రం లోపున అటువంటి ఉల్లంఘనలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని, మరియు కేంద్ర ప్రభుత్వము అటువంటి ఉల్లంఘనలపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడమైనది. ఈ కోర్టు వారి ఆదేశాలను అమలు పరిచేందుకు గోవా రాష్ట్ర ప్రభుత్వము వారు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తూ వుండే M/s. రిమోట్ సెన్సింగ్ ఇన్‌స్ట్రుమెంట్స్ వారికి 1991–2005 నాటి ఉపగ్రహం ద్వారా సేకరించబడిన సమాచారం ఆధారంగా దీనిని విశ్లేషించే పని అప్పగించారు. కంప్యూటరీకరణ చేయబడిన డేటా ద్వారా 1991 నుండి 2005 వరకు కట్టడాల నిర్మాణం పెరిగినట్లు కనిపెట్టబడింది. అంతేకాకుండా DGPs ద్వారా వివరణాత్మకమైన సర్వేల ద్వారా కలాంగుటే, కండోలిమ్ మరియు బాగ గ్రామాలలో అధ్యయనం చేయబడింది.

ఈ సర్వేల ఆధారంగా గోవా ప్రభుత్వం CRZ 1991కు ముందు వున్న నియామకాలకు వ్యతిరేకంగా 200–500 మీటర్ల జోన్లో 4553 కట్టడాలు నిర్మింపబడినట్లు, అంతే కాక 2272 కట్టడాలు ఆంక్షలున్న జోన్లలో 100 మీటర్ల లోపున, నదుల ఆటుపోట్ల ప్రభావం వుండే ప్రాంతంలో నిర్మింపబడ్డాయని తెలిసింది. గౌ. హైకోర్టు వారు ఈ ఉల్లంఘనలన్నింటిపైనా కూడా తీవ్రమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. జూన్ 2009లో CRZ నోటిఫికేషన్‌లో మార్పులు చేస్తూ ఈ నిర్మాణాలన్నింటిని ఒకేసారే మినహాయింపు ఇవ్వమని రాష్ట్ర ప్రభుత్వం మంత్రిత్వశాఖ (ప. మరియు అ.) కోరింది. ఒకవేళ ఈ అభ్యర్థనను అంగీకరించడం జరిగితే, ఉల్లంఘనలను స్పష్టంగా, న్యాయబద్ధం చేసినట్లయి వుండేది మరియు CRZ నియమాలను ఇంకా ఉల్లంఘనల పాలు చేయటానికి శ్రీకారంగా మారి ఉండేది. కమిటీ వారు దీనిని దృష్టిలో పెట్టుకుని మంత్రిత్వశాఖ తప్పనిసరిగా, అతి జాగ్రత్తతో, మెళకువగా, ఒక అభిప్రాయాన్ని తీసుకోవలసి వుంది అని తెలిపారు. దీనివల్ల ఉల్లంఘనలకు స్వాగతం పలికినట్లుగా కాకుండా, భవిష్యత్తులో మిగిలిన తీరప్రాంతమంతా ఉల్లంఘనలమయమై పోకుండా జాగ్రత్తపడాలి.

7.1.2 వివిధ నియమ నిబంధనల క్రింద అనుమతులనిచ్చే ప్రక్రియను ఇంకా చక్కబరచడం అవసరం. అయితే ఇటువంటి విషయంలో అత్యంత శ్రద్ధ, కఠినత్వం, తప్పనిసరి. వివిధ నియమావళిల క్రింద అనుమతులనిచ్చే ప్రక్రియను వ్యవస్థీకరించటం అవసరం. అయితే పర్యావరణ సమతుల్యత కొరకు అత్యంత శ్రద్ధ, కఠినత్వం తప్పనిసరి. సంబంధిత రాష్ట్ర అధికారులు – చాలా సందర్భాలలో పర్యావరణ శాఖ కార్యదర్శి (సెక్రటరీ) ఆధ్వర్యంలో ఉన్నవారు ప్రస్తుతం ఇటువంటి ప్రోజెక్టులకు అనుమతినిచ్చే పనిలో నిమగ్నమవుతూ వుండడం జరుగుతోంది. ఫలితంగా ఈ నియమ, నిబంధనలను అమలు పరచడానికి వారికి సమయం దొరకడం లేదు. అయితే వాస్తవంగా, గౌ॥ సుప్రీమ్ కోర్టు వారి ఆదేశాల మేరకు ప్రధానంగా ఈ అధికారులను సరిగ్గా ఈ విధమైన కార్యకలాపాలపై చర్యలు తీసుకునేందుకే నియమించడం జరిగింది. దీనివల్ల CRZ మరియు EIA చట్టం క్రింద వచ్చే ప్రాజెక్టులకు అనుమతులు రాష్ట్ర ఎన్విరాన్‌మెంట్ అప్రైజల్ కమిటీ లేక పర్యావరణ శాఖ ద్వారా ఇవ్వబడేటట్లు రాష్ట్ర స్థాయిలో ఇటువంటి నిర్వహణాధికారాన్ని మార్పు చేయడం అభిలాషణీయం. రాష్ట్ర CRZ అథారిటీలు ముఖ్యంగా చట్టం అమలు మరియు పర్యవేక్షణపైనే పనిచేయవలసి ఉంటుంది. ఈ విధంగా బాధ్యతలు / విధులను వేరుపరచటం ద్వారా సరైన నిర్ణయాలు తీసుకొని సక్రమంగా చట్టాన్ని అమలుపరచే వీలు కలుగుతుంది. అయితే ఈ CRZ ప్రాజెక్టులను రివ్యూ చేయటానికి State Environmental Appraisal Committee కి తగిన నైపుణ్యం తప్పనిసరి.

7.1.3 రాష్ట్ర తీరప్రాంత జోన్ నిర్వహణ అథారిటీల సామర్థ్యాన్ని బలోపేతం చేయాలి. ముఖ్యంగా మెరుగైన నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో సమాచారాన్నివ్వగలిగే ఆధారాలను కనిపెట్టాలి. తీరప్రాంతపు నిబంధనలలో వున్న సమస్య ఏమిటంటే నిర్ణయాలు తీసుకోవడానికి వీలుగా శాస్త్రీయపరమైన సమాచారం (డేటా) లభ్యం కావడం లేదు. రాష్ట్ర మరియు కేంద్ర స్థాయిలలో శాస్త్రీయపరమైన, సంస్థాగత సామర్థ్యం తీవ్రంగా కొరవడింది. దీనిపై వెంటనే దృష్టిని సారించాల్సి వుంది.

7.1.4 వెబ్ సహాయంతో పనిచేసే పద్ధతులనుపయోగించి అన్ని CRZకి EIA క్లియరెన్స్‌లలో గల సంబంధంతోపాటు అన్ని అనుమతులకు సంబంధించిన సమాచారాన్ని ప్రచురించాలి. ప్రస్తుతం మంత్రిత్వ శాఖ పర్యావరణ మరియు అటవీ శాఖ, EIA, CRZ మరియు EIA అనుమతులు తీసుకోవలసిన ప్రాజెక్టులన్నింటిని తన వెబ్‌సైట్లో పెట్టింది. ఈ విధంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేయడం లేదు. మంత్రిత్వశాఖ ఇటీవలే అన్ని రాష్ట్ర అధికారులకు లేఖలు వ్రాస్తూ, అనుమతులకు సంబంధించిన సమాచారమంతా పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలని కోరినట్లు కమిటీ గమనించింది. ఈ ఆదేశాన్ని కమిటీ గట్టిగా బలపరుస్తోంది, తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని సిఫార్సు చేస్తుంది.

7.1.5 మెరుగైన విధంగా అమలు జరగడానికి ఎన్విరాన్‌మెంట్ (ప్రొటెక్షన్) యాక్ట్, 1986లో మార్పులు తీసుకురావాలి. ప్రస్తుతం ఈ చట్టంలో ఉటంకించిన అంశాల ప్రకారం (సెక్షన్లు 21 మరియు 22) జరిగే ఉల్లంఘనలు అంత గుర్తింపదగినవి కాదు (నాన్-కగ్నైజబుల్) మరియు బెయిలు పొందగలిగే వీలు కలిగినటువంటివి. ఇవి చట్టం అమలును అడ్డుకోవటమే కాక జాప్యానికి కూడా కారణమౌతున్నాయి. ఈ చట్టంలో అతిక్రమణలకు అత్యధిక జరిమానా కేవలం రూ. ఒక లక్ష మాత్రమే. అతిక్రమణలను ఆపటానికి ఇది సరిపోదు. ఇటువంటి అంశాలన్నింటిని ఒకసారి సమీక్షించి అమలు మరింత మెరుగుగా జరిగేటట్లు చేయడానికి మార్పులు తీసుకురావాలని కమిటీ సిఫార్సు చేస్తోంది.

## 7.2 CRZ లో సవరణ ద్వారా జాలరుల కుటుంబాలకు, జీవనోపాధులకు, పరిసర ప్రాంతాలకు భద్రత కల్పించాలి.

7.2.1 **CRZ III లో జాలరులకు సంబంధించిన నివాసాలను గురించి సిఫార్సులు**

CRZ నోటిఫికేషన్ 1991 ప్రకారం, CRZ III గా వివరించబడిన ప్రాంతం గ్రామీణవాసులుండే ప్రాంతం (పల్లె జాలరుల వారితో సహా). ఈ జోన్‌లో (HTL) నుండి 200 మీటర్ల వరకు “అభివృద్ధి సాధ్యం కాని” (no development) జోన్. ఈ జోన్‌లో నిర్మాణాలేవి అనుమతింపబడవు. ప్రస్తుతం ఉన్న ఆధీకృత నిర్మాణాలకు, మరమ్మత్తులకు తప్ప, అది కూడా ప్రస్తుతం వున్న ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ (FSI)కు మించకుండా వుండి, ప్రస్తుతం ఉన్న ప్లింత్ ఏరియా, ప్రస్తుతపు సాంద్రత (డెన్సిటీ) 1991 ప్రకారం స్థిరీకరించబడిన వాటికి మాత్రమే. అయితే కొన్ని కార్యకలాపాలు అంటే వ్యవసాయం, ఉద్యానవనాలు, తోటల పెంపకం, గార్డెన్స్, ఆటస్థలాలు, పచ్చికబయళ్లు, పార్కులు మరియు అటవీపెంపకం వంటివి ఈ ‘నో డెవలప్మెంట్’ జోన్‌లో అనుమతింపబడతాయి. అంతేకాకుండా నివాసముండే ఇళ్ల యొక్క నిర్మాణాలు / పునర్నిర్మాణాలు (HTL) నుండి 200-500 మీటర్ల మధ్య అనుమతింపబడుతుంది. అది కూడా సాంప్రదాయబద్ధమై వుండి, సాంప్రదాయ హక్కులు మరియు రివాజుగా, ఒక వాడుక ప్రకారం వాడుకునేవి, అంటే బెస్తవారి గ్రామాలు, గోథన్లు వంటి వాటికి మాత్రమే. ఈ జోన్‌లో స్థానికవాసులకు మౌలికవసతులు - అంటే తుఫాను రక్షణ స్థావరాలు (Cyclone Shelters), కమ్యూనిటీ మరుగుదొడ్లు, నీటిసరఫరా, పాఠశాలలు, వైద్యశాలలు మొ॥వి అనుమతింపబడతాయి.

నివాసగృహాల అభివృద్ధికి FSI 1991 ఆధారంగా ఉన్న నియమాలపై (ఒక అంతస్తు ప్లస్ రెండు అంతస్తులకు, 9 మీటర్ల ఎత్తు మించకుండా) కొన్ని జాలరుల సంఘాలు అభ్యంతరాలు లేవనెత్తడం జరిగింది. పెరగనున్న కుటుంబ అవసరాలకోసం ఎక్కువ FSI ని అనుమతించాలని వీరి ఉద్దేశ్యం. ఇది న్యాయసమ్మతంగానే కనిపిస్తోంది. అయితే, ఈ నివాసాలు ఎల్లప్పుడూ వారి స్వంతమై వుండి, వారిచేతనే వాడుకోబడడం ఎల్లప్పుడూ సాధ్యమా అనే అంశాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. ఈ విషయంలో ఏవిధమైన మార్పులైనా చేపట్టే ముందు, కమిటీ సిఫార్సు చేసేదేమిటంటే ప్రభుత్వం ఈ విషయాన్ని చర్చించి, FSI ను జోన్-III లో పెంచడం అన్న

విషయంపై యాజమాన్యం (ఓనర్షిప్) మరియు వాడుకోవడం పై ఉన్న నిబంధనలకు లోబడి ఉన్నంతవరకూ, ఉమ్మడి అంగీకారంతో నిర్ణయం తీసుకోవాలి.

7.2.2 **జీవనోపాధి సంబంధిత కార్యకలాపాలను గురించి సిఫార్సులు :**

CRZ 1991 నోటిఫికేషన్‌లో జాలరులు, వారి జీవనోపాధులు సంబంధిత అవసరాలు – అనగా చేపలను పట్టడంను అస్పష్టంగా, అనిశ్చితంగా వదిలి వేసినట్లు కనిపిస్తోంది. దీనిఫలితంగా జాలరులను, వారి సహజమైన అవసరాలను విస్మరించడం జరిగిందని డిమాండ్ చేస్తున్నారు వారు. CMZ 2008 నోటిఫికేషన్‌లో ఈ అస్పష్టతను సరిచేయటానికి ప్రయత్నాలు జరిగాయి. చేపల వేటకు / చేపలకు సంబంధించిన ఇతర కార్యకలాపాలకు ఎటువంటి అంతరాయం కలగకూడదనే నిబంధనను చేర్చటం ద్వారా ప్రస్తుతం CRZ 1991లో జాలరుల గురించి అంటే వారి సాంప్రదాయబద్ధమైన వృత్తి – చేపలను ఎండబెట్టడం, వేలం వేయడానికి హాళ్లు, వలలను బాగుచేసుకునే ప్రదేశాలు మరియు వారి ఇతర కార్యకలాపాలను గూర్చి స్పష్టమైన ప్రస్తావన ఏమీలేదు. ఇది పల్లెవారి జీవితాలపై, ఒక తీవ్రమైన అతిక్రమణగా భావించబడుతోంది.

CRZ నోటిఫికేషన్ 1991 అటువంటి కార్యకలాపాలపై సమీక్ష జరిపి వాటిని జోన్ II మరియు జోన్–III లలో అనుమతింపబడే కార్యక్రమాల లిస్టులలో చేర్చవలసిందిగా సూచిస్తూ ఈ కమిటీ సిఫార్సు చేస్తోంది. ఇటువంటి లిస్టులను దుర్వినియోగం కాకుండా చూడడానికి వీటిని చాలా జాగ్రత్తగా రూపొందించవలసి వుంటుంది. ఉదాహరణకు 'ఫిష్ ప్రోసెస్సింగ్ యూనిట్స్'లో ఇటువంటి కార్యకలాపాలను కలపమనే కేసు కూడా ఉంది. ఏమైనప్పటికీ, అటువంటి యూనిట్లు అధిక మొత్తంలో కాలుష్యానికి కారణమౌతాయి. అంతేకాక జాలర్లు కానివారు కూడా వాటికి స్వంతదారులై ఉంటారు.

CRZ జోన్ III లో 'నో డెవలప్మెంట్ జోన్' (0–200 మీటర్లు)లో జాలరులకు ఉండడానికి నివాసాలను అనుమతించినప్పటికీ, టూరిజం వంటి వాణిజ్య కార్యక్రమాలు (కమర్షియల్ యాక్టివిటీస్) అనుమతింపబడలేదు. ఈ జోన్‌లో అటువంటి కార్యకలాపాలను జాలరుల ఆధ్వర్యంలో అనుమతించమనే డిమాండ్ వినబడుతోంది. ఇటువంటి డిమాండ్ ఎంత వాస్తవంగా / న్యాయంగా కనిపించినప్పటికీ, దీని వల్ల అధికంగా పర్యాటక యూనిట్లు ఈ జోన్‌లోకి చొచ్చుకుని వచ్చే అవకాశం వుంది. అది జరిగితే, / తిరిగి వాటిని క్రమబద్ధీకరించడం కూడా కష్టతరమే అవుతుంది. ముఖ్యంగా వాటి పరిమాణం విషయంలోను, దాని వల్ల కలిగే ప్రభావం మరియు వాటి (యాజమాన్యం) సొంతదారులు ఎవరు అనే విషయంలో కూడా. ఏమైనప్పటికీ, ఈ విధమైన మార్పులు చెయ్యాలనుకుంటే మాత్రం ఈ అంశాన్ని అతి జాగ్రత్తగా, మెళుకువగా చేపట్టవలసివుంటుందన్న అభిప్రాయాన్ని ఈ కమిటీ వ్యక్తపరచింది.

7.2.3 **జాలరుల హక్కులకోసం చట్టాన్ని చెయ్యడానికి సంబంధించిన సిఫార్సులు :**

జాలరుల జీవనోపాధులను వారు వుండే నివాసాలను, అభివృద్ధి చెందుతున్న ప్రోజెక్టులు ఏ విధంగా వారిని నిర్వాసితులను చేసాయి అన్నదాని గురించి, జాలరులు ఇచ్చిన వాంగ్మూలాలను కమిటీ వారు శ్రద్ధగా ఆలకించడం జరిగింది. ఉదాహరణకు ముంబైలో వెర్సోవా, ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలోని మచిలీపట్నం మరియు గుజరాత్‌లోని ముంద్రాలలో భారీ సైజ్‌లో అభివృద్ధి పనులు అంటే ఇళ్ల నిర్మాణం దగ్గర నుండి పోర్టుల వరకు జాలరుల ఆవాసాలకు, వారి జీవనోపాధికి తీవ్ర ఆటంకం కలిగించేయి. ఈ జాలరులు పెద్ద పెద్ద కార్పొరేషన్లతోనూ, బిల్డింగ్ కాంట్రాక్టర్లతోను పడ్డ కష్టాలను, వారెంత సుదీర్ఘమైన పోరాటం సాగించేరో హృదయ విదారకంగా విన్నవించుకోవడం జరిగింది.

CMZను సమీక్షిస్తూ, ట్రేడిషనల్ ఫారెస్ట్ డ్వెల్లర్స్ యాక్ట్ 2006 మాదిరిగా, సాంప్రదాయబద్ధంగా వచ్చిన పల్లెవారి కుటుంబ హక్కుల పరిరక్షణకై విడిగా ఒక చట్టాన్ని సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖ చేపట్టవలసిందిగా ప్రొ॥ స్వామినాథన్ పార్లమెంటరీ కమిటీకి చేసిన సిఫార్సులను ఈ కమిటీ అంగీకరిస్తుంది.

## 7.3 ముంబై స్థావరంగా ఉన్న ప్రాంతాల వారిగా చేసే మార్పులను, అభివృద్ధి, పునరభివృద్ధికి అన్న దానికి సంబంధించిన అంశాలను పరిష్కరించడం.

CRZ-II లో, ప్రస్తుతం ఉన్న రోడ్డు నుంచీ కానీ, ఏదైనా అధీకృత బిల్డింగ్ నుంచి కానీ

భవనాలను కట్టడం అనుమతించబడింది. అయితే అటువంటి బిల్డింగ్ ఫిబ్రవరి 19, 1991 కంటే ముందు నుండి వుండి వుండాలి. ఈ ఏర్పాటు ఈ 500 మీటర్ల ప్రాంతంలో అభివృద్ధిని క్రమబద్ధీకరించడంలో ప్రధానమైనప్పటికీ, అది వివిధ రకాలుగా అన్వయించబడడానికి వీలును కలిగిస్తుంది. అలాగే, దీనిని అమలుపరచటం కష్టమైనదేనని ఋజువైంది. ఇది అధిక సంఖ్యలో వ్యాజ్యాల (లిటిగేషన్స్)కు దారితీసింది, అందులో చాలావరకు ఇంకా పెండింగ్‌లోనే వున్నాయి. ముంబై నగరంలో గల భూముల ధరల మరియు అధిక సంఖ్యలో ఉన్న మురికివాడలలో జనాభా దృష్ట్యా ఇది సమస్యగా మారింది.

ఈ కమిటీ బిల్డర్స్ అసోసియేషన్స్‌తో NGO లతో మరియు రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో, మురికివాడల్లో గుడిసెలలో వుండే వారి పునరావాసం గురించి, అలాగే ముంబై మునిసిపల్ ప్రాంతాలలోని శిథిలమైపోయి కూలిపోయే స్థితిలో వుండే భవనాల పునఃనిర్మాణం గురించి కూడా చర్చించడం జరిగింది. ప్రస్తుతానికి వున్న జనవాసాలు సముద్రానికి 500 మీటర్ల లోపునే వున్నాయని వివరించడం జరిగింది. 500 మీటర్ల జోన్ మీద అభివృద్ధి, పునరభివృద్ధి అన్నవి FSI (ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్) ద్వారా నియంత్రీకరించబడి వున్నాయి కాబట్టి – CRZ చెప్పేదేమిటంటే FSI ను మాత్రం ఫిబ్రవరి 2, 1991 నాడు ఎలా వుందో అలాగే ఉండాలని, అయితే ఇది బిల్డర్లకు లాభదాయకం కాకపోయేసరికి వీటికి పునర్నిర్మాణం చేయలేని పరిస్థితికి దారితీయిస్తోంది. ఒక NGO అయితే సం॥ 1940 ముందున్న సత్రాలు, ఇళ్ళను గురించి స్పష్టమైన ఒక అంశాన్ని లేవనెత్తడం జరిగింది. ఇవి చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయని, అందులో నివశించే వారి భద్రతకు ఒక సమస్యగా మారాయని.

కమిటీకి అందిన సమాచారం ప్రకారం గౌ॥ హైకోర్టు, బొంబాయిలో FSI అంశం ఇప్పటికే చర్చించబడింది. సిటీ బిల్డర్ ఒకరు 1999లో ఫైల్ చేసిన రిట్ పిటిషన్ నెం.1019 ననుసరించి గౌ॥ హైకోర్టు మంత్రిత్వశాఖ చేసిన సందేహనివృత్తిని (క్లారిఫికేషన్) సమర్థించింది. దీని ప్రకారం 'ప్రస్తుతం ఉన్న ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్' FSI అన్న మాటలు నోటిఫికేషన్ జారీ చేసినప్పుడు ఉన్న మాదిరిగానే, అంటే ఫిబ్రవరి 19, 1991' ప్రకారం అని అర్థం అని తన నిర్ణయాన్ని తెలిపింది. ఈ క్లారిఫికేషన్ ప్రకారం ప్రస్తుతం వున్న FSI గ్రామీణ ప్రాంతాలలో 1.00 మరియు ముంబయి పట్టణ ప్రాంతాలలో 1.33.

కమిటీకి అందిన సమాచారం ప్రకారం CRZ జోన్‌లో ఉన్న బొంబాయి గుడిసెలు మరియు ఇతర శిథాలావస్థలో వున్న నివాసాలను గురించి ఖచ్చితంగా, స్పష్టంగా పరిశీలించటానికి మే, 2000లో మంత్రిత్వ శాఖ ఒక కమిటీని నియమించింది. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, గత కార్యదర్శి అయిన శ్రీ డి.ఎమ్. సుఖ్తాంకర్ అధ్యక్షతన వున్న ఈ కమిటీ కొంత హెచ్చు స్థాయిలో వుండే FSI ను అనుమతించాలనే అభిప్రాయానికి వచ్చింది. ఈ కమిటీ సిఫార్సు ప్రకారం ముంబై CRZ ప్రాంతంలో CRZ కాని ప్రదేశంలో సాధారణ అభివృద్ధి నియమావళి ప్రకారం వుండే FSI ని అనుమతించాలి. గౌ॥ హైకోర్టు, బొంబాయి వారి ఆదేశాల దృష్ట్యా సుఖ్తాంకర్ నివేదికలోని సిఫార్సులను మంత్రిత్వశాఖ ఆమోదించలేదు.

ఈ కమిటీ డెవలపర్లను మరియు సిటీ అడ్మినిస్ట్రేటర్లను FSI కి అవసరమైన మార్పులను గురించి ప్రశ్నించింది. చాలామంది బిల్డర్లు ప్రాజెక్టులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే వారికి చాలా ఉన్నత స్థాయిలోనే – చివరికి అపరిమితమైన స్థాయిలో – FSI కావాలి అని వాదించారు. ప్రస్తుతం ఇరుకైన సందులు, ఇరుకైన ఇళ్ళు వున్న పరిస్థితిలో నివశిస్తున్న వారికి ఇళ్ళను వుచితంగా ఇవ్వాలని, అటువంటి వారి అవసరాలకై వున్న స్థలంలోనే ఇంకా ఎక్కువగా ఇళ్ళను నిర్మించాల్సిన అవసరం వుందని వాదించారు. అలాగే, ఈ విధమైన ఇళ్ళ నిర్మాణాన్ని ఆర్థికంగా ప్రోత్సాహకరంగా, ఖర్చులు తిరిగి రాబట్టుకునేలా వారు చేయాలంటే ఎక్కువ ఇళ్ళను నిర్మించాలి అని తెలియజేశారు.

మరోవైపు చేపల వృత్తుల వారి సంఘాల నుండి కమిటీ విన్నదేమిటంటే – గుడిసెల / మురికి వాడల అభివృద్ధి పథకాల వల్ల వారు లాభపడిందేమీ లేదని. గుడిసెల పునరావాసం లేక శిథిలావస్థలో వున్న గృహాల పునర్నిర్మాణం అన్న ముసుగులో ప్రాంతీయంగా వుండే వారి ఇళ్ళకు అతి తక్కువ ప్రాధాన్యత ఇవ్వబడింది. నిజానికి వీరికి చెందిన అధిక విలువ కలిగి, సముద్రానికి అభిముఖంగా వున్న భూమిని డెవలపర్లు అధిక రేట్లకు ఇతరులకు అమ్మారు. కానీ వీరి కొరకు పునఃఅభివృద్ధి చేయబడిన భూమి, చిన్న, అతి సామాన్యమైన భాగంలో ఉంది. కాబట్టి ఈ స్థలాలలో గుడిసెలు పునఃఅభివృద్ధికి చేపట్టే అన్ని చర్యలను పూర్తిగా నిషేధించాలని

వీరు కోరుతున్నారు. కేవలం వారి యాజమాన్యం (ఓనర్షిప్)ను సంపాదించినటువంటి వాటికి మాత్రమే అనుమతినివ్వాలని కోరారు.

ముంబై యొక్క ప్రత్యేకమైన పరిస్థితిని మరియు ప్రస్తుతం ఉన్న ఆస్తులను, అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని ఈ కమిటీ గుర్తించింది. ఏమైనప్పటికీ ఇతర CRZ - II ప్రాంతాలలో ఆవశ్యకమైన రెగ్యులేటరీ కంట్రోల్ వ్యవస్థకు భంగం కలుగకుండా కేవలం ఈ నగరంలో మాత్రమే పునరభివృద్ధిని ఏవిధంగా ఆమోదించగలరు అనేది స్పష్టంగా లేదు. ప్రభుత్వం ఈ విషయంలో కడు జాగ్రత్తగా వ్యవహరించవలసి వుంటుందని కమిటీ భావిస్తోంది. బహుశ కొన్ని ప్రత్యేక ప్రాంతాలలో మాత్రమే కొన్ని స్పష్టంగా వివరించబడిన భవనాలకు మాత్రమే ఇటువంటి పునరభివృద్ధి చేసుకోవడాన్ని అనుమతించవచ్చు.

CRZ ప్రాంతాలలో ప్రైవేట్ సంస్థలచే చేపట్టబడిన భవన నిర్మాణపు పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా సమీక్షించవలసిన అవసరం ఎంతైనా వుంటుంది. పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా, ఉన్న గృహాల అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం పబ్లిక్ ఫైనాన్స్‌ని ప్రోత్సహించడం అనే అంశాన్ని నిశితంగా పరిశీలించాలి.

### 7.4 తీరప్రాంతాలలో పోర్ట్‌లు విస్తృతంగా అభివృద్ధి చెందకుండా, వీటి వల్ల తీర ప్రాంతంపై పడే మొత్తం చెడు ప్రభావాన్ని పరిగణిస్తూ సరైన నియమ నిబంధనలను ప్రవేశపెట్టాలి.

ప్రస్తుతం దేశంలోని సముద్రతీరం అధిక సంఖ్యలో వున్న పోర్టులు, హార్బర్ల పథకాల వల్ల విపరీతమైన మార్పులకు లోనవుతోంది అని కమిటీ గుర్తించింది. ఈ పథకాల్లో భాగంగా పెద్ద మొత్తంలో పూడిక తీయడం, తీరాన్ని సంరక్షించే పనులు, తరంగ నిరోధకాలు మరియు పునరుద్ధరణ (బ్రేక్ వాటర్ అండ్ రిక్లమేషన్) కార్యకలాపాలు ఉన్నాయి. సమస్య ఏమిటంటే ఈ ప్రాజెక్టుల వల్ల మొత్తం ప్రభావం కోస్తారేఖపై ఎలా ఉంటుంది అన్నదానికి సరైన సమాచారం లేదు. కేంద్ర నౌకా యాన మంత్రిత్వశాఖలోని అధికారులు ఇటువంటి ప్రాజెక్టులకు వాటిపరిమాణం మరియు జోనల్‌షిప్‌ల ఆధారంగా అనుమతులు ఇవ్వటం వల్ల వీటిని కనిపెట్టి చూడటం లేదా గుర్తించడం కష్టం అని తెలిపారు. నౌకాయాన మంత్రిత్వశాఖ భారీగా ఉండి, పబ్లిక్ రంగంలోని పోర్టుల అభివృద్ధి, నిర్మాణం విషయంలో మాత్రమే జోక్యం కలిగి ఉన్నారు. కానీ ప్రైవేటు డెవలపర్ల ద్వారా చిన్న తరహా పోర్టుల అభివృద్ధి, మెరుగుదలల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలే అనుమతులిస్తాయి. నిపుణులు ఏకకంఠంతో చెప్పేదేమిటంటే ప్రతి కట్టడం కూడా తీరప్రాంతాన్ని ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా బీచ్‌లు ఏర్పడే విషయంలో. ఇప్పటికీ ఇటువంటి చాలా మౌలిక వసతుల కొరకైన ప్రాజెక్ట్‌లు తీరరేఖలో చెప్పుకోతగ్గ మార్పులు తీసుకొచ్చాయి. ఉదా : ఎన్నోర్, పుదుచ్చేరి, ఆలిబాగ్, డిఘా మరియు దహేజ్‌లలో.

అంతేకాక తీర రేఖలు / తీర ప్రాంతం గనుల సంబంధిత ప్రాజెక్టుల వల్ల తీరరక్షణకై నిర్మాణపు పనులు – అంటె గ్రోయన్స్ (సముద్రం పొంగి మీదకి రాకుండా అడ్డుగా కట్టే ఒక అడ్డుకట్ట వంటిది) వల్ల కూడా తీవ్రంగా ప్రభావితమౌతున్నాయి. **(పేజీ 21లోని సముద్రపు కదలికలను అడ్డుకోవటం బాక్స్ చూడండి)**

ప్రస్తుతం వున్న CRZ మరియు EIA నోటిఫికేషన్ క్రింద వివిధ ప్రాజెక్టులు వాస్తవంగా క్రమబద్ధీకరించబడ్డాయి. EIA నోటిఫికేషన్ ప్రకారం సరుకు హ్యాండ్లింగ్ సామర్థ్యం కలిగి వున్న పోర్టుకు అనుమతి కావాలి. మరోలా చెప్పాలంటే కేవలం తవ్వకం, పూడిక తీసిన వాటిని పారవేసే పనిలో గాని లేక తీరాన్ని కాపాడే ప్రాజెక్టులు గానీ ఇందులో చేర్చబడలేదు. పోర్టుల హ్యాండ్లింగ్ సామర్థ్యాన్నిబట్టి EIA నోటిఫికేషన్ వీటి క్లియరెన్స్‌లను వివిధ కేటగిరీలలోకి విభజిస్తుంది. సంవత్సరానికి 5 మిలియన్ల టన్నులకు మించి హ్యాండ్లింగ్ చేయగల సామర్థ్యం ఉన్న పోర్టులకు మంత్రిత్వశాఖ (ప. మరియు అ) నుండి అనుమతి అవసరం అవుతుంది. మిగతావి రాష్ట్ర ఎన్విరాన్‌మెంటల్ అప్రైజల్ అథారిటీల వద్ద నుండి అనుమతులను పొందవచ్చు. CRZ 1991 ప్రకారం అన్ని పోర్టు ప్రాజెక్టులు కూడా కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతిని పొందవలసి ఉంటుంది. అయితే, ఈ నిబంధన వర్తించేది CRZ లోని భూమి ప్రాంతాలలోకి వచ్చే అంశాలకు మాత్రమే ఎందుకంటే CRZ 1991కు సముద్రంలో నీటి ప్రాంతంపై ఏ అధికారం లేదు, ఇది వారి పరిధిలోకి రాదు కాబట్టి.

ఇటువంటి అభివృద్ధి పనులన్నీ కూడా తీరప్రాంతాలను తీవ్రమైన ప్రమాదానికి గురిచేయడానికి దారితీస్తున్నాయి అని కమిటీ తన అభిప్రాయం వ్యక్తపరిచింది. ప్రత్యేకంగా బీచ్‌లు కోతకు

## సముద్రపు కదలికలనడ్డుకోవడం

పుదుచ్చేరిలో తీరప్రాంతం కోతకు గురికావటం ఒక తీవ్రమైన సమస్య. కానీ, బీచ్‌లు మాత్రం ఒక్కసారిగా అంతర్ధానమవవు. ఉద్యమకారులు ఈ సమస్య 1989లో ఈ కేంద్ర పాలిత ప్రాంతపు దక్షిణ భాగపు చివరి మొన వద్ద ఒక హార్బర్ నిర్మించినప్పుడు ఇది ప్రారంభమైందని చెబుతారు. ఈ హార్బర్‌లో భాగంగా నీటిలో రెండు అడ్డుకట్టలు కట్టబడ్డాయి. తీరం దగ్గర ఉండే ఇవి దక్షిణం నుండి ఉత్తరం వైపు సాగిపోతూ ఉండే ఇసుక కొట్టుకుపోవడాన్ని సహజంగా ఆపివేసాయి.

దేశపు తూర్పు ప్రాంతపు తీరం అత్యధిక స్థాయిలో దక్షిణాన్నుండి ఉత్తరం వైపు తీరం వెంబడే ఇసుక కోతకు గురవుతోంది. అంచనాల ప్రకారం ఇది సంవత్సరానికి 6 మిలియన్ల క్యూబిక్ మీటర్లు. దక్షిణ పుదుచ్చేరిలోని సేతుబంధనాలు బీచ్‌ల నుండి ఇసుక ఉత్తరంవైపు పోవడానికి కారణమయ్యాయి. అయితే తిరిగి దానిని నింపడానికి అక్కడ ఇసుక ఏమీ లేదు. అందుచేత ఈ సేతుబంధనానికి ఉత్తరంవైపునున్న ప్రాంతం అన్ని బీచ్‌లను పోగొట్టుకుంది.

ఈ హార్బరును డిజైన్ చేసిన సంస్థ కన్సల్టింగ్ ఇంజినీరింగ్ సర్వీసెస్ – ఒక ఢిల్లీ కేంద్రంగా గల సంస్థ. ఇటువంటి సమస్య వస్తుందని ముందే ఊహించింది. సముద్రం కోసుకుపోవడాన్ని నివారించడానికి ఒక ఇసుక బైపాస్ సిస్టమ్‌ను హార్బరు యొక్క డిజైన్లో పొందుపరిచింది కూడా. హార్బరు నుండి ఇసుకని పూడిక తీసి, వేరే పక్కకు కృత్రిమ పద్ధతిలో పంపుచేయడం, మడ్డిని, అవశేషాలను తీరం ద్వారా కదలిపోవడాన్ని పునరుద్ధరించడం దీనిలో కార్యక్రమాలు. శ్రీ ఎమ్.డి. కుడాలే, సెంట్రల్ వాటర్ మరియు పవర్ రిసెర్చ్ స్టేషన్ (సి.డబ్ల్యు.పి.ఆర్.ఎస్.) యొక్క చీఫ్ రిసెర్చ్ ఆఫీసర్ గారు చెప్పిందేమంటే దీనికొరకు శాండ్ బైపాస్ సిస్టమ్‌ను నెలకొల్పడం జరిగింది. కానీ 2000–2001 మధ్యలో కొద్దికాలంపాటు తప్ప దీన్ని ఉపయోగించలేదు. చిన్న బీచ్ ప్రాంతాలు కనిపిస్తుండటం ప్రారంభమవ్వటంతో ఈ వ్యవస్థను 2002లో ఆపివేశారు. వెంటనే మళ్ళీ బీచ్‌లు అన్నీ మాయమైపోయాయి.

**ఇసుక నష్టం**

2002 నాటికి ఉత్తర పాండిచ్చేరి దాని ఇసుకనంతను పోగొట్టుకుంది. సముద్రపునీరు వాటి పునాదులలోకి చొచ్చుకుని పోవడం వల్ల తీరం వెంబడి నిర్మించిన కట్టడాలు కూలిపోవడం మొదలైంది. 2002–2003లో రాష్ట్ర ప్రభుత్వము తీరం వెంబడి 7 కి.మీ. పొడవుండే గోడను శిలలతో నిర్మించాలని నిర్ణయించింది. రూ.లు 40 కోట్లు ఈ నిర్మాణానికి ఖర్చు చేయబడింది. పుదుచ్చేరీ తాత్కాలికంగా రక్షింపబడినప్పటికీ, ఈ ఇసుక కోత సమస్య తమిళనాడులోని ఉత్తరం వైపు గ్రామాలకు బదిలీ అయింది.

2006 చివరికి పుదుచ్చేరీ ఉత్తరం వైపు ఉన్న ప్రాంతాలన్నీ దాదాపు 200 మీటర్ల బీచ్‌ను పోగొట్టుకున్నాయి, అలాగే సముద్రపు కెరటాలు ఉధృతంగా వచ్చి కొన్ని ఇళ్ళను కూడా ధ్వంసం చేశాయి. ఒక పసిపాపను కూడా పొట్టన పెట్టుకున్నాయి. తమిళనాడు ప్రభుత్వము ఈ గ్రామాలను రక్షించడానికి సముద్రం వెంబడి గోడ నిర్మించాల్సి వచ్చింది. ఈ లోపల 2002లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, చెన్నై మరియు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషియన్ టెక్నాలజీ అడ్డుకోతను అరికట్టటానికి ప్రయోగాత్మకంగా (ట్రయల్ బేసిస్) గ్రోయెన్సను నిటారుగా నిర్మించడం చేస్తే మంచిదని సూచించడం జరిగింది. పౌర సంఘాలు, అంటే ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ మరియు పాండిచ్చేరి పౌరుల ఫోరమ్ ఇటువంటి గ్రోయెన్లు కేవలం ఈ కోత కోసుకుపోవడం అనే సమస్య బదిలీ చేయడానికి తప్పిస్తే ఏమి ఉపయోగం లేదని తిరస్కరించాయి. 2002లో ఈ అంశం శాసనసభలో లేవనెత్తడం జరిగింది. ప్రభుత్వం ఈ విషయంలో మరొక రెండో అభిప్రాయాన్ని సేకరిస్తామని వాగ్దానం చేసింది. జనవరి 2008లో పాండిక్యాన్, ఇతర NGOలు మరియు కోస్టల్ నెట్‌వర్క్‌తోపాటుగా గౌ॥ హైకోర్టు చెన్నైలో ఈ నిర్మాణపు పనులను ఆపివేయాలని కోరుతూ ఒక ప్రజా వ్యాజ్యాన్ని ఫైలు చేశాయి. ఒక నెల తర్వాత హైకోర్టు వారు పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ వారికి ఈ ప్రాజెక్టుకు పర్యావరణ సంబంధిత అనుమతిని పొందవలసి వుంటుందని ఆదేశించారు. అప్పుడు డిపార్ట్‌మెంట్ వారు CRZ అనుమతి కోసం ఫిబ్రవరి, 2008లో దరఖాస్తు చేయడం జరిగింది. ఈ లోపల తమిళనాడు ప్రభుత్వము ఈ సంవత్సరం జనవరిలోనే విల్లుపురం జిల్లాలోని కొత్తకుప్పమ్ బ్లాక్‌లో సంభవించిన ఒడ్డు కోసుకుపోవడంపై విచారణ ప్రారంభించింది. ఈ విచారణ యొక్క నివేదిక ప్రకారం 'కొత్త కుప్పమ్ బ్లాక్‌లోని అన్ని గ్రామాలు కూడా మరియు ఉత్తర విల్లుపురంలోని ఎన్నూర్ తాలూకా గ్రామాలు సముద్రపు కోత ప్రమాదంలో ఉన్నాయని, దీనికి కారణం 'గ్రోయెన్ల్ సహజంగా కోస్తా ప్రాంతంలో పైకి కిందిగా సాగిపోతూవుండే ఇసుక ప్రవాహాన్ని కూడా ఆపివేస్తున్నాయి" అని, అంతే కాకుండా ఈ విచారణలో తేలిందేమిటంటే, ఒకవేళ పాండిచ్చేరిలో నిర్మాణం ఇలాగే కొనసాగితే అది 'తమిళనాడు కోస్తా ప్రాంతంలో ఇసు కోతను ఇంకా తీవ్రతరం చేస్తుంది. ముఖ్యంగా విల్లుపురం జిల్లాలో" అని. గ్రోయెన్స్ నిర్మాణానికి పాండిచ్చేరి అడ్మినిస్ట్రేషన్ నుండి మంత్రిత్వ శాఖ (ప. మరియు అ) నుండి అనుమతి కోరిన ప్రతిపాదన, పరిశీలనలో వుంది, కానీ తమిళనాడు ప్రభుత్వం నుండి ఇంతవరకు ఏ ప్రతిపాదన ఇంతవరకూ అందలేదు.

గురికాబడి సముద్రంలోకి చొచ్చుకుపోవడం వల్ల సముద్రపు ఒడ్డుపై కంటికి కనిపించే విధంగా మార్పులు వస్తూండడం జరుగుతోంది అని కమిటీ అభిప్రాయపడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం అనేక పోర్టులను నిర్మించాలని ప్రతిపాదిస్తూ ఉన్నారు కనుక రాబోయే సంవత్సరాలలో, అటువంటి పోర్టులు తీరప్రాంతంపై తిరుగులేని ప్రభావాన్ని చూపుతాయి కాబట్టి కమిటీ ఈ క్రింది వాటిని సిఫార్సు చేస్తోంది.

7.4.1 తీరప్రాంతాలలో నెలకొల్పబడడానికి ప్రతిపాదించబడిన ప్రతీ ఒక్క ప్రోజెక్టునూ, అటువంటి ప్రాజెక్టుల మొత్తం ప్రభావం తీరం పై ఎలా ఉంటుంది, ఎంతవరకూ ఉంటుంది అన్న దానిని

ప్రభుత్వం వెంటనే అధ్యయనం చెయ్యాలి. అటువంటి అధ్యయనం పూర్తయేవరకు, ప్రస్తుతం వున్న పోర్టుల విస్తరణపై మరియు కొత్త ప్రోజెక్టుల ప్రారంభంపై నిలుపుదల (మొరాటోరియమ్)ను అమలు చేయాలి.

7.4.2 1991 CRZ ను సముద్రం వైపు ప్రాంతాన్ని కూడా కలుపుతూ మార్పు చేయాలి. ఈ పోర్ట్ ప్రాజెక్టుల ప్రభావం సముద్రంపై, సముద్రం భూభాగం కలిసే ప్రాంతంపై లేకుండా రెగ్యులేట్ చేయడానికి CRZ 1991 ను సముద్రం వైపు ప్రాంతాన్ని కూడా కలుపుతూ మార్పు చేయాలి. CMZ 2008 నోటిఫికేషన్‌లో పోర్టులను అభివృద్ధి చేసే కార్యక్రమంలో అన్ని విషయాలకు సంబంధించి అంటే రోడ్లు మరియు అనుబంధ సహాయక పరిశ్రమలు (యాన్సిల్లరీ) – ఒక సంయుక్త పోర్టు నిర్వహణ ప్రణాళికతో క్రమబద్ధీకరణం చేయడానికి ఒక ప్రయత్నం చేయబడింది. CRZ 1991లో ఈ అంశాలన్నింటినీ చేర్చే విధంగా మార్పులు చేయవలసి వుంటుంది.

7.4.3 ఎన్విరాన్మెంట్ (ప్రొటెక్షన్) యాక్టు నోటిఫికేషన్, జనవరి 9, 2009లో సవరణల ప్రకారం కాలుష్య భారాన్ని ఎక్కువ చేయకుండా, ఏవిధమైన నీరు లేక భూమి అదనంగా అవసరం లేకుండా ఉన్న ప్రతిపాదనలకు మరియు మెరుగుపరచడం లేదా ఆధునీకరించటం లేదా విస్తరింపచేయటం మొ॥ వాటికొరకు ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ అవసరం లేదు. ఇవి తీరం మీద తీవ్ర ప్రభావాన్ని చూపడానికి దారి తీస్తాయి. ప్రస్తుతం ఉన్న చిన్న, భారీ ప్రాజెక్టులు ఎటువంటి పరిశీలన నిర్బంధం లేని కారణంగా తమ సైజును పెంచుకుని, తీరంపై తీవ్ర ప్రభావాన్ని కలుగజేస్తాయి. తాము పైన ఇచ్చిన సిఫార్సుల దృష్ట్యా EIA నోటిఫికేషన్లో ఈ మార్పును చేర్చడాన్ని మంత్రిత్వశాఖ పరిశీలించాలి అని కమిటీ సిఫార్సు చేసింది.

### 7.5 తీరప్రాంత జలాల లోనికి వ్యర్థాలను వదలటానికి సంబంధించిన ప్రమాణాలను కఠినం చేయటం ద్వారా కాలుష్య యాజమాన్య నిర్వహణకు ఈ జలాలు చవుకైన ప్రత్యామ్నాయాలు కాకుండా చూడవచ్చు.

తీర ప్రాంత కాలుష్యం తీవ్రమైన ముప్పు అని కమిటీ అభిప్రాయపడింది. తీరప్రాంత జలాల లోనికి వ్యర్థాలను వదలటం వలన ఇటీవల కాలంలో ఎన్నో ప్రాంతాలలో చేపలు తగ్గిపోయాయని జాలర్ల ప్రతినిధులు కమిటీ ముందు వెల్లడించారు. వ్యర్థాలను వదలటానికి సంబంధించిన ప్రమాణాలలో లోపాలను ఆసరాగా తీసుకొని కొన్ని పరిశ్రమలు తమ కార్యకలాపాలను తీరప్రాంతాల్లో ప్రారంభిస్తున్నాయి. సమష్టి వ్యర్థాల శుద్ధి కేంద్రాల నుంచి వ్యర్థాల తొలగింపు లక్ష్యంగా సముద్రాల లోనికి పైపు లైన్‌లను నిర్మించే ధోరణి కూడా ఇటీవల పెరుగుతోంది. వ్యర్థాలను అలాగే వదులుతున్నారా లేక శుద్ధి చేసి సముద్రం లోనికి వదులు తున్నారా అనేది పర్యవేక్షించటం అసాధ్యం కావటం ఇక్కడ ప్రధానమైన సమస్య. అదే విధంగా తీర ప్రాంతాల్లోని నగరాలు, మున్సిపాలిటీలు శుద్ధి చేయని మురుగు నీటిని సమీపం లోని సముద్రంలోకి వదలటం కూడా జరుగుతోంది. సముద్రమూ తీర ప్రాంతాలను ఘన రూప వ్యర్థాలను సులువుగా వదిలించుకొనే డంపింగ్ గ్రౌండ్‌లుగా ఉపయోగించుకోవటం జరుగుతోంది.

పరిశ్రమలు, నగరాలు, పట్టణాలు లేదా ఇతర మానవ నివాస ప్రాంతాల నుంచి శుద్ధి చేయని వ్యర్థాలను, కలుషిత జలాలను వదిలి పెట్టటం CRZ 1991 ప్రకారం నిషేధించిన కార్యక్రమం. ఈ నోటిఫికేషన్ విడుదలయిన తేదీ నుంచి మూడు సంవత్సరాలకు మించకుండా సమంజసమైన కాల వ్యవధిలోగా ఇటువంటి పద్ధతులను నిలిపివేసేందుకు అనువైన పథకాలను సంబంధిత అధికార యంత్రాంగం చేపట్టాలి. కాని ఈ విషయాన్ని గతంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయటం జరిగింది. వాస్తవానికి నగరాలు తమ వ్యర్థాలను ఏ శిక్ష లేకుండా వదిలి పెడుతున్నాయి. వ్యర్థాలను వదిలిపెట్టేందుకు నీటి లోపల నుంచి పైపు లైన్లను నిర్మించే ధోరణి కూడా పెరుగుతోంది. జలచరాల ఉనికికి ఈ పద్ధతులు విఘాతం కలిగిస్తున్నాయి.

సముద్రాలలో కాలుష్యాలు చేరకుండా నివారించేందుకు చర్యలను చేపట్టాలని కమిటీ సిఫార్సులు చేస్తోంది. విడుదల చేసే కలుషితాల ప్రమాణాలను పున: సమీక్షించాలని కమిటీ సిఫార్సు చేసింది. సముద్ర జలాల నాణ్యతకు సంబంధించిన గణాంకాల వివరాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, పటిష్టమైన పర్యవేక్షణ కార్యక్రమం అమలులో ఉండాలని కమిటీ సూచించింది. నీటి లోపల పైపులైనుల నిర్మాణానికి అనుమతి లేని విధంగా CRZ 1991లో సవరణలను చేపట్టాలని పేర్కొంది.

### 7.6 చర్చలు, సంప్రదింపుల తర్వాత అండమాన్ నికోబార్, లక్షద్వీప్ ద్వీపాలలో కొత్త యాజమాన్య నిర్వహణ విధానాలను అమలులోకి తీసుకు రావాలి.

అండమాన్ నికోబార్, లక్షద్వీప్ ద్వీపాలలో ఏకరీతిగా 500 మీటర్ల నియంత్రణను సిఆర్‌జెడ్ 1991 నోటిఫికేషన్‌లో విధించినట్లు కమిటీ గమనించింది. ద్వీపాలలో వేర్వేరు పరిమాణాల్లో నెలకొని ఉన్న ప్రాంతాలకు ఈ విధానం వల్ల వేర్వేరు సమస్యలు తలెత్తుతాయి. ద్వీపాలు మరీ చిన్నగా ఉన్న చోట్ల మొత్తం భూభాగం సిఆర్‌జెడ్ పరిధి లోకి వస్తుంది. తగిన యాజమాన్య నిర్వహణ ప్రణాళికలు లేనప్పుడు ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న వారు సమస్యలనెదుర్కొన వలసి వస్తుంది. అదే పెద్ద ద్వీపాల విషయంలో జీవావరణ పరంగా సున్నితమైన ప్రాంతాలు 500 మీటర్ల నియంత్రణ పరిధికి వెలుపల ఉంటాయి. ద్వీప ప్రాంతాలలో సముద్ర మట్టం పెరగటం వలన తలెత్తే సమస్యల గురించి కూడా ఆలోచించ వలసిన అవసరం ఉంది.

ఈ అంశాలన్నిటి దృష్ట్యా CRZ నోటిఫికేషన్, 1991ని సమీక్షించవలసిన అవసరం ఉంది. భారత పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ క్లియరెన్స్ పొందిన 'సమీకృత తీర ప్రాంత యాజమాన్య నిర్వహణ ప్రణాళిక' ఆధారంగా ద్వీప ప్రాంతాలు తమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని CMZ 2008 నోటిఫికేషన్ పేర్కొంది. ఎంపిక చేసిన కొన్ని ద్వీపాలకు సంబంధించి యాజమాన్య నిర్వహణ ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని, సంబంధిత పాలనా వ్యవస్థల అనుమతి కూడా వీటికి లభించిందని కమిటీ గుర్తించింది.

ద్వీపాల సమీకృత యాజమాన్య నిర్వహణ లక్ష్యంగా ప్రత్యేకంగా ఐలాండ్ ప్రొటెక్షన్ జోన్ నోటిఫికేషన్‌ను వెలువరించాలని కమిటీ సిఫార్సు చేసింది. జీవావరణం, ప్రధానంగా జాలరుల కు సంబంధించిన సామాజిక ఆర్థికాంశాలు, సముద్ర మట్టం పెరుగుదల, నిరంతరాభివృద్ధి, 26 డిసెంబర్ 2004 నాటి సునామి ప్రభావాల వంటి వాటిని ఈ నోటిఫికేషన్ పరిగణన లోనికి తీసుకోవాలని కమిటీ సూచించింది. ద్వీపాల పాలనా వ్యవస్థలతోను, ప్రజలతోను సంప్రదింపులు జరిపిన తర్వాత ద్వీపాల సంరక్షిత ప్రాంతం నోటిఫికేషన్‌ను నిర్ధారించాలని పేర్కొంది.

**జంబూ ద్వీపం : ప్రజలు లేకుండా సంరక్షణ**

జంబూ ద్వీపం బంగాళాఖాతంలో ఓ చిన్న ద్వీపం. కొన్ని సంవత్సరాల క్రితం ఈ ప్రాంతం పతాక శీర్షికలకెక్కింది. అక్కడ భూభాగం మీద చేపలను ఎండబెడుతున్నారంటూ వన్యప్రాణి కార్యకర్తలు సుప్రీంకోర్టుకు నివేదించటంతో ఈ ప్రాంతం వార్తల్లోకి ఎక్కింది. పాక్షికంగా మడ అడవులతో నిండిన ఈ ప్రాంతాన్ని ఆక్రమించారంటూ కోర్టులో కేసు దాఖలు చేశారు. అడవులకు సంబంధించిన విషయాల్లో సుప్రీం కోర్టుకు సలహాలను ఇచ్చే సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ (సిఇసి) చేపలను ఎండబెట్టటం అనేది అడవులకు సంబంధించని కార్యక్రమం కనుక అటవీ సంరక్షణ చట్టం, 1980 ప్రకారం దీనిని అనుమతించకూడదని పేర్కొంది.

జాలర్లు అప్పీలుచేశారు. ప్రాణాలను పణంగా పెట్టి సముద్రం పైన రోజుల తరబడి తాము బ్రతకాలని, తమ జీవితంలో ప్రతిదీ ప్రమాదాలతో కూడుకున్నదే నని వారు వాపోయారు. జంబూద్వీపం వారికి మార్గమధ్యంలో కనిపించే భూభాగం కనుక వాళ్లు తాత్కాలికంగా తమ నివాసాన్ని అక్కడ ఏర్పర్చుకొని చేపలను అక్కడ ఎండబెట్టుకుంటారు. ప్రధాన భూభాగం మీద చేపలను ఎండబెట్టుకొనే లోగా చేపలను నిల్వ ఉంచుకొనేందుకు వారికి రిఫ్రిజిరేషన్ సదుపాయం ఉండదు కనుక ఎండబెట్టటం ఒక్కటే వారి ముందున్న మార్గం. వారు అనుసరించే పద్ధతులు పర్యావరణపరంగా మేలైనవి. చేపలను పట్టే వలలను వాళ్లు చేతితో అల్లుతారు కనుక అవి పెద్ద చేపలను మాత్రమే పట్టి చిన్న చేపలను తిరిగి నీళ్లలోకి వదిలి వేస్తాయి. చేపలను ఎండబెట్టేందుకు వాళ్లు సూర్యుడి ఎండనే వాడతారు. తమకు అవసరమైన వాటిని మాత్రమే వాళ్లు ప్రకృతి నుంచి తీసుకొంటారు.

తమ వాడకం ద్వీప ఆవరణ వ్యవస్థలకు విఘాతం కలిగించేది కాదని జాలర్లు వివరించారు. వాస్తవానికి సముద్ర తీవ్రతను తగ్గించేందుకు మడ అడవులను తాము సంరక్షించటం జరుగుతుందని పేర్కొన్నారు. ద్వీపాన్ని 1950 ప్రాంతం నుంచి వాడుతున్నట్లు అటవీ శాఖ పర్మిట్లు, చెల్లింపులు వెల్లడిస్తున్నాయి. మడ అడవుల నాశనం స్వల్పంగా మాత్రమే ఉంది. మొత్తం 2000 హెక్టార్ల ప్రాంతానికి గాను ఇన్ని సంవత్సరాల వినియోగంలో కేవలం 200 హెక్టార్ల ప్రాంతం మాత్రమే కోల్పోవటం జరిగిందని శాటిలైట్ చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి. పర్మిట్ల కోసం తాము చెల్లించే అటవీ శాఖకు చెల్లించే డబ్బును ఉపయోగించి మడ అడవులను పెంచాలని, ద్వీప నిరంతరాభివృద్ధికి ప్రణాళికలను రూపొందించాలని, బోట్ల సంఖ్యను నియంత్రించాలని కూడా జాలర్లు సూచించారు.

కాని వీరి విన్నపాలను వినిపించుకోలేదు. భవిష్యత్తులో ఈ భూభాగాన్ని ఉపయోగించుకొనేందుకు జాలర్లకు అనుమతి లభించలేదు. చేపలు పట్టటం, ఎండబెట్టటం, రవాణా, చేపలు అమ్మటం వంటి పనుల్లో నిమగ్నమైన 10 వేల మంది ప్రజల జీవనోపాధికి గండి పడింది. ఈ కేసులో సంరక్షణ వలన స్నేహితులు కాదు, శత్రువులు తయారయ్యారు.

### 7.7 స్థానిక సమాజాలు, ముఖ్యంగా జాలర్ల కుటుంబాలపై ఈ సంరక్షణా విధానాల ప్రభావాలను స్పష్టంగా అర్థం చేసుకొని, తీవ్రంగా ప్రమాదంలో చిక్కుకొన్న తీర ప్రాంతాలకు సంబంధించి – కొత్త సంరక్షణ శాసనాలను ప్రవేశపెట్టటం.

జాతీయ ఉద్యానవనాలు, మెరైన్ పార్కులు, అభయారణ్యాలు, రిజర్వు అడవులు, వన్య ప్రాణి ఆవాసాలు, మడ అడవులు, ప్రవాళ భిత్తికలు, చేపలు –ఇతర జలచరాలు గుడ్లు పెట్టే ప్రాంతాలు, సహజంగా ప్రకృతిపరంగా అందమైన ప్రదేశాలు, చారిత్రక ప్రదేశాలు, సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలు, జన్యు వైవిధ్యపరంగా సుసంపన్నమైన ప్రాంతాలు, గ్లోబల్ వార్మింగ్ కారణంగా సముద్ర మట్టాలు పెరిగి ముంపునకు గురయ్యే ప్రాంతాలు, కేంద్ర ప్రభుత్వం లేదా సంబంధిత అధికార వ్యవస్థలు, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంత స్థాయి అధికార సంస్థలు ప్రకటించే ప్రాంతాలు, ఆటుపోట్లకు మధ్య ఉండే ప్రదేశాలను సిఆర్‌జెడ్ –1 లో జీవావరణ పరంగా సున్నితమైన ప్రాంతాలుగా పేర్కొనటం జరిగింది. ఈ నిర్వచనం ఇంత విస్తృతంగా ఉండటం వల్ల ఇన్ని సంవత్సరాల కాలంలో స్పష్టత కరవై వివరణలలో వ్యత్యాసాలు చోటు చేసుకొన్నాయి.

జీవావరణ పరంగా సున్నితమైన ప్రాంతాలను గుర్తించే విషయంలో స్పష్టత కోసం సిఎంజెడ్ నోటిఫికేషన్ 2008 లో ప్రయత్నం చేయటం జరిగింది. ఇటువంటి 12 ప్రాంతాల జాబితాను ప్రకటించటం జరిగింది. మడ అడవులు మొదలు పక్షులు గూళ్లు కట్టే ప్రాంతాల వరకు నోటిఫికేషన్ లోని అనుబంధం – 2లో పేర్కొనటం జరిగింది.

చిల్కా, పులికాట్, పిచ్చవరం, గల్ఫ్ ఆఫ్ మన్నార్, వెంబనాడ్, కొరింగ, గల్ఫ్ ఆఫ్ కచ్ వంటి ఎన్నో భారీ మెరైన్ పార్కులు, అభయారణ్యాలు, జాతీయ పార్కులు దేశం లోని తీర ప్రాంతాల వెంబడి ఉన్నాయని, ఈ ప్రాంతాలలో జాలర్ల కుటుంబాలున్నాయని కమిటీ గుర్తించింది. ఈ అతి పెద్ద బయోస్ఫియర్‌ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఈ ప్రాంతాలు స్థానిక సమాజాలకు జీవనోపాధిని కల్పించటమే కాక పలు అభివృద్ధి కార్యక్రమాల వలన ప్రభావితం అవుతున్నాయి. ఈ ప్రాంతాలను క్రిటికల్లీ వల్నరబుల్ కోస్టల్ ఏరియాస్ (సివిసిఎ)గా ప్రకటించి మరింత రక్షణ కల్పించాలని కమిటీ ప్రతిపాదించింది.

కొన్ని ప్రాంతాలలో సంరక్షణా చర్యల వల్ల జాలర్ల జీవితాలకు అభద్రత ఏర్పడిందని కమిటీ అభిప్రాయపడింది. ఒరిస్సా లోని బితర్‌కనిక జాతీయ ఉద్యానవనం వల్ల నిర్వాసితులైన జాలర్ల కుటుంబాలు నిరాశా నిస్పృహలతో ఆత్మహత్యలకు పాల్పడినట్లు వార్తలు వెలువడ్డాయి. అలాగే బంగాళాఖాతం లోని చిన్న ద్వీపమైన జంబూద్వీపంలో జరిగిన సంఘటన. సంరక్షణవేత్తల జోక్యం కారణంగా సాంప్రదాయకంగా చేపలను ఎండబెట్టుకొంటున్న జాలర్లను ద్వీపానికి దూరం చేయటం జరిగింది. (జంబూ ద్వీపం: ప్రజలు లేకుండా సంరక్షణ బాక్స్ ను చూడండి) ఈ గతానుభవాలు పునరావృతం కాకుండా చూసుకోవాలి. సంరక్షణ, జాలర్ల ఉపాధి వంటి అంశాలను పరిగణించాలి.

పైన పేర్కొన్న అంశాలను ఆధారంగా చేసుకొని క్రిటికల్లీ వల్నరబుల్ కోస్టల్ ఏరియాస్ (సివిసిఎ)ను ఏర్పాటు చేసే విషయాన్ని మంత్రిత్వ శాఖ దృష్టిలో పెట్టుకోవాలని కమిటీ సిఫార్సు చేస్తోంది.

### 7.8 స్పష్టమైన నిర్వచనాలతో మడ అడవుల సంరక్షణను పటిష్టం చేయాలి.

వాటి సాంద్రతతో సంబంధం లేకుండా మడ అడవులను పరిరక్షించాలని సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 1991 పేర్కొంటోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం సాంద్రత పరంగా ఒక హెక్టారుకు మించిన, ఎత్తులో ఒక మీటరు మించిన మడ అడవులను మాత్రమే సంరక్షించవలసిన మడ అడవులని తరచుగా గుర్తిస్తున్నాయి. బొంబాయి హైకోర్టు (రిట్ పిటీషన్ 3246 ఆఫ్ 2004) మడ అడవుల ప్రాంతాలను గుర్తించి వాటిని సంరక్షించవలసిన అడవులుగా ప్రకటించాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే ఈ మడ అడవులను గుర్తించటం, సంరక్షించవలసిన అడవులుగా ప్రకటించటం ఇప్పటికీ జరగలేదు. నిర్వచనంలో ఉన్న అస్పష్టత కారణంగా కొన్ని అభివృద్ధి ప్రాజెక్టుల వలన భారీ మడ అడవుల ప్రాంతాలు కూడా ప్రభావితం అయ్యే అవకాశం ఉంది. మడ అడవులను పరిరక్షించటం ఎంతో ప్రాధాన్యత కలిగిన విషయమని కమిటీ భావిస్తోంది. ఈ మడ అడవులు జీవ కవచాలుగా (బయోషీల్డ్)ను, చేపల పునరుత్పత్తికి నర్సరీలుగాను ఉపయోగపడటంతో పాటుగా సునామీ, తుపానుల వంటి

ప్రకృతి ఉత్పాతాల నుంచి రక్షణ కల్పిస్తాయి. జాలర్లకు జీవనోపాధిని కూడా కల్పిస్తాయి. మడ అడవుల పునరుజ్జీవనం కూడా కష్టతరమైన విషయమని కూడా ఇక్కడ మనం గమనించాలి. ఒక్క సారి మడ అడవుల ప్రాంతాలు నాశనమైతే, తిరిగి అక్కడ మడ అడవులను పెంచటం అంత సులువైన పని కాదు.

మడ అడవుల ప్రాంతాలను గుర్తించేందుకు దేశ వ్యాప్త మ్యాపింగ్ కార్యక్రమాన్ని చేపట్టాలని కమిటీ సిఫార్సు చేస్తోంది. సంరక్షించవలసిన మడ అడవుల ప్రాంతాలకు సంబంధించిన నిర్వచనాలను స్పష్టంగా పేర్కొనాలని, ఈ ప్రాంతాలను, అనువైన ఇతర ప్రాంతాలను గ్రీన్ ఇండియా ప్రాజెక్ట్ వంటి వన అభివృద్ధి కార్యక్రమాలలో చేర్చాలని కమిటీ సిఫార్సు చేస్తోంది. ఇప్పటికే క్షీణించిన మడ అడవులు, తీర ప్రాంత అడవులను ప్రణాళికలో భాగం చేసి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సూచిస్తోంది. అన్ని మడ అడవుల ప్రాంతాలను జీవ కవచాలుగా, సముద్ర ఉత్పాదక ప్రాంతాలుగా సంరక్షించాలి.

### 7.9 ప్రస్తుత, భవిష్యత్తు ప్రమాదాల నుంచి సముద్ర జలాలను సంరక్షించటంతో పాటు జాలర్ల జీవనోపాధికి నియంత్రణ లేకుండా చూడాలి.

తీర ప్రాంత పర్యావరణం సముద్ర జలాల హైడ్రోడైనమిక్స్‌పై ఆధారపడి ఉంటుంది. సముద్ర జలాలకు సంబంధించిన ప్రణాళికలు లేకుండా మనం భూభాగ ప్రణాళికలను రూపొందించలేము, యాజమాన్య నిర్వహణ చేపట్టలేము. దీనికితోడు భూమి మీద చేపట్టే నిర్మాణాలు, కాలుష్యాల వంటి వాటి ప్రభావం సముద్రంపై ఉంటుంది. కొన్ని కేసుల్లో పోర్టులు, జెట్టీ ప్రాజెక్టుల ప్రమోటర్లు ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే సముద్రంలోని భూభాగాన్ని నింపి ఇతర అవసరాల కోసం వాడుకోవటం కమిటీ దృష్టికి వచ్చింది. సిఆర్‌జెడ్ 1991లో సముద్రం వైపు ప్రాంతాన్ని చేర్చినా నియంత్రణ సాధ్యం కాలేదు. సిఎంజెడ్ 2008లో టెరిటోరియల్ వాటర్ లిమిట్‌ల (బేస్‌లైన్ నుంచి 12 నాటికల్ మైళ్ల దూరం వరకు) ను చేర్చటం జరిగింది. ఈ నియంత్రణల పరిధిలోకి సముద్ర గర్భాన్ని (సీబెడ్) కూడా చేర్చటం జరిగింది.

సిఎంజెడ్ 2008లో సముద్రం వైపు ప్రాంతాన్ని చేర్చటంపై జాలర్ల సమాజాలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. సముద్ర ప్రాంతాన్ని వర్గీకరించటం వల్ల తమ జీవనోపాధిపై ప్రభావం ఉంటుందని వారి వాదన. తమ ప్రవేశాన్ని కూడా ఇది నియంత్రిస్తుందని, పైగా పారిశ్రామికాభివృద్ధికి సముద్రాన్ని వాడుకొనేలా చేస్తుందని వారి అభిప్రాయం. అయితే నియంత్రణల లక్ష్యం ఇది కాదు.

సిఆర్‌జెడ్ 1991లో సముద్రం వైపు ప్రాంతాన్ని కూడా చేర్చాలని కమిటీ సిఫార్సు చేస్తోంది. అయితే జాలర్లు లేవనెత్తిన అభ్యంతరాలను కూడా పరిగణన లోకి తీసుకోవాలి.

### 7.10 అన్ని స్థాయిల్లో పరిశోధన, నియంత్రణ సామర్థ్యాల బలోపేతానికి చర్యలు చేపట్టాలి.

తీరప్రాంతాలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నాయన్నది స్పష్టం. అయితే వీటిని పరిష్కరించేందుకు తీర ప్రాంత సంబంధ పరిశోధన సంస్థలు అవసరం. ప్రస్తుతం సమాచార సేకరణ, సమాచార అందుబాటులో ఎంతో అంతరం ఉంది. ముఖ్యంగా విధానాలు, పద్ధతులలో మార్పుకు జ్ఞానాన్ని వినియోగించుకోవటంలో కూడా అంతరం ఉంది. మేలైన నిర్ణయాలను తీసుకొనే విధంగా కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో ప్రస్తుతమున్న నియంత్రణా వ్యవస్థలను పటిష్టం చేయాలి. దీనితో పాటు తీర ప్రాంత యాజమాన్య నిర్వహణకు కొత్త సంస్థను ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం ఉన్న సంస్థల సామర్థ్యాన్ని పెంచటంతో పాటు తీర ప్రాంత పరిశోధనకు కొత్త సంస్థలను ఏర్పాటు చేయాలి. జాలర్లు, పర్యావరణవేత్తలు, ప్రజల భాగస్వామ్యం పెంచి వారి జ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి. మంత్రిత్వ శాఖకు, రాష్ట్ర ప్రభుత్వాలకు మద్దతును ఇచ్చేందుకు, వివాద పరిష్కార అధ్యయనాలను చేపట్టేందుకు, విధానపరమైన, చట్ట సంబంధమైన అంశాల పరిశీలనకు వీలుగా నేషనల్ బోర్డు ఫర్ సస్టయినబుల్ కోస్టల్ మేనేజ్‌మెంట్‌ను ఏర్పాటు చేయాలి.

తీర ప్రాంత వ్యవస్థల సామర్థ్య నిర్మాణానికి అనువైన చర్యలను త్వరితంగా చేపట్టాలని కమిటీ సిఫార్సు చేస్తోంది.

### 7.11 సముద్ర మట్టం పెరగటం వలన ఎదురయ్యే ప్రమాదాల నుంచి రక్షణ పొందేందుకు కొత్త విధానాలను ప్రవేశపెట్టటం

భవిష్యత్తులో సముద్ర మట్టాలు పెరగటం వలన తీర ప్రాంతాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని కమిటీ అభిప్రాయపడుతోంది. తుపానులు సంభవించే అవకాశాలు పెరిగి అలల చొరబాటు ఎక్కువయ్యే ప్రమాదమూ ఉంది. దీనివలన తీర ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలకు ముప్పు వాటిల్లటంతో పాటు కోట్లాది ప్రజలకు జీవనోపాధిని కల్పించే తీర ప్రాంత జీవావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. తీర ప్రాంతంలో ప్రమాదకరమైన, హానికరమైన హద్దులను నిర్ణయించేందుకు మంత్రిత్వ శాఖ ప్రాజెక్టును చేపట్టవలసి ఉంది. దీనివలన సముద్ర మట్టాల పెరుగుదల అంచనాలు, ప్రస్తుత, భవిష్యత్తులో తలెత్తే విపత్తుల నుంచి రక్షణ సాధ్యమవుతుంది. తీర ప్రాంతంలో ప్రమాదకరమైన, హానికరమైన హద్దులను నిర్ణయించి వాటిని సిఆర్‌జెడ్ 1991లో పేర్కొనాలి. ముఖ్యమైన మౌలిక సదుపాయాలు, జన సాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల రక్షణను మెరుగు పరిచేందుకు ఇది ఊతం ఇస్తుంది. తీర ప్రాంతాలలో చేపట్టవలసిన వ్యూహాలకు విధానపరమైన దిశానిర్దేశానికి అధ్యయనం అవకాశం కల్పిస్తుంది. తీరప్రాంతంలో మరిన్ని సంరక్షణా చర్యలు, పెట్టుబడులు అవసరమనేది స్పష్టం. మున్ముందు తలెత్తే విపత్తుల నివారణకు ఇది అవసరం.

## అనుబంధం - 1

**No. 11-83/2005-IA-III (Pt.)**
భారత ప్రభుత్వము
పర్యావరణ అటవీ మంత్రిత్వశాఖ
(IA, III డివిజన్)

పర్యావరణ భవన్,
CGO కాంప్లెక్స్, లోధి రోడ్,
న్యూఢిల్లీ - 110 003.

తేది. జూన్ 15, 2009

**ఆర్డర్**

**విషయం : కోస్తా జోను మానేజ్‌మెంట్ నోటిఫికేషన్ ఫైనలైజ్ చేయుటకు ఒక నిపుణుల కమిటీ నియామకం.**

****

1. తీరప్రాంతపు పర్యావరణాన్ని సంరక్షించే ఉద్దేశ్యంతో పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ కోస్టల్ మేనేజ్‌మెంట్ జోన్ (CMZ) నోటిఫికేషన్ S.O. No. 1070 (E) తేది 1.5.2008 మరియు దానికి మార్పులతో (అమెండ్‌మెంట్) నోటిఫికేషన్ Vide S.No. 1120 (E) తేది. 9.5.2008న Environment Protection Act 1986 ప్రకారం నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల లోపున ప్రజానీకం నుండి సూచనలు, అభ్యంతరాలను ఆహ్వానిస్తూ, వాటిని సమర్పించవలసినదిగా కోరింది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వాల అభ్యర్థన మేరకు ఈ నోటిఫికేషన్ ముసాయిదాను తిరిగి 22.7.2008 జారీ చేసింది.

2. CMZ నోటిఫికేషన్ ముసాయిదాపై మంత్రిత్వ శాఖ పెద్ద సంఖ్యలోనే సూచనలను అందుకుంది. ఈ నోటిఫికేషన్‌పై సూచనలను పరిశీలించడానికి ప్రొ॥ ఎమ్.ఎస్. స్వామినాథన్ అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీలోని సభ్యులు ఈ క్రింది విధంగా ఉన్నారు.
   i. ప్రొ॥ ఎమ్.ఎస్. స్వామినాథన్ ఛైర్మన్, ఎమ్.ఎస్. స్వామినాథన్ రిసెర్చ్ ఫౌండేషన్ MSSRF, 3rd క్రాస్ స్ట్రీట్, తారామణి ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, తారామని, చెన్నై - ఛైర్మన్
   ii. డా॥ శైలేష్ నాయక్ సెక్రెటరి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఓసియన్ డెవలప్‌మెంట్, న్యూఢిల్లీ.
   iii. Ms. సునిత నారాయణ్, సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్, 41, తుగ్లకాబాద్, ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, కొత్త ఢిల్లీ - 110062.
   iv. శ్రీ జె.ఎమ్. మవుస్కార్, అడిషనల్ సెక్రటరీ, పర్యావరణ, అటవి మంత్రిత్వశాఖ, కొత్త ఢిల్లీ.

3. ఈ కమిటీ చేయవలసినది.
   i. CMZ ముసాయిదా 2008 పై మంత్రిత్వశాఖ అందుకున్న అభిప్రాయాలను పరిశీలించడం.
   ii. సమగ్రమైన తీరప్రాంతపు నిర్వహణ (ఇంటిగ్రేటెడ్ జోన్ మేనేజ్‌మెంట్) కై న్యాయపరమైన విధి, విధానాలపై సలహాలివ్వడం.

4. ఈ కమిటీ అవసరమైతే అదనపు సభ్యులను తీసుకుని ఈ రిపోర్ట్‌లను 15.7.2009 నాటికి సమర్పించవలసినది.

5. ఈ కమిటీ అవసరాన్ని బట్టి ఇండియాలో ఎక్కడైనా సమావేశాలను నిర్వహించవచ్చును. వాటికి కావలసిన TA / DA మరియు సిటింగ్ చార్జెస్‌ను Non-Official Members కు ప్రస్తుతం ఉన్న ప్రాతిపదికపై చెల్లిస్తుంది.

6. ఈ సవరణకు బాధ్యత వహించే IFD Vide IFD Dy. No. 418 / DS / IFD 11.6.2009 న జారీ చేస్తారు.

**(డా॥ ఎ. సెంథిల్ వేల్)**
అదనపు అధికారి
ఫోన్: **24360694**
**e-mail:** senthil.vel.@nic.in

## అనుబంధం II CRZ లో అనుమతించబడిన కార్యక్రమాలు

| క్ర.సంఖ్య | కార్యక్రమాలు | CRZ-I(i) | CRZ-I(ii) | CRZ-II | CRZ-III (HTL-200m) | CRZ-III (200-500m) | CRZ-IV |
|---|---|---|---|---|---|---|---|
| 1. | నూతన పరిశ్రమములు | × | × | × | × | × | × |
| 2. | పరిశ్రమల విస్తరణ | × | × | × | × | × | × |
| 3. | అణుశక్తి ప్రాజెక్ట్ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 4. | ఐ.టి. (IT) | × | × | × | ✓(SEZ) | ✓(SEZ) | × |
| 5. | ప్రత్యేక ఆర్థిక మండలాలు (SEZ) ప్రాజెక్ట్ | × | × | ✓(SEZ) | ✓(SEZ) | ✓(SEZ) | × |
| 6. | సంప్రదాయేతర శక్తి వనరులు | × | × | ✓ | ✓ | ✓ | ✓ |
| 7. | డిసలీనైజేషన్ | × | × | ✓ | ✓ | ✓ | ✓ |
| 8. | ఎయిర్ స్ట్రిప్స్ | × | × | ✓(LAK) | ✓(LAK) | × | ✓ |
| 9. | పెట్రోలియం ఆయిల్ ప్రాసెసింగ్ | × | × | ✓ | ✓ | ✓ | ✓ |
| 10. | L & G | × | ✓ | ✓ | ✓ | ✓ | × |
| 11. | ఫిష్ ప్రాసెసింగ్ (బాగుచేత, నిలువ మొ॥) | × | × | × | × | × | × |
| 12. | హ్యాచరీస్ | × | × | × | × | × | × |
| 13. | చేపలు ఎండబెట్టడం | × | × | × | ✓ | ✓ | ✓ |
| 14. | శుద్ధి చేయబడిన వ్యర్థాలు | × | × | ✓ | ✓ | ✓ | × |
| 15. | వరదనీటి డ్రైన్స్ | × | × | ✓ | ✓ | ✓ | × |
| 16. | మున్సిపాల్ వ్యర్థాలు | × | × | × | × | × | × |
| 17. | చెత్తనింపు స్థలాలు | × | × | × | × | × | × |
| 18. | థర్మల్ పవర్ ప్లాంటుల నుంచీ బుడిద | × | × | × | × | × | × |
| 19. | నేలను బాగుచేయుట | × | ✓(P&H) | ✓(P&H) | ✓(P&H) | ✓(P&H) | ✓(P&H) |
| 20. | ఓడ రేవులు / హర్బర్లు విస్తరణ | × | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 21. | జెట్టీలు | × | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 22. | వార్ఫ్స్ | × | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 23. | క్వ్యావెస్ | × | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 24. | స్లిప్‌వేస్ | × | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 25. | వంతెనలు | × | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 26. | సముద్ర అనుసంధానాలు | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 27. | కోతను అరికట్టటం | × | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 28. | టైడల్ రెగ్యులేషన్స్ | × | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 29. | ఉప్పు నీటి ప్రవేశాన్ని నివారించటం | × | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 30. | కమర్షల్ కాంప్లెక్స్ | × | × | ✓ | × | × | × |
| 31. | ఇసుక / రాయి వెలికి తీయటం (శాండ్ మైనింగ్) | × | × | × | × | × | × |
| 32. | అపూర్వ ఖనిజాలు | × | × | ✓ | ✓ | ✓ | ✓ |
| 33. | పెట్రోలియం మరియు సహజ వాయువు | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 34. | భూగర్భ జలం వెలికి తీత | × | × | ✓ | × | ✓ | ✓ |
| 35. | ఉద్యానవనాలు | × | × | ✓ | ✓ | ✓ | ✓ |

Cont..

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 36. | వ్యవసాయం | × | × | ✓ | ✓ | ✓ | ✓ |
| 37. | ఫిషరీస్ (ఆక్వా కల్చర్) | × | × | × | × | ✓ | ✓ |
| 38. | పైపు లైన్లు | × | × | × | × | ✓ | ✓ |
| 39. | ఇసుక దిబ్బలను మార్పు చేయటం | × | × | × | × | × | × |
| 40. | రక్షణ శాఖ ప్రాజెక్టులు | × | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 41. | కన్వేయింగ్ సిస్టమ్స్ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 42. | ట్రాన్స్‌మిషన్ లైన్లు | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 43. | ఎమ్‌బార్‌కేషన్ వసతులు | ✓(LAK) | × | × | × | × | × |
| 44. | థర్మల్ పవర్‌ప్లాంటులు | × | × | × | × | × | × |
| 45. | హౌసింగ్ స్కీములు | × | × | ✓ | × | × | × |
| 46. | వాతావరణ రాడార్‌లు | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 47. | అర్కియాలజికల్, ప్రజా హెరిటేజ్ కట్టడాలను కూల్చటం / పునర్మించటం | × | × | ✓ | × | × | × |
| 48. | ఉచిత వైద్యశాల | ✓(SB) | × | ✓ | ✓ | ✓ | × |
| 49. | పాఠశాలలు | ✓(SB) | × | ✓ | ✓ | ✓ | × |
| 50. | వర్షకాలం షెల్టర్లు | ✓(SB) | × | ✓ | ✓ | ✓ | × |
| 51. | ప్రజా మరుగుదొడ్లు | ✓(SB) | × | ✓ | ✓ | ✓ | × |
| 52. | రోడ్లు | × | × | ✓ | ✓ | ✓ | ✓ |
| 53. | నీటి సరఫరా | × | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 54. | డ్రైనేజీలు | × | × | ✓ | ✓ | ✓ | ✓ |
| 55. | సీవరేజ్‌లు | × | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 56. | సాల్ట్ పాన్స్ | × | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 57. | ఆహార ధాన్యాలు నిల్వ వుంచటం | × | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 58. | ఎరువులు నిల్వ వుంచటం | × | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 59. | వంట నూనె నిల్వ వుంచటం | × | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 60. | పార్కులు | × | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| 61. | ఆట స్థలాలు | × | × | ✓ | ✓ | ✓ | ✓ |
| 62. | అడవులు | × | × | ✓ | ✓ | ✓ | ✓ |
| 63. | బీచ్ రిసార్ట్‌లు | × | × | ✓ | × | ✓ | ✓ |
| 64. | కొరల్ మైనింగ్ | × | × | × | × | × | × |
| 65. | అండర్ వాటర్ బ్లాస్టింగ్ | × | × | × | × | × | × |
| 66. | నివాస స్థలాలు (ఇళ్ళు) | × | × | ✓ | × | ✓ | ✓ |
| 67. | కట్టడాలను పునర్మించటం | × | × | ✓ | ✓ | ✓ | ✓ |

**P & H - పోర్ట్ అండ్ హర్బల్** **SEZ - Special Economic Zone (ప్రత్యేక ఆర్థిక మండళ్ళు)** **SB - Sundarbans** **LAK- లక్షద్వీప్**

**గమనిక :** పైన ఇచ్చిన వివరాల్ని ఆ ఆ రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల కోర్టు న్యాయతీర్పులు, స్థానిక నియమ నిబంధనలు మరియు CRZ నోటిఫికేషన్‌లో నియమాల క్రింద అనుమతి పొందిన CZMP కి వర్తిస్తాయి. 5 కోట్ల కన్న తక్కువ పెట్టుబడి గల కార్యకలాపాలు ఆ ఆ రాష్ట్ర ప్రభుత్వం అనుమతి పొందాలి. దానికన్నా పైన పెట్టుబడి కలవి MOEF అనుమతి పొందాలి.

# అనుబంధం III CMZ నోటిఫికేషన్ 2008 పై వివిధ రాష్ట్రాల అభిప్రాయాలు / సిఫార్సులు

| క్ర.సం॥ | రాష్ట్రం పేరు | అభిప్రాయాలు | | |
|---|---|---|---|---|
| | | సలహాలు | CMZ లో సమస్య | సిఫార్సులు |
| 1 | గుజరాత్ | CRZ 1991 నోటిఫికేషన్‌ను అమలు చేయాలి.<br><br>ఆ, ఆ రాష్ట్రాలకు సరిపోయేట్లు కోస్తా పాలసీని, నియమ నిబంధనలను తయారు చేయాలి.<br><br>CMZ 2008 నోటిఫికేషన్ అమలులో భాగంగా ప్రభుత్వ డిపార్ట్‌మెంట్‌లు ఏఏ విధమైన కార్యకలాపాలు నిర్వహిస్తాయి అనేది అస్పష్టంగా ఉంది. | CMZ లో జోనుల వర్గీకరణ స్పష్టంగా లేదు.<br>బెస్తవారి / జాలరుల జీవనోపాధి హక్కులు విస్మరించబడ్డాయి.<br><br>ICZMP లోని ప్రాంతీయ వాసుల పాత్ర వివరించబడలేదు. | CMZ 2008 నోటిఫికేషన్‌ను విత్‌డ్రా చేయాలి. |
| 2 | మహారాష్ట్ర | CRZ అమలులో ఉన్న గత 17 సం॥లలో నేటివరకు HTL మరియు LTL ను ఇప్పటి వరకు గుర్తించలేదు.<br><br>CMZ ను అమలు చేయటంలో గ్రామ పంచాయితీల మరియు ఇతర ప్రభుత్వ అధికారుల బాధ్యతలు స్పష్టంగా లేవు. | ప్రాంతీయ వాసుల మరియు చేపలు పట్టి జీవించే వారి హక్కులు విస్మరించబడ్డాయి. దీనిలో భాగంగా కల కోస్తా ప్రాంత జీవావరణ సంరక్షణ కూడా విస్మరించబడింది.<br><br>CMZ కోస్తా ప్రాంతంలో వ్యాపారాన్ని ప్రోత్సహిస్తుంది.<br><br>CMZ లో ఇవ్వబడిన యాజమాన్య విధానాలు అస్పష్టంగా ఉన్నాయి. | CMZ ని అంగీకరించటం / సమర్థించటం లేదు.<br><br>CRZ నోటిఫికేషన్‌ని ఇంకా పటిష్టపరచి, ప్రాంతీయ వాసుల పూర్తి సహకారంతో / భాగస్వామ్యంతో అమలు చేయాలి. |
| 3 | గోవా | CMZ నోటిఫికేషన్‌లో సెట్ బ్యాక్ లైన్ వంటి కొన్ని మంచి అంశాలను చేర్చుతూ CRZ 1991 నోటిఫికేషన్‌ను పటిష్ఠం చేయాలి. ICZMP ని అమలు పరచటానికి వీలుగా తయారు చేయాలి. | CMZ 2008 నోటిఫికేషన్‌ను తయారు చేసిన విధానం వివాదాస్పదమైనది. ఒకవేళ CMZ నోటిఫికేషన్ గనుక అమలులోకి వస్తే CRZ అతిక్రమాలన్నీ న్యాయబద్ధం అవుతాయి అనే భయం ఉంది. | CMZ 2008 నోటిఫికేషన్‌ను విత్‌డ్రా చేయాలి. |
| 4 | కర్నాటక | CMZ బెస్తవారి / జాలరుల, మరియు తీర ప్రాంతంలో నివసించే ఇతర ప్రజల హక్కులను భంగపరుస్తుంది.<br><br>CMZ కోస్తాప్రాంత పర్యావరణ వ్యవస్థను సంరక్షించాలి.<br><br>ఒక కిలోమీటరుకు 400 మంది కన్నా ఎక్కువ జనాభా ఉన్న స్థానిక ప్రాంతాలు "ప్రత్యేకమైన ఆసక్తి గల ప్రాంతాలుగా" వర్ణించబడ్డాయి కావున కర్ణాటక రాష్ట్రంలో చాలా వరకు బెస్త గ్రామాలు CMZ II లోకి వస్తాయి. కాబట్టి ఇక్కడ ఇతరులకు / బయటవారికి ప్రవేశం ఏర్పడే అవకాశం ఉంటుంది. | అక్కడి ప్రజల ఆవాసాలు, ఇంకా సంబంధిత భవనాలు కట్టటానికి **"సెట్ బ్యాక్"** లైన్ ఒక లక్ష్మణ రేఖగా మారుతుంది.<br><br>కోస్తా ప్రాంతంలో CMZ ద్వారా జరగనున్న నగరీకరణ అక్కడి పర్యావరణానికి జీవావరణ వ్యవస్థకు నష్టం కలిగిస్తుంది.<br><br>CRZ 1991 ప్రకారం CRZ II లో జరిగిన ఉల్లంఘనలు, అతిక్రమణలు అన్నీ CMZ ద్వారా కొట్టివేయబడతాయి లేదా న్యాయ సమ్మతమయిపోతాయి. | CMZ నోటిఫికేషన్ విత్ డ్రా చేయలి.<br><br>అతి కఠినమైన అమలు విధానాన్ని అనుసరించి CRZ 1991 నోటిఫికేషన్ మాత్రమే అమలు చేయాలి.<br><br>అతిక్రమణలు చేసిన వారినందరినీ శిక్షించాలి. |

Cont..

| క్ర.సం|| | రాష్ట్రం పేరు | అభిప్రాయాలు | | |
|---|---|---|---|---|
| | | సలహాలు | CMZ లో సమస్య | సిఫార్సులు |
| 5 | కేరళ | ప్రతి తీరప్రాంత రాష్ట్రానికి దాని సంరక్షణ కొరకు అభివృద్ధి కొరకు ఒక ప్రత్యేకమైన ప్రణాళిక అవసరం.<br><br>Back Waters మరియు 40 ఉప నదులు కలిగిన కేరళ రాష్ట్రంలో అయితే సముద్రం ఆటుపోటులకు గురయ్యే ప్రాంతాలు CMZ III క్రిందకి వస్తాయి. కాబట్టి CRZ కేవలం తీరప్రాంతాన్నే ప్రభావితం చేసేదిగా ఉండగా CMZ ఇతర నీటి వనరులను కూడా ప్రభావితం చేస్తుంది.<br><br>సెట్ బ్యాక్ లైన్ అనేది ఎవ్వరికీ స్పష్టంగా అర్థమయ్యేట్లు లేదు. | CRZ 1991లో జరిగిన అతిక్రమణలు అన్నీ CMZ ద్వారా న్యాయ సమ్మతం అయిపోతాయి.<br><br>పరిశ్రమలు, టూరిజం, మైనింగ్ మరియు రియల్ ఎస్టేట్‌లపై ఆసక్తి గల వ్యక్తుల ద్వారా ఈ చట్టం పలుచనబడిపోయే ప్రమాదం ఉంది.<br><br>తీర ప్రాంతం అనేది సాంప్రదాయ బద్ధంగా బెస్తవారికి / జాలరులకు చెందింది. వీరిని వారి సొంత భూమి నుంచి వేరు చేయవద్దు. | CMZ ని తొలగించి CRZ ను అమలుపరచాలి. దానికి ఇంకా అమెండ్‌మెంట్లను కలిపి దానిని పలుచన చేయకూడదు.<br><br>రిఫైనరీలు, మైనింగ్ లో SEZ తో పాటుగా టూరిజం, పరిశ్రమలు వంటి అధిక పెట్టుబడి గల విభాగాలను CMZ ప్రోత్సహిస్తుంది. |
| 6 | ఆంధ్రప్రదేశ్ | 12 నాటికల్ మైళ్ళ ప్రాంతంలో జరిగే కార్యకలాపాలన్నింటినీ (సరిహద్దు జలాల్లో) వ్యక్తపరచాలి. జాలరుల జీవనోపాధులకు భంగం కలిగించే ఎటువంటి కార్యకలాపాలను అనుమతించకూడదు.<br><br>సముద్ర సంపదను, జాలరుల హక్కులను సంరక్షించటానికి ఒక చట్టపరమైన న్యాయ నిబంధనను తీసుకురావాలి. సాంప్రదాయ వృత్తులను పర్యావరణాన్ని కాపాడే అంశాలను స్పష్టంగా దీనిలో పొందుపరచాలి.<br><br>అభిప్రాయాన్ని సేకరించే ఇటువంటి సమావేశాలు బెస్తవారిలోను, పంచాయతీల్లోనూ చర్చించిన తరువాత నిర్ణయం తీసుకోవాలి.<br><br>చిన్న దీవులు, దీవుల వంటి ఇతర గ్రామాలను విభాగించటానికి, స్పష్టమైన మార్గదర్శక సూత్రాలను పెంపొందించాలి. మారుతున్న శీతోష్ణస్థితి / వాతావరణంకి అనుగుణంగా వీటిని నిర్దేశించాలి. | CRZ 1991లో కోస్తా ప్రాంత పరిరక్షణకు ఒక ఖచ్చితమైన నిబంధన ఉండగా CMZ నోటిఫికేషన్ ఎక్కువగా అభివృద్ధి మరియు పరిశ్రమలకు వీలు కలిగించేదిగా ఉంది.<br><br>CRZ లో 500 మీటర్ల భాగాన్ని అలాగే ఉంచి, CMZ లో సెట్‌బ్యాక్ లైన్‌ను చేరుస్తూ CMZ ని పటిష్టపరచాలి. | CMZ 2008 నోటిఫికేషన్ ప్రాంతీయ వాసుల సంప్రదాయ జీవన విధానాలను, జీవనోపాధులను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. |
| 7 | ఒరిస్సా | CRZ 1991 నోటిఫికేషన్ కోస్తా ప్రాంతాన్ని, జీవావరణ వ్యవస్థలను, బెస్తవారి జీవనోపాధులను, ఇంకా వారి సాంప్రదాయ హక్కులను పరిరక్షించేదిగా ఉంది.<br><br>కోస్తా ప్రాంత నిర్వహణకు ఒక సక్రమమైన చట్టం రూపొందించబడాలి.<br><br>12 నాటిక్ మైళ్లలో చేపల వేటకు అనుమతి అనేది రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలో మాత్రమే ఉండాలి. | CRZ లో జరిగిన అతిక్రమణలు అన్నీ CMZ పేరుతో న్యాయ సమ్మతం అయిపోతాయి.<br><br>ప్రథమ భాగస్వాములు అయిన స్థానిక వాసులతో ఎటువంటి చర్చలు దీనిపై జరగలేదు.<br><br>పర్యావరణ పరంగా సున్నితమైన ప్రాంతాలలో వివిధ కార్యకలాపాలను CMZ అనుమతిస్తుంది. | CRZ 1991 నోటిఫికేషన్ రూపొందించబడిన నాటి నుండి నేటి వరకు సవ్యంగా అమలు పరచబడలేదు.<br><br>జోనుల వర్గీకరణ అనేది యాజమాన్యం కొరకు కాదు కాబట్టి CMZ ను వెంటనే విత్ డ్రా చేయాలి. |

Cont..

| క్ర.సం॥ | రాష్ట్రం పేరు | అభిప్రాయాలు | | |
|---|---|---|---|---|
| | | సలహాలు | CMZ లో సమస్య | సిఫార్సులు |
| | | ఇతర దేశాల నుండి వచ్చే బోట్లు ఈ ప్రాంతంలో చేపల వేట చేయడాన్ని నియంత్రించాలి.<br><br>ఆ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి ప్రణాళికలు ఉండవచ్చు అనే దానిని నిర్ణయించుకనే హక్కు ఆ ప్రాంత వాసులకు ఉంది. ఆ ప్రాంతంలో జరగనున్న ప్రతిపాదించిన అభివృద్ధి పనుల ప్రణాళికలను అక్కడి ప్రాంత వాసుల అనుమతిలోనే జరిపించాలి. | సముద్రంతో అవినాభావ సంబంధం కలిగిన ప్రజలను, బెస్తవారిని ఈ CMZ విస్మరిస్తూ క్రొత్తవారిని భాగస్వాములను చేస్తుంది. కానీ ఈ బెస్తవారు దీనికి నిజమైన సొంతదారులు మరియు సంరక్షించేవారు కూడా. | |
| 8 | వెస్ట్ బెంగాల్ | CMZ లోని జోనుల వర్గీకరణను దాని యాజమాన్య విధానాన్ని స్పష్టంగా నిర్వచించాలి.<br><br>CMZ ముసాయిదా నోటిఫికేషన్‌లో "సుస్థిర అభివృద్ధి" "సుస్థిర కోస్తా ప్రాంత యాజమాన్యం" మరియు "పటిష్టమైన శాస్త్రీయ సూత్రాలు" మొ॥నవి స్పష్టంగా నిర్వచింపబడలేదు. | CMZ నోటిఫికేషన్ CRZ నోటిఫికేషన్‌లో గల మంచి విషయాలను అనుకరించలేదు కానీ మరొక వైపు CRZ క్రింది జరిగిన అతిక్రమణలన్నింటినీ న్యాయబద్ధమైనవిగా మారుస్తుంది.<br><br>"గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు" అనేది CMZ కి అమెండ్‌మెంట్‌గా చేర్చినప్పటికీ దాని నిర్వచనం ఎక్కడా ఇవ్వలేదు. | CMZ 2008 నోటిఫికేషన్ స్థానిక తీర ప్రాంత వాసులకు లాభకరమైనది కాదు. |

## ఫిషర్‌మెన్ ఫోరం యొక్క అభిప్రాయాలు

| రాష్ట్రం పేరు | అభిప్రాయాలు | | |
|---|---|---|---|
| | సలహాలు | CMZ లో సమస్య | సిఫార్సులు |
| నేషనల్ ఫిష్ వర్కర్స్ ఫోరమ్, కోలకత్తా (NFF) | కోస్తా ప్రాంత పర్యావరణ సంరక్షణ, అక్కడి స్థానిక ప్రజల హక్కుల గుర్తింపు, మొ॥నవి ఏ విధమైన కోస్తా జోను అభివృద్ధి ప్రణాళికలోనైనా ముఖ్య భాగంగా ఉండాలి.<br><br>కోస్తా యాజమాన్య ప్రణాళిక అనేది అక్కడి స్థానిక ప్రజలలో చర్చించిన తరువాతనే చేపట్టాలి.<br><br>క్రింద / అట్టడుగున ఉన్న ప్రజల భాగస్వామ్యంతో పై నున్న అధికారు నిర్ణయాలు తీసుకోవాలి కానీ పైనున్న ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుని క్రిందున్న వారిపై రుద్దకూడదు.<br><br>పార్లమెంటరీ కమిటీవారు తెలిపిన విధంగా చేపలు పట్టేవారితో చర్చించిన తరువాతనే నోటిఫికేషన్ ముసాయిదాలు కానీ, సంబంధిత విషయాలపై కానీ తీర్మానం తీసుకోవాలి. | CRZ లో జరిగిన అతిక్రమణలన్నింటినీ CMZ న్యాయబద్ధం చేస్తుంది.<br>స్థానిక ప్రజలకు తీరప్రాంత, సముద్రపు వనరులను అందుబాటులో లేకుండా చేస్తుంది మరియు కార్పొరేట్ విభాగాల, టూరిజం, రిఫైనరీ, మైనింగ్ వంటి ఇతర విభాగాల ఆర్థిక లబ్ధికి పనిచేస్తుంది.<br>మెరారి వంటి ఒక అధికారం గలిగిన కమిటీని ఈ సమావేశాల నిర్వహణకు నియమించాలి.<br>మరలా యం.ఎస్. స్వామినాథన్ గారి ఆధ్వర్యంలోనే కమిటీని నియమించటాన్ని NFF తిరస్కరిస్తుంది. కోస్తా జోనుపై మరొక నూతన ముసాయిదాను తేవలసిందిగా కోరుతుంది.<br><br>జూలై 2009 మొదటివారంలో NFF ప్రభుత్వం ఒక భారీ ధర్నాను నిర్వహిస్తూ MOEF ను కలువనుంది, 30.6.09 నాడు MOEF వారు చర్చకొరకు 2.7.09న 3 గం॥లకు అనుమతి ఇచ్చింది. ఈ రోజు జాతీయంగా చర్య తీసుకోవలసిన రోజుగా ప్రకటిస్తారు. | |

# కేంద్ర ప్రభుత్వము

| క్ర. సంఖ్య | మంత్రిత్వ శాఖ డిపార్ట్‌మెంట్ పేరు | అభిప్రాయాలు | | |
|---|---|---|---|---|
| | | సలహాలు | CMZ లో సమస్య | సిఫార్సులు |
| 1 | వ్యవసాయ శాఖ M/o Agriculture | పర్యావరణ పరంగా సున్నితమైన ప్రదేశాల పట్టికలో ఇసుక బీచ్‌లు, ఇసుక దిబ్బలు, కోస్తా ప్రాంతంలో మంచినీటి చెరువులు మొ॥ వాటిని తీసివేయాలి.<br>సెట్ బ్యాక్ లైను యొక్క నిర్వచనం చాలా అస్పష్టంగానూ తప్పుడు అర్థాలకు వీలు కలిగించేదిగానూ ఉంది. అంతే కాకుండా ఇది CMZ చట్టం చేసిన 2 సంవత్సరాలకు మాత్రమే నిర్ణయించబడుతుంది. మామూలుగా అయితే చట్టం చేసే ముందే దీనిని నిర్ణయించాలి.<br>ఈ నోటిఫికేషన్‌ని ప్రాంతీయ భాషలో కూడా అందించాలి | అనుబంధం VI (i) (c) లో "మారికల్చర్‌లో హచరీలు ఆక్వాకల్చర్ Coustal aquaculture Auuthority Act, 2005 ప్రకారం అని ఉండాలి. ఎందుకంటే సాంప్రదాయ పద్ధతిలో చేసే ఆక్వాకల్చర్ మాత్రమే కాదు ఈ అథారిటీ ద్వారా అనుమతి పొందింది. అంతేకాక CCA 2005 ప్రకారం ఆక్వాలక్చర్ CRZ ప్రాంతంలో అనుమతించబడింది. | |
| 2 | పట్టణ అభివృద్ధి శాఖ M/o Urban Development | సెట్‌బ్యాక్ లైన్‌కు పరిమాణాలను నిర్ణయించటంలో శీతోష్ణస్థితి మార్పు, భూగర్భ చలనాలు మరియు ప్రకృతి వైపరిత్యాలను దృష్టిలో పెట్టుకోవాలి.<br>మ్యాపింగ్ మొ॥ వాటి కొరకు సంస్థాగత నిర్వహణ పద్ధతులను స్థిరపరచాలి. | స్థానిక అవసరాలను, ఉన్న అమెండ్‌మెంట్లను దృష్టిలో పెట్టుకుని ESA ను విభాగించాలి / గుర్తించాలి.<br>నేషనల్ బోర్డులో అండమాన్ నికోబార్ యొక్క ఆదివాసుల ప్రతినిధి ఉండాలి. | |
| 3 | పట్టణ అభివృద్ధి శాఖ M/o Urban Development | సముద్రం కదలికలను దృష్టిలో పెట్టుకుని సెట్‌బ్యాక్ లైన్‌కు ప్రమాణాలను నిర్ణయించాలి.<br>ESA ని గుర్తించాలి.<br>CMZ ద్వారా ప్రతిపాదించిన నియమ నిబంధనలు బిజినెస్ రూల్స్ 1961 తో పాటు అంగీకారంలో ఉండాలి. పట్టణ మరియు గ్రామం ప్లానింగ్‌లో, స్థానిక మున్సిపల్ కార్పోరేషన్ల యొక్క అధికారంతో మరియు నీటిసరఫరా, డ్రైనేజీ వ్యవస్థలతో ఇంకా పారిశుద్ధ్యం మొ॥ అంశాలతో సమస్య తలెత్తకూడదు. | | |
| 4 | విమానయాన శాఖ M/o Civil Aviation | అనుబంధం -VI లో ఇవ్వబడిన CMZ III లో EMP (ఎన్విరాన్‌మెంట్ మానేజ్‌మెంట్ ప్లాన్) ద్వారా మంత్రిత్వశాఖ ద్వారా అనుమతి పొందే కార్యకలాపాలలో ప్రస్తుతం ఉన్న విమానాశ్రయాల హెలిపాడ్‌ల అభివృద్ధి లేదా CMZ I లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్‌ల అభివృద్ధి కూడా ఉండాలి. కారణం ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచటానికి రవాణా వ్యవస్థను మెరుగుపరచటానికి, అండమాన్ నికోబార్ దూరంలో ఉండే చిన్న ద్వీపాల అభివృద్ధికి ఇది అవసరం. | | |
| | CIDCO వారి అభిప్రాయాలు | స్థానిక అధీకృత డిపార్ట్‌మెంట్ / ప్రభుత్వం ICZMP ని తయారు చేసి కేంద్ర ప్రభుత్వ అనుమతి పొందటానికి ఒక నిర్దిష్ట సమయాన్ని కేటాయించాలి. జాతీయ కోస్తా జోను అథారిటీ మరియు రాష్ట్ర కోస్తా జోను అథారిటీ యొక్క బాధ్యతలు, విధులు నిర్వచింపబడాలి. | ఒకసారి సెట్ బ్యాక్ లైన్‌ను నిర్ణయించిన తరువాత స్థానిక అధికారం ద్వారా అనుమతి పొందిన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టవచ్చును. ICZMP నుండి అనుమతికి ఉన్న షరతును తీసివేయాలి. | |

Cont..

| క్ర. సంఖ్య | మంత్రిత్వ శాఖ డిపార్ట్‌మెంట్ పేరు | అభిప్రాయాలు | | |
|---|---|---|---|---|
| | | సలహాలు | CMZ లో సమస్య | సిఫార్సులు |
| 5 | M/o Commerce &Industry వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ (కామర్స్ అండ్ ఇండస్ట్రీ) | | | నో కమెంట్స్ |
| 6 | M/o Petroleum & Natural Gas (పెట్రోలియం మరియు నాచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ) | CRZ 1991 ప్రకారం పారదీప్ రిఫైనరీ ప్రాజెక్ట్ (PDRP) కి అవసరమైన ముడిచమురుని తీసుకుని వెళ్ళే పైపులు, శుద్ధి చేయబడిన చమురుని తెచ్చే పైపులు మొ॥ వాటిని ఉన్న ప్రణాళిక ప్రకారం నిర్మించాలి. ఇప్పటికే ఇటువంటి ప్రాజెక్టులలో పెట్టిన భారీ పెట్టుబడులను దృష్టిలో పెట్టుకుని, ఈ క్రొత్త నోటిఫికేషన్‌ను క్రొత్త ప్రాజెక్టులకు మాత్రమే వర్తించేలా చేయాలి. | సముద్రం నీరు మంచినీరు కలిసిన కయ్యలును CMZ III లోనే ఉంచి 100 మీటర్ల సెట్ బ్యాక్ లైను పెట్టాలి. ఇటువంటిదే PDRP లో IOCL యొక్క సంత్రా క్రీక్. ఇది 40 చ.కి.మీ. పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది. ఇంకా 100 మీటర్ల సెట్ బ్యాక్ లైన్‌ను కలిగి ఉంది. 1. (అక్టోబర్ 98 వాటర్ రిసోర్సెస్ డిపార్ట్‌మెంట్ ప్రకారం) 2. (ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ప్రకారం)<br>CRZ నోటిఫికేషన్‌ను అనుసరించి ఈ రిఫైనరీ యొక్క లే అవుట్‌ను 100 మీ॥ సెట్ బ్యాక్ లైన్‌తో నిర్ణయించారు. | |
| 7 | D/o Atomic Energy (ఎటామిక్ ఎనర్జీ) | CRZ 1991 నోటిఫికేషన్ ప్రకారం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎటామిక్ ఎనర్జీ వారి ప్రాజెక్టులు అనుమతించే కార్యకలాపాల పట్టికలో ఇవ్వబడ్డాయి. అలాగే బయట లభించని కొన్ని మైనాజైట్ (Monazite) వంటి ఖనిజాల వెలికితీత కూడా అనుమతించబడింది. దీనిని బట్టి CRZ లో ఉన్న ఇటువంటి అవకాశమే CMZ 2008లో కూడా ఉండాలి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎటామిక్ ఎనర్జీ వారి ప్రాజెక్టుల విషయంలో క్రింది మార్పులు చేయాలి :<br>"డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎటామిక్ ఎనర్జీ" కి చెందిన ప్రాజెక్టులను విస్తరింపచేయటం, ఆధునీకరణ చేయటం ఇంకా Placer minerals Monozite వంటి వాటిని వెలికి తీయటం CMZ ప్రాంతంలో అనుమతించబడతాయి. | | |
| 8 (ఎ) | D/o Space, National Remote Sensing Agency Hyderabad. స్పేస్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజన్సీ, హైదరాబాద్ | CRZ నోటిఫికేషన్ కేవలం ఫోర్‌లైన్ (తీరప్రాంతం)ను మాత్రమే కలిగి ఉండగా CMZ నోటిఫికేషన్ సముద్రంలోకి 12 నాటికల్ మైళ్ళను కలిగి ఉంది. ఇది ఈ ప్రాంతానికి ఒక వ్యవస్థగా వర్ణిస్తుంది. సుస్థిరమైన కోస్తా ప్రాంత అభివృద్ధి మరియు సంరక్షణకు అది మూలకారణం<br>ఇంటిగ్రేటెడ్ కోస్టల్ జోను మానేజ్‌మెంట్ (ICZMP) అనేది భూమి వినియోగం లేదా అభివృద్ధి ప్రణాళికగా అర్థం చేసుకోబడింది. ఇది కోస్తా తీరాన్ని రాబోయే కాలంలో రక్షించేదిగా ఉంది. సెట్‌బ్యాక్ లైన్ అనేది CMZ కి మరియు ICZMP లకు అతి ప్రధానమైనది మరియు ఇది HTL నుండి 500 మీటర్ల వరకు గల హద్దును తుడిచివేస్తుంది. ఈ సెట్ బ్యాక్ లైను గుర్తించటానికి ఇవ్వబడిన సమయాన్ని దీనిలో సూచించలేదు. | సెట్‌బ్యాక్ లైన్ అనేది ఇవ్వబడిన నిర్వచనం ప్రకారం కోస్తా ప్రాంతం యొక్క దుర్బలత్వాని చూపించే, స్థానిక పరిస్థితులపై మరియు సహజ ప్రక్రియలపై ఇంకా అలల, ఆటుపోటుల ప్రభావం పై, కాలం పై కూడా ఆధారపడి ఉన్న రేఖ. ఇటువంటి ఒక సరిహద్దు రేఖను నిర్ణయించటానికి ఆ ప్రాంత చరిత్రకు సంబంధించిన సమాచారం ఇంకా రిమోట్ సెన్సింగ్, GIS వంటి టెక్నాలజీలు అవసరం.<br>ఈ నోటిఫికేషన్‌లో ICZM లో కోస్తా ప్రాంత ప్రజలను మరియు రోడ్లు, ఇళ్ళ వంటి మౌలిక సదుపాయాలను సంరక్షించడానికి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. దీని వల్ల కోస్తా | |

**Cont..**

| క్ర. సంఖ్య | మంత్రిత్వ శాఖ డిపార్ట్‌మెంట్ పేరు | సలహాలు | అభిప్రాయాలు CMZ లో సమస్య | సిఫార్సులు |
|---|---|---|---|---|
| 8 (బి) | D/o. Space, Space Applications Centre, Ahmedabad D/o. స్పేస్, స్పేస్ అప్లికేషన్స్ సెంటర్, అహ్మదాబాదు . | Sr. No. (Vi) : కోస్తా ప్రాంత మంచినీటి భాగాలు అయిన కయ్యలు, చెరువులు మొ॥ కయ్యలు మంచినీటి భాగాలు కాదు, కాబట్టి వీటిని కోస్తా ప్రాంతం మంచినీటి వనరులూ వ్రాసే బదులు ఆటుపోట్లకు ప్రభావితమయ్యే దేశీయ జలాలు అనగా నదీ ముఖ ద్వారాలు, సరస్సులు, లాగూన్లు, కయ్యలు (యం.ఎస్. స్వామినాథన్ కమిటీ రిపోర్ట్‌లో అనుబంధం II చూడండి). కయ్యలు, లాగూన్లు వంటివి భారత తీర ప్రాంతంలో పూర్తిగా అలల / ఆటుపోట్ల చేత ప్రభావితమయ్యేవి. గుజరాత్ ప్రాంతంలో మడ అడవులున్న కయ్యలు పూర్తిగా ఈ ప్రభావం క్రింద ఉన్నవి. | ప్రాంత వనరుల సంరక్షణ మరియు అభివృద్ధి సాధ్యం అవుతుంది. | |
| 9 | M/o Earth Sciences (INCOIS) మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్, సైన్సెస్ | ICZM నిర్వచనం కోస్తా ప్రాంతం మరియు ఆవరణ వ్యవస్థల వనరుల భద్రత మరియు సంరక్షణ భాగాలుగా ఉండాలి.<br>బాక్ వాటర్ ఐలాండ్‌లను CMZ IV (b) గా వర్గీకరించటంలో న్యాయం లేదు ఈ దీవులను అండమాన్ నికోబార్ మరియు లక్ష దీవులతో పోల్చలేము.<br>ఈ సలహాను ఇవ్వటానికి ముఖ్య కారణం దీనికి సంబంధించి ఎత్తు, నేల పరిస్థితులు, సముద్ర మట్టంలో మార్పులు, సముద్ర తీరం మార్పు చెందటం, స్థానభ్రంశం చెందటం మొ॥ విషయాల పై సమాచారం లేకపోవటం. | సెట్ బ్యాక్ లైన్‌ను నిర్ణయించటం : ఈ సెట్ బ్యాక్ లైన్‌ని కెడస్టల్ మాప్‌లో గుర్తించవలసి ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి ఇది పెద్ద పని. తక్కువ స్కేలులో మాప్‌లను తయారు చేసి (ఉదా : 1:25,000) దీని గుర్తించటం తేలిక.<br>కెడస్ట్రల్ మాప్‌లను తయారు చేసి బాధ్యతను స్థానిక సంస్థలకు, రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించటం మంచిది. | |
| 10 | Ministry of Shipping, Road Transport & Highways and Major Port Authorities | నేషనల్ బోర్డ్ ఫర్ సస్టెయినబల్ కోస్టల్ జోన్ మానేజ్‌మెంట్ (NBSCZM) లో ఈ డిపార్ట్‌మెంట్‌కి ప్రాతినిధ్యం కల్పించాలి.<br>ఇదే ప్రాతిపదిక విమానాశ్రయాలకు, ఇంకా షిప్ బిల్డింగ్ యార్డుల విస్తరణ మరియు అభివృద్ధికి, పోర్టుల అభివృద్ధికి వర్తిస్తుంది.<br>SEZ గా గుర్తించిన ప్రాంతంలో రాబోయే పరిశ్రమలను ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ కోసం CMZ నోటిఫికేషన్‌లో కలపాలి.<br>CMZ 2008లో కోస్తాజోనుగా నిర్వచింపబడిన అంటే తీరు నుండి 12 నాటికల్ మైళ్ళు (టెరిటోరియల్ వాటర్ లిమిట్) అనేదాని పై లోతైన అవగాహన లేక నిర్వచనం అవసరం.<br>KPT క్రిందగల చాలా మట్టుకు భూభాగం సముద్రం అలలు మరియు ఆటుపోటులకు గురయినటువంటిది. మరియు పూర్తిగా మడ అడవులు, బురదలో నిండిన ప్రదేశాలు కలది.<br>CMZ ప్రాంతానికి ICZMP ని తయారు చేస్తున్నప్పుడు భవిష్యత్తులో రాబోయే పోర్టు ప్రాజెక్టులను EIA మరియు EMP ల ద్వారా పరిగణించవలసి ఉంటుంది.<br>పేరా 6 (iii) లో గల CMZ II ని క్రింది విధంగా ఇవ్వాలి:<br>"ఆర్థికంగా ప్రాముఖ్యమైన పోర్టులు, హర్బర్లు నిమిత్తం నౌకాయాన మంత్రిత్వశాఖ, నౌకాయాన డిపార్ట్‌మెంట్ మరియు రోడ్లు, రవాణా శాఖ ఒక ICZMP ని తయారు | CMZ 2008 ప్రకారం భారీ పోర్టులను ICZMP తయారు నిమిత్తం ప్రత్యేకంగా పరిగణించాలి. పోర్టు నిమిత్తం సెట్ బ్యాక్ లైన్‌కి భూమి వైపు, సముద్రం వైపు జరిగే అభివృద్ధి కార్యక్రమాలు ICZMP ద్వారా నియంత్రించబడి ఇంకా, ICZMP లో భాగంగా ఉండి ఒకసారి CMZ క్లియరెన్స్ పొందిన ఈ ప్రాజెక్టులు విడిగా మరలా క్లియరెన్స్ పొందవలసిన అవసరం లేదు.<br>నాచురల్ గ్యాస్ (సహజ వాయువు)కు సంబంధించి క్రింది విధంగా ఇవ్వబడాలి.<br>"పెట్రోలియం, లేదా రసాయనాలు లేదా లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్‌కి పైపు లైన్లు, పెట్రోలియం లేదా రసాయనాలు లేదా లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్ నిలువకు నిలువచేసే సదుపాయాలు మరియు రీ గాసిఫికేషన్ సదుపాయలు"<br>ప్రస్తుతం ఉన్న పోర్టులలో అభివృద్ధి పనులు రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత కోస్టల్ జోన్ మానేజ్‌మెంట్ అథారిటీ నుండి అనుమతితో జరుగవచ్చు. | |

Cont..

| క్ర. సంఖ్య | మంత్రిత్వ శాఖ డిపార్ట్‌మెంట్ పేరు | అభిప్రాయాలు | | సిఫార్సులు |
|---|---|---|---|---|
| | | సలహాలు | CMZ లో సమస్య | |
| | | చేసి MOEF కి సమర్పిస్తుంది. ఈ ప్రణాళిక కేంద్ర ప్రభుత్వం ద్వారా నియమించబడిన ఒక కమిటీ క్లియర్ చేస్తుంది.<br>అనుబంధం VI (iii) లో (x) ని క్రింది విధంగా మార్చు చేయాలి.<br>"నోటిఫికేషన్ ప్రకారం గ్రీన్‌ఫీల్డ్‌లోని పోర్టులు, హార్బర్ల నిర్మాణం CMZ III లో వస్తుంది. ఏదైనా కొత్త పోర్టు ఏర్పాటుకు సరిహద్దులను ఇండియన్ పోర్ట్స్ ఏక్ట్ మరియు మేజర్ పోర్ట్ ట్రస్ట్ ప్రకారం కేంద్ర లేక రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది. కానీ ఈ నోటిపై చేయటం MoEF నుండి క్లియరెన్స్ పొందాకా లేదా అన్న విషయం స్పష్టంగా లేదు. | CMZ నోటిఫికేషన్‌లో పోర్టుల కొరకు ఒక ప్రత్యేక జోన్‌ని నియమించి దానిలో అనుమతించదగ్గ మరియు అనుమతించదగని కార్యకలాపాలను గుర్తిస్తే బావుంటుంది. ఇది దేశంలో అన్ని భారీ మరియు చిన్న పోర్టులకు మార్గదర్శక సూత్రాలుగా ఉంటుంది.<br>నోటిఫికేషన్‌లో అనుబంధం V లో (IV) వ విషయంలో CMZ II ప్రాంతానికి ICZMP ని తయారుచేసే విషయంలో "ప్రస్తుతం ఉన్న అధీకృత భవనం లేదా రోడ్డు నుండి సముద్రం వైపుకు ఎటువంటి నిర్మాణం చేపట్టకూడదు" అని చెప్తుంది. దీని వల్ల పోర్టుల నిర్మాణం ఇంకా వాటి అభివృద్ధి కుంటుపడుతుంది. | |
| 11 | M/o Textiles<br>టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ | | | నో కమెంట్స్ |
| 12 | M/o Panchayati Raj<br>పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ | చోడన్ గ్రామ పంచాయితీ, తెస్వాడి, గోవా వారి తీర్మానం ప్రకారం CRZ బదులు CMZ ని తేవటం ద్వారా అక్కడ చేపలు పట్టినివసించే వారు సముద్రంలోకి వెళ్ళే వీలును కోల్పోతారు, కారణం CMZ ద్వారా ఇక్కడ అనేక నిర్మాణాలు జరుగవచ్చు, అంతే కాక సామాన్య ప్రజలు బీచ్‌లకు వెళ్ళే అవకాశం కూడా కోల్పోతారు. కాబట్టి CMZ ని ప్రతిపాదిస్తూ CRZ ని తీసివేయటం పై సంపూర్ణ తిరస్కారాన్ని చూపిస్తున్నారు. | ఈ గ్రామసభ ప్రతినిధులు CMZ కి అంగీకారం తెలుపటం లేదు. కానీ దీన్ని నిర్మూలించి CRZ 1991 ఇంకా ప్రయోజనకరంగా ఉండేలా పటిష్ఠపరచి అమలు చేయాలి. | |
| 13 | M/o Defence<br>డిఫెన్స్ మినిస్ట్రీ | నిపుణుల పేర్లలో కేంద్రప్రభుత్వ – చీఫ్ హైడ్రోగ్రాఫర్, నేషనల్ హైడ్రోగ్రఫీ ఆఫీస్ (NHO) అధినేత పేరు కూడా చేర్చబడాలి. | అనుబంధం V లో ఇవ్వబడిన CMZ II ప్రాంతానికి ICZMP తయారు చేయటంలో కీలక ప్రాంతాలను, ఉదా॥ పోర్టులు, హార్బర్లు డిఫెన్స్ స్థలాలు మొ॥ ప్రాంతాల భద్రతకు అవసరమైన అంశాలను / సదుపాయాలను చేర్చాలి. | |
| 14 | M/o Mines<br>గనుల మంత్రిత్వశాఖ | | | నో కమెంట్స్ |
| 15 | ప్లానింగ్ కమీషన్ (ప్రణాళిక సంఘము) | ఎన్విరాన్‌మెంట్ పొటెక్షన్ యాక్టు క్రింది ఒక అథారిటీని నియమించటం చట్టపరమైన అమలుకు సహాయపడటమేకాక, చిత్తడి నేలల సంరక్షణకు ఆర్థిక సహకారాన్ని కూడా కలిగిస్తుంది.<br>అనుబంధం III లో CMZ II క్రింద ఇవ్వబడిన ప్రత్యేక ప్రాంతాలలో హోటళ్ళు, నివాసాలు కోస్తా ప్రాంతం దగ్గరలో లేవు. అలాగే అనుబంధం VI CMZ III ప్రాంతంలో అనుమతించబడే కార్యకలాపాలలో కూడా ఇవి లేవు. దీనికి కారణాలు సవివరంగా తెలియచేయాలి. | సెట్ బ్యాక్ లైన్‌కి మరియు నీటి భాగాలు / వనరులకి (బాక్ వాటర్స్‌తో సహా) మధ్య డిమార్కేషన్ స్పష్టంగా లేదు. ఇంకా సరస్సులో బోటింగ్‌ని అనుమతి నివ్వటం అన్న అంశంపై పునరాలోచన అవసరం. టూరిజంలో భాగంగా బోటింగ్‌ని రాష్ట్ర లేక కేంద్ర పాలిత ప్రాంత కోస్తా జోను మానేజ్‌మెంట్ అథారిటీ వారి అనుమతిలో తీసుకోవచ్చును. | |

Cont..

| క్ర. సంఖ్య | మంత్రిత్వ శాఖ డిపార్ట్‌మెంట్ పేరు | అభిప్రాయాలు | | |
|---|---|---|---|---|
| | | సలహాలు | CMZ లో సమస్య | సిఫార్సులు |
| 16 | Office of the Salt Commissioner, Govt. of India, Jaipur (ఆఫీస్ ఆఫ్ ద సాల్ట్ కమీషనర్, భారత ప్రభుత్వం, జైపూర్) | నేషనల్ కోస్టల్ జోను మానేజ్‌మెంట్ అథారిటీలో ఒక సభ్యునిగా "సాల్ట్ కమీషనర్ - భారత కేంద్ర ప్రభుత్వానికి" ని కూడా చేర్చాలి. | | |
| 17 | అండమాన్ నికోబార్ కేంద్రపాలిత ప్రాంతాలు | అనుబంధం 1 లో సెట్‌బ్యాక్ లైన్ క్రింద CMZ IV ని కూడా చేర్చాలి, లేని పక్షంలో ICZMP లో అస్సలు ముఖ్య ఉద్దేశ్యం పై దృష్టిని కోల్పోవటం జరుగుతుంది. అండమాన్ నికోబర్ దీవుల ప్రాంతం ప్రకృతి మరియు మానవ కార్యకలాపాల వల్ల జరిగే వైపరిత్యాలను అతీతం కాదు. వీటి నుండి రక్షణ అనేది ఈ CMZ నోటిఫికేషన్ ఉద్దేశ్యం కాబట్టి ఇది తప్పనిసరి.<br><br>CMZ IV ప్రాంతం పూర్తిగా ICZMP ప్రకారం నిర్వహించబడుతుంది. కాబట్టి, CMZ IV ప్రాంతం కొరకు ప్రత్యేక మార్గదర్శక సూత్రాలను ఈ నోటిఫికేషన్‌లో చేర్చాలి.<br><br>CMZలో అతిక్రమణలు గుర్తించి వాటిపై చర్య తీసుకునేందుకు (కోర్టులో దావా వేసేందుకు) ఒక అథారిటీ అనేది లేదు. దీని కొరకు నోటిఫికేషన్‌లో సదుపాయం కల్పించాలి. | | |
| 18 | లక్షదీవులు కేంద్రపాలిత ప్రాంత అడ్మినిస్ట్రేషన్ | | | అంగీకరిస్తుంది. |
| 19 | పాండిచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతం | | CRZ 1991 నోటిఫికేషన్‌ను ఏ మార్పులు, చేర్పులు లేకుండా అమలు చేయాలి. | వ్యతిరేకిస్తున్నారు. |
| 20 | డామన్, దయ్యు కేంద్రపాలిత ప్రాంత అధికారులు | | | |

# అనుబంధం - 4

**కోస్టల్ మేనేజ్‌మెంట్ జోన్ (CMZ) నోటిఫికేషన్‌కు తుది రూపునిచ్చేందుకు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ తొలి సమావేశం ప్రొఫెసర్ ఎం.ఎస్.స్వామినాథన్ అధ్యక్షతన 27 జూన్ 2009వ తేదీన రూమ్ నెంబర్.402, 4వ అంతస్థు, పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ, పర్యావరణ భవన్, సిజిఓ కాంప్లెక్స్, లోధి రోడ్, న్యూ ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.**

1. కోస్టల్ మేనేజ్‌మెంట్ జోన్ (సిఎంజెడ్) నోటిఫికేషన్‌కు తుది రూపునిచ్చేందుకు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ తొలి సమావేశం పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ లో ప్రొఫెసర్ ఎం.ఎస్.స్వామినాథన్ అధ్యక్షతన 27.06.2009వ తేదీన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వారి జాబితాను అనుబంధంలో ఇవ్వటం జరిగింది.

2. అధ్యక్షుడు నిపుణులయిన సభ్యులను ఆహ్వానించిన తర్వాత పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ పేర్కొన్న రెండు నిబంధనలను ప్రస్తావించారు. అవి :
   అ) చేసిన కామెంట్‌ల విశ్లేషణ ఆ) విధానపరమైన, చట్ట సంబంధమైన ఫ్రేమ్‌వర్క్

3. ఏ నోటిఫికేషన్‌లో అయినా ఉండవలసిన నియమాల గురించి అధ్యక్షుడు తన ప్రారంభోపన్యాసంలో వివరించారు.
   అ) జాలర్లు, ఇతర తీర ప్రాంత ప్రజల జీవనోపాధి భద్రతలను పరిరక్షించటం, వాటిని బలోపేతం చేయటం
   ఆ) బయోషీల్డ్స్, జీవవైవిధ్య పరిరక్షణల ద్వారా తీర ప్రాంతాల జీవావరణ భద్రతను బలోపేతం చేయటం
   ఇ) రామ్‌సార్, ఆలివ్‌రిడ్లీ గుడ్లు పెట్టే స్థలాలతో సహా ఇతర సాంస్కృతిక, ప్రకృతిసిద్ధమైన వారసత్వ సంపదగా నిలిచే ప్రాంతాల సంరక్షణ
   ఈ) గ్లోబల్ వార్మింగ్ కారణంగా సముద్ర మట్టం పెరిగటం వలన తలెత్తే ప్రమాదాలను, తరచూ తీవ్రంగా వచ్చే తుపానులు, సునామీలను తట్టుకొనే సామర్థ్యాన్ని తీర ప్రాంత కమ్యూనిటీలలో పెంపొందించటం

4. తదనంతరం అధ్యక్షుడు కమిటీని ఉద్దేశించి ప్రసంగించ వలసిందిగా పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖ గౌరవనీయ మంత్రివర్యులు శ్రీ జైరాం రమేష్‌ను కోరారు. కమిటీ సభ్యులను మంత్రివర్యులు ఆహ్వానించిన పిమ్మట అధ్యక్షుల వారు సూచించిన విధంగా జాలర్లు, తీర ప్రాంతంలో నివసించే ఇతర కమ్యూనిటీల సంక్షేమానికి కొత్తగా రూపొందించే తీర ప్రాంత నియంత్రణ, నిర్వహణ విధానాలు బలమైన పునాదులను వేయాలని అన్నారు. క్లుప్తంగా ప్రసంగించిన తర్వాత మంత్రి కమిటీ సభ్యులకు కృతజ్ఞతలను తెలియజేసి పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ విజయ్ శర్మతో పాటు సమావేశం నుంచి నిష్క్రమించారు.

5. అదనపు సంచాలకుడు డాక్టర్ ఎ.సెంథిల్ వేల్‌ను ప్రసంగించవలసిందిగా అధ్యక్షుడు కోరారు. తీర ప్రాంత నియంత్రణ (CRZ) నోటిఫికేషన్, CMZ నోటిఫికేషన్‌లకు సంబంధించిన అంశాలను డాక్టర్ సెంథిల్ వేల్ వివరించారు. CMZ నోటిఫికేషన్ ముసాయిదాకు సంబంధించి అందిన సలహాలు, అభ్యంతరాలను గురించి కూడా ఆయన వివరించారు. నేషనల్ ఫిష్‌వర్కర్స్ ఫోరం నుంచి 27.06.2009న అందిన సూచనలు, లేఖలను; కేరళ ప్రభుత్వ మినిస్టర్ ఫర్ ఫిషరీస్ అండ్ రిజిస్ట్రేషన్ 9.6.2009వ తేదీన వ్రాసిన లేఖను; గోవా ముఖ్యమంత్రి 10.6.2009వ తేదీన వ్రాసిన లేఖ కాపీలను కమిటీ సభ్యులకు పంపిణీ చేశారు. అండమాన్, నికోబార్, లక్షద్వీప్ ద్వీపాల యాజమాన్య నిర్వహణకు సంబంధించిన ముసాయిదా ప్రతులను సమావేశంలో పాల్గొన్న సభ్యులకు అందజేశారు.

6. సమావేశంలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న పర్యావరణ విద్యా కేంద్రం (CEE) సంచాలకులు శ్రీ కార్తికేయ వి. సారాభాయ్ కామెంట్లను తెలియజేయవలసిందిగా అధ్యక్షుడు కోరారు. ముసాయిదా సిఎంజెడ్ 2008 నోటిఫికేషన్‌కు సంబంధించి స్థానిక కమ్యూనిటీలను సంప్రదించి పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖకు నివేదిక అందించే బాధ్యతను పర్యావరణ విద్యా కేంద్రానికి ఇవ్వటం జరిగింది. సిఎంజెడ్ నోటిఫికేషన్, 2008 కి సంబంధించి స్థానిక ప్రజలు పేర్కొన్న ప్రధాన అంశాలను శ్రీ సారాభాయ్ కమిటీ ముందు ఉంచారు. వివిధ సూచనలు, అభ్యంతరాల గురించి శ్రీ సారాభాయ్ వివరించారు. వీటిలో ముఖ్యమైన కామెంట్లు ఈ విధంగా ఉన్నాయి :
   అ) కోస్టల్ రెగ్యులేషన్ జోన్‌ను కొనసాగించటంతో పాటు మెరుగుపరిచే అంశాలను జత చేయాలి. సెట్‌బ్యాక్ లైన్, జీవావరణ పరంగా సున్నితమైన ప్రాంతాలు, ఇంటిగ్రేటెడ్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్, యాజమాన్య నిర్వహణ విధానాలకు సంబంధించిన స్పష్టతను తీసుకురావాలి.
   ఆ) తీర ప్రాంతాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే ఉన్న CRZ నోటిఫికేషన్, 1991లో ఎంతో అవకాశం ఉంది. కొన్ని మార్పులను చేయటంతో పాటు సమర్థవంతంగా ఈ నోటిఫికేషన్‌ను

అమలు చేయాలి. నియమాల ఉల్లంఘన జరిగినప్పుడు తగిన శిక్షలను వేయాలి.

ఇ) CMZ నోటిఫికేషన్, 2008 ఫ్రేమ్‌వర్క్‌కు సంబంధించిన అన్ని ప్రక్రియలలో స్థానిక కమ్యూనిటీలకు చెందిన వేర్వేరు భాగస్వామ్య బృందాల ప్రతినిధులను భాగం చేయాలి.

ఈ) CMZ నోటిఫికేషన్, 2008 పరిచయం చేసే కొత్త యాజమాన్య విధానాలను సబ్జెక్టివ్ ఇంటర్‌ప్రెటేషన్ చేయటం ద్వారా కార్పొరేట్ కార్యక్రమాలకు చట్టబద్ధత లభించే అవకాశం, వాటిని ప్రోత్సహించే అవకాశం ఉంది.

ఎ) CMZ నోటిఫికేషన్, 2008 వలన ప్రత్యేక ఆర్థిక మండళ్ల (SEZ) ఏర్పాటుకు ప్రోత్సాహం లభించవచ్చు. దీనితో స్థానిక సమాజాల ప్రాథమిక హక్కులను పక్కన పెట్టి, తీర ప్రాంతాలు, వనరులను పారిశ్రామిక రంగానికి అప్పగించే అవకాశం ఉంది.

ఏ) CMZ నోటిఫికేషన్, 2008లో యాజమాన్య నిర్వహణ పద్ధతులు, నిర్మాణంకు సంబంధించి స్థానిక సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాల పాత్రలను స్పష్టంగా పేర్కొనలేదు. స్థానిక పర్యావరణం, సెటిల్‌మెంట్ ప్రాంతాలకు సంబంధించిన కార్యక్రమాల ప్రణాళికలను రూపొందించుకొనేందుకు స్థానిక సమాజాల ప్రతినిధులు (పంచాయతీ సభ్యులు) పాల్గొనే అవకాశాలకు ప్రతిపాదిత సమీకృత తీర ప్రాంత యాజమాన్య నిర్వహణ ప్రణాళికా ప్రక్రియలో కత్తెర పడినట్లు కనిపిస్తోంది.

ఐ) CRZ 1991 నోటిఫికేషన్‌లో చేసిన అనేక సవరణలు, వాటి ప్రభావాల వలన వాస్తవ లక్ష్యాలు నీరుగారి పోయాయి, CMZ నోటిఫికేషన్ 2008 లో సవరణల వల్ల ప్రధానంగా జాలర్లపై వీటి ప్రభావం అననుకూలంగానే ఉంటుందనే అభిప్రాయం నెలకొని ఉంది.

ఒ) సాంప్రదాయ మత్స్యకారుల ప్రాథమిక హక్కులను, తీర ప్రాంత జీవావరణాన్ని సంరక్షించేలా తీర ప్రాంత యాజమాన్య నిర్వహణకు సంబంధించిన ఒక చట్టం అవసరం ఉంది. తీర ప్రాంత విధానాలపై ప్రజలు ఎన్నుకొన్న శాసన సభ్యులు చర్చించి ఇలాంటి ఒక చట్టం వచ్చేలా చేయాలి. సమగ్రమైన శాసనం చేసేలోగా CRZ నోటిఫికేషన్, 1991 ని ఎటువంటి సవరణలు లేకుండా సమర్థవంతంగా అమలు చేయాలి. ఉల్లంఘించిన వారిని శిక్షించాలి.

ఓ) కొత్తగా రూపొందించే తీర ప్రాంత యాజమాన్య నిర్వహణ నోటిఫికేషన్ లో విద్య, సామాజిక సమీకరణ, నియంత్రణ, కమ్యూనిటీ భాగస్వామ్యం తదితరాంశాలను కూడా చేర్చాలి.

7. 500 మీటర్ల నియంత్రణా పరిధిని సూచించినందు వలన మత్స్యకారులు సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 1991 పట్ల సానుకూలంగా ఉన్నారని శ్రీ సారాభాయ్ వెల్లడించారు. వాళ్లు 500 మీటర్లను నేరుగా చూడగలగటం వలన తగు చర్యలు తీసుకోగలుగుతారని ఆయన పేర్కొన్నారు. ఈ నివేదికను పబ్లిక్ డొమైన్‌లో ఉంచేందుకు అనుమతి ఇవ్వాలని ఆయన పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖను కోరారు.

8. విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణం మరియు అడవులకు సంబంధించి ఏర్పాటయిన పార్లమెంటరీ కమిటీ చేసిన సూచనలను కూడా కమిటీ పరిశీలించింది. వాటి లోని ముఖ్యాంశాలు :

అ) విధాన నిర్ణయాలలో ప్రజా భాగస్వామ్యాన్ని పెంచాలి.

ఆ) దేశంలోని మొత్తం తీర ప్రాంతానికి ఒకే విధమయిన యాజమాన్య నిర్వహణ ప్రణాళిక వలన ప్రయోజనం ఉండదు. ఆయా ప్రాంత ప్రజలు, సంస్కృతిని దృష్టిలో ఉంచుకొని, వేర్వేరు రాష్ట్రాలకు ప్రత్యేకంగా దీనిని రూపొందించాలి. ICZM ప్రణాళికల తయారీలో రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం కూడా తప్పనిసరిగా ఉండేలా చేయాలి.

ఇ) నేషనల్ బోర్డ్ ఫర్ సస్టయినబుల్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ లో స్వచ్ఛంద సంస్థలు, మత్స్యకారులకు స్థానం కల్పించాలి.

ఈ) పాలసీలలో పేదలు, తీర ప్రాంత కమ్యూనిటీలకు చెందిన బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు ప్రతిఫలించేలా చూడాలి.

ఉ) మత్స్యకారులు, తీర ప్రాంత కమ్యూనిటీలు, ఇతర భాగస్వాముల మధ్య రేకెత్తే వివాదాంశాలను పరిష్కరించకుండా CMZ నోటిఫికేషన్‌ను అమలు చేసేందుకు తొందరపడకూడదు.

ఊ) తీరప్రాంత కమ్యూనిటీల భాగస్వామ్యంతో నిర్ణయాధికారంలో వారి పాత్రను పెంచి, తగిన యంత్రాంగం, పాలన, చట్ట సంబంధమైన ఏర్పాట్లు జరిగేవరకు CMZ నోటిఫికేషన్‌ను నిలిపి ఉంచాలి.

9. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ డైరెక్టర్ సునీతా నారాయణ్ CMZ నోటిఫికేషన్ అమలు గురించి మాట్లాడుతూ మొత్తం మున్సిపాలిటీ ప్రాంతాలను నియంత్రించటం మంత్రిత్వ శాఖకు కష్టమని అన్నారు. 500 మీటర్ల CRZ నోటిఫికేషన్‌ను కీలకాంశాలకు సంబంధించిన కొన్ని సవరణలతో కొనసాగించటం

మంచిదని సూచించారు.

10. సముద్ర జలాలను కూడా నియంత్రణల పరిధి లోకి చేర్చటం పట్ల మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ కార్యదర్శి డాక్టర్ శైలేష్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. తీర ప్రాంత పర్యావరణంపై ఆక్వాటిక్ డైనమిక్స్ ఎంతో ప్రభావం చూపుతాయని ఆయన పేర్కొన్నారు.

11. CRZ నోటిఫికేషన్‌ను తీర ప్రాంత ప్రజలు అర్థం చేసుకొన్నారని, CRZ నోటిఫికేషన్‌లో మార్పులు చేస్తే చాలునని అదనపు కార్యదర్శి శ్రీజె.ఎం. మౌస్కర్ అన్నారు. ఇప్పటికే ప్రయోగ దశలో ఉన్న అంశాలకు సంబంధించి కొత్త భావనలను ప్రవేశపెట్టటం కంటే ఇదే మేలని మౌస్కర్ పేర్కొన్నారు.

12. CRZ నోటిఫికేషన్ ఉల్లంఘనలను క్రమబద్ధీకరించేందుకు CMZ నోటిఫికేషన్ ఉపయోగపడుతుందని మత్స్యకారులు భావిస్తున్నారని MSSRFకు చెందిన తీర ప్రాంత వ్యవస్థల పరిశోధనా విభాగ సంచాలకుడు డాక్టర్ వి. సెల్వం పేర్కొన్నారు. తీర ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాల వలన మత్స్యకారులు తమ నివాసాలను వల్నరబిలిటీ లైన్‌కు బయటకు మార్చుకోవలసి వస్తుందని ఆయన అన్నారు.

13. విస్తృతమైన చర్చల అనంతరం ఈ క్రింది ముఖ్యమైన అంశాలకు సంబంధించి కమిటీ నిర్ణయం తీసుకొంది :

అ) స్థానిక కమ్యూనిటీలు CMZ నోటిఫికేషన్‌ను సరిగా అర్థం చేసుకోలేకపోయారు. దాని లోని శాస్త్రీయ పదజాలం అస్పష్టంగా ఉండటం వలన దుర్వినియోగం జరిగేందుకు అవకాశం ఉంది.

ఆ) CMZనోటిఫికేషన్ ప్రధానంగా వల్నరబిలిటీ లైన్‌కు సంబంధించినది. ఆటుపోట్లు, అలలు, ప్రకృతి సహజ కారణాలు, వాతావరణ మార్పుల వల్ల సముద్ర మట్టంలో పెరుగుదల, క్షితిజ సమాంతరంగా తీరరేఖలో వచ్చే మార్పులను ఇది ముఖ్యంగా పరిగణన లోకి తీసుకొంటుంది. భూమి మీద వల్నరబిలిటీ లైన్‌ను గుర్తించేవరకు CMZ నోటిఫికేషన్‌ను స్థానిక కమ్యూనిటీలు కానీ, ఇతర భాగస్వాములు కానీ పాటించటం సాధ్యం కాదు. ఈ గీతను స్పష్టంగా పేర్కొనేలోగా ఉల్లంఘనలు ఎక్కువై, అభివృద్ధి కార్యకలాపాలు ముమ్మరం అయ్యే అవకాశం ఉంది.

ఇ) తీర ప్రాంత యాజమాన్య నిర్వహణకు సంబంధించి సముద్రం వైపు టెరిటోరియల్ లిమిట్ వరకు ఉన్న నీటి ప్రాంతాన్ని, ఆటోపోట్ల ప్రభావానికి గురయ్యే జలాశయాలను కూడ చేర్చాలి. జీవావరణ పరంగా సున్నితమైన ప్రాంతాల పరిరక్షణకు భూమి వైపు ఉన్న ప్రాంతాలలో నియంత్రణల తరహాలోనే, సముద్రం వైపు ప్రాంతాలలో కూడా నియంత్రణ ఉండాలి.

ఈ) ఇటీవల ఐలా తుపానులో తీవ్రంగా దెబ్బతిని, సముద్ర మట్టం పెరుగుదల ప్రభావానికి లోనవుతున్న, జీవావరణ పరంగా సున్నితమైన సుందర్‌బన్‌లకు ప్రత్యేక స్థానం కల్పించాలి. సుందర్‌బన్‌లలో నివసిస్తున్న స్థానిక ప్రజలకు ఆస్థులను కోల్పోవటంతో పాటు ప్రాణ నష్టం కూడా సంభవించింది.

ఉ) చిల్కా, పులికాట్, పిచవరం, గల్ఫ్ ఆఫ్ మన్నార్, వెంబనాడ్, కొరింగ, గల్ఫ్ ఆఫ్ కచ్ వంటి జీవావరణ పరంగా సున్నితమైన ప్రాంతాల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఈ ప్రాంతాల సంరక్షణకు అనువైన ప్రణాళికలను రూపొందించేందుకు వీలు కల్పించే విధంగా ఈ ప్రాంతాలను క్రిటికల్లీ వల్నరబుల్ కోస్టల్ ఏరియాస్‌గా ప్రకటించవలసిన అవసరం ఉందని కమిటీ అంగీకరించింది.

ఊ) జీవావరణ పరంగా సున్నితమైన ప్రాంతాల నిర్వహణ, వీటి సరిహద్దులను నిర్ణయించటానికి మంత్రిత్వ శాఖ సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్‌కు (CED) అప్పగించిన బాధ్యతలు, కార్యక్రమాల గురించి కమిటీ చర్చించింది. ఇందుకు సంబంధించిన నివేదికను సాధ్యమైనంత వెంటనే సమర్పించవలసిందిగా CED ని కమిటీ కోరింది.

ఎ) తీర ప్రాంతాలు, ముఖ్యంగా బీచ్‌లలో క్షయం ఎక్కువగా చోటు చేసుకొని తీరరేఖ మారిపోతోంది. సహజ పరిస్థితులు లేదా పోర్టులు, హార్బర్ల నిర్మాణం వంటి మానవ కార్యకలాపాలు ఇందుకు కారణం అవుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రానున్న సంవత్సరాలలో తీరం వెంబడి పోర్టులు, హార్బర్లను నిర్మించే ప్రతిపాదనలున్నట్లు తెలుస్తోంది. తగిన శాస్త్రీయ అధ్యయనాలతో సంబంధం లేకుండా ఈ నిర్మాణాలను చేపడితే తీరప్రాంతంపై ప్రతికూల ప్రభావాలు పడతాయి. వేర్వేరు ప్రాజెక్టులన్నిటి ప్రభావాలను కూడ అధ్యయనం చేయవలసిన అవసరం ఉందని కమిటీ చర్చల్లో వెల్లడైంది. ఈ ప్రాజెక్టుల ప్రభావాన్ని మంత్రిత్వ శాఖ అధ్యయనం చేసి తీర ప్రాంతాలకు నష్టం వాటిల్లకుండా విధాన నిర్ణయాల్లో మార్పులు తీసుకురావాలని కమిటీ సూచించింది.

ఏ) అండమాన్, నికోబార్, లక్షద్వీప్ ద్వీపాల సంరక్షణకు వీటిని మిగిలిన తీర ప్రాంతాల నుంచి విడదీయటం ఒక మార్గం అని భావించటం జరిగింది. CRZ నోటిఫికేషన్ నుంచి వీటిని డీ లింక్ చేయవచ్చు. ఈ ఐలాండ్ ప్రొటెక్షన్ జోన్ (ఐపిజెడ్)ను ప్రారంభోపన్యాసంలో అధ్యక్షుడు పేర్కొన్న

నియమాల ఆధారంగా ఏర్పాటు చేయవచ్చు. ఈ విధానం గురించి తదుపరి సమావేశాల్లో చర్చించేందుకు కమిటీ అంగీకరించింది.

14. సిఎంజెడ్ నోటిఫికేషన్ లోని ప్రొవిజన్లు, వాటిలో చేసిన మార్పులను ఉదహరిస్తూ ఒక ఛార్టును తయారు చేయాలని కమిటీ భావించింది. ఆయా ప్రొవిజన్లకు సంబంధించి వేర్వేరు భాగస్వాముల నుంచి అందిన కామెంట్లు, వాటిని కొత్తగా రూపొందించనున్న తీర ప్రాంత యాజమాన్య నిర్వహణ విధానాల్లో ఏ విధంగా చేర్చే అవకాశం ఉంది? వంటి వివరాలను కూడా ఛార్టులలో చూపాలని నిర్ణయించటం జరిగింది.

15. CMZ నోటిఫికేషన్‌కు సంబంధించి స్థానిక కమ్యూనిటీలు, ప్రభుత్వేతర సంస్థలతో CEE చేపట్టిన సంప్రదింపుల నివేదికను మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌లో ఉంచాలని కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది.

16.1 ముసాయిదా నోటిఫికేషన్‌ను వెలువరించేందుకు ముందుగానే ప్రజల అభిప్రాయాలను మంత్రిత్వ శాఖ తెలుసుకోవాలని కేంద్ర సమాచార కమిషన్ ఉత్తర్వులు ఉన్నాయని సలహాదారు డాక్టర్ నళినీ భట్ కమిటీకి తెలియజేశారు.

16.2 స్థానిక కమ్యూనిటీలు, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల అభిప్రాయాలను తెలుసుకోవాలని కమిటీ అభిప్రాయపడింది. కనుక CMZ ముసాయిదాపై తమ సలహాలను, అభ్యంతరాలను తెలియజేసిన మత్స్యకారులు, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను మంత్రిత్వ శాఖ ఆహ్వానించి వారి అభిప్రాయాలను వినాలని కమిటీ పేర్కొంది. మత్స్యకారులు, ప్రభుత్వేతర సంస్థలతో సమావేశాన్ని 11 జులై 2009వ తేదీన నిర్వహించాలని నిర్ణయించింది.

16.3 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కూడా చర్చలను నిర్వహించాలని కమిటీ నిర్ణయించింది. పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖలో 7 జులై 2009వ తేదీన సమావేశం నిర్వహించాలని నిర్ణయించటం జరిగింది.

16.4 ఛాంబర్ ఆఫ్ కామర్స్, పరిశ్రమల సమాఖ్య వంటి వాటితో పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖలో 8 జులై 2009వ తేదీన సమావేశం నిర్వహించి, వారి అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలని కమిటీ నిర్ణయించింది.

★ ★ ★

## పాల్గొన్న సభ్యుల జాబితా

1. ప్రొఫెసర్ ఎం.ఎస్.స్వామినాథన్, అధ్యక్షుడు, ఎం.ఎస్. స్వామినాథన్ రిసెర్చ్ ఫౌండేషన్ (MSSRF), 3వ క్రాస్ స్ట్రీట్, ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, తారామణి, చెన్నై
2. డాక్టర్ శైలేష్ నాయక్, కార్యదర్శి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఓషన్ డెవలప్‌మెంట్, మహాసాగర్ భవన్, బ్లాక్ 12, CGO కాంప్లెక్స్, లోధి రోడ్, న్యూ ఢిల్లీ – 110 003
3. మిస్. సునీతా నారాయణ్, సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్, 41, తుగ్లకాబాద్ ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, న్యూ ఢిల్లీ – 110 062
4. శ్రీ జె.ఎం. మౌస్కర్, అదనపు కార్యదర్శి, పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ
5. డాక్టర్ నళినీ భట్, సలహాదారు, పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ
6. శ్రీ కార్తికేయ సారాభాయ్, CEE, అహమ్మదాబాద్
7. డాక్టర్ వి.సెల్వం, సంచాలకుడు, కోస్టల్ సిస్టమ్స్ రిసెర్చ్, ఎం ఎస్ స్వామినాథన్ రిసెర్చ్ ఫౌండేషన్ (ఎంఎస్ఎస్ఆర్ఎఫ్), 3వ క్రాస్ స్ట్రీట్, ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, తారామణి, చెన్నై
8. శ్రీ పి. మదేశ్వరన్, సంచాలకులు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఓషన్ డెవలప్‌మెంట్, మహాసాగర్ భవన్, బ్లాక్ 12, CGO కాంప్లెక్స్, లోధి రోడ్, న్యూ ఢిల్లీ – 110 003
9. డాక్టర్ ఎ.సెంథిల్ వేల్, అదనపు సంచాలకులు, పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ

★ ★ ★

**నోటిఫికేషన్‌ను ఫైనలైజ్ చెయ్యటానికి ఛైర్మన్ ప్రొ॥ ఎం.ఎస్. స్వామినాథన్ అధ్యక్షతన కమిటీ యొక్క రెండవ సమావేశము - 7 జూలై 2009, రూమ్ నెం. 403, 4వ అంతస్తు, పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వశాఖ, పర్యావరణ భవన్, CGO కాంప్లెక్స్, లోధీ రోడ్, న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమావేశ వివరాలు :**

1. CMZ నోటిఫికేషన్‌ను ఫైనలైజ్ చెయ్యటానికి 7.7.2009న ప్రొ॥ ఎం.ఎస్. స్వామినాథన్ అధ్యక్షతన రెండవ సమావేశం జరిగింది. ఈ రెండవ సమావేశం ఈ కోస్టల్ జోన్ మానేజ్‌మెంట్ నోటిఫికేషన్‌పై రాష్ట్ర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సలహాలు, అభ్యంతరాలను తెలుసుకోవటానికి ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యుల వివరాలు అనుబంధంగా యివ్వబడ్డాయి. అప్పటికే అందుకున్న కామెంట్లను వీరికి అందించడం జరిగింది.

2. మొదటి సమావేశంను బట్టి సభ్యులు కొన్ని మార్పులు సూచించగా వాటిని గమనించడమైనది.

3. ఛైర్మన్ వివిధ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ అధికారులకు స్వాగతం పలికి CMZ 2008 నోటిపికేషన్‌పై వారి అభిప్రాయాలను కోరారు.

4. న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్, ఇండియా లిమిటెడ్ (NPCIL) వారు ఈ CMZ నోటిఫికేషన్‌లో అణువిద్యుత్ ఉత్పత్తికి, అణు ఖనిజాల వెలికి తీతకి (ఆన్‌షోర్‌లోనూ, ఆఫ్‌షోర్‌లోనూ అవకాశం, సదుపాయం ఉండాలని కోరారు. థోరియం బీచ్‌లలో లభ్యం అవుతుందని, దీనిని వెలికి తీయటానికి (వ్యక్తుల సహాయంతో) అనుమతి ఉండాలని కోరారు. మరియు ఒకసారి ఈ అణు సంబంధం సదుపాయాలు కల్పించిన తరువాత చేపల వేటకు ఎటువంటి ఆటంకం ఉండబోదు. అంతేకాక శీతలీకరణకు ఉపయోగించిన నీరు సముద్రంలోకి విడుదల చేయటం వల్ల మత్స్య సంపద దెబ్బతిన్నట్లు ఎక్కడా దాఖలాలు లేవు. NPCIL అణుశక్తి డిపార్ట్‌మెంట్ (DAE) ప్రాజెక్టులను డిఫెన్స్ ప్రాజెక్టులతో సమానంగా చూడాలి అని కోరారు. DAE ప్రాజెక్టులకు ICZMPలు DAE ద్వారానే తయారుచేయబడాలి మరియు MoEF నుండి ఒకేసారి అనుమతి పొందాలి.

5. నౌకాయాన మంత్రిత్వశాఖ అధికారులు, పోర్ట్‌లు, హార్బర్లను కూడా గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌లతోపాటుగా CRZ-1 ప్రాంతంలో అనుమతించాలి అని కోరారు. ఈ మంత్రిత్వశాఖ పోర్ట్ ప్రాంతం కొరకు ICZMP ని తయారుచేసి ఒకేసారి అనుమతి పొందాలి. ఏదైనా ప్రాజెక్ట్‌కు అవసరమైతేనే EIA ద్వారా EMPని తయారుచేసి అనుసరించాలని (Environment Impact Assessment Notification, 2006 ప్రకారం) అభిప్రాయపడ్డారు. చర్చా సమయంలో పోర్ట్ అథారిటీలు, పోర్ట్ సమీపంలో ఇతర వ్యక్తులచే ప్రతిపాదించబడే పోర్ట్‌లు, హార్బర్ల నిమిత్తం సంప్రదించటంలేదని పేర్కొన్నారు. ఈ విధంగా పోర్ట్ అథారిటీలను సంప్రదించకుండా వీటి నిర్మాణం జరగడం ప్రమాదకరమైనదని, ముఖ్యంగా మన్నుకోత దిబ్బవేయటం, ఆవరణ వ్యవస్థలను కోల్పోవటం వంటి ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని ఈ భారీ పనుల వల్ల వీటికి ప్రమాదం వాటిల్లకుండా చూడాలి.

6. టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, పట్టణ అభివృద్ధి మంత్రిత్వశాఖ వారు సెట్ బ్యాక్ లైన్‌ని ఒక నిర్దిష్ట సమయాన్ననుసరించి దాని యొక్క ప్రమాణాలు సముద్రమట్టం పెరుగుదల మరియు అక్కడి ప్రాంత స్థానిక భూస్వరూప పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నిర్ణయించాలి అని తెలిపారు. అంతేకాక నేషనల్ బోర్డ్ ఫర్ సస్‌టెయినబుల్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్‌లో ఆ ప్రాంత ఆదివాసుల ప్రతినిధులు అంటే అండమాన్ నికోబార్ దీవుల బెస్తవారి ప్రతినిధులు ఉండాలి అని అభిప్రాయపడ్డారు.

7. వ్యవసాయ మంత్రిత్వశాఖ అధికారులు ఆ ప్రాంతంలోని మారి కల్చర్ మరియు ఆక్వాకల్చర్ కార్యకలాపాలు కోస్టల్ ఆక్వా కల్చర్ యార్డు ద్వారా నియంత్రించబడాలని అభిప్రాయం వ్యక్తపరిచారు. అంతేకాక నేషనల్ బోర్డ్ ఆఫ్ సస్‌టెయినబుల్ డెవలప్‌మెంట్‌లో ఆక్వాకల్చర్ అథారిటీ సభ్యులు కూడా ఉండాలని కోరారు. అంతేకాక నోటిఫికేషన్‌లో ఇసుక తీయటం (పూడిక), ఫిషింగ్ హార్బర్లు నిర్మించటం మొ॥ వాటిలో ఉన్న లోపాలు సవరించాలని కోరారు.

8. డామన్ అండ్ దయ్యూ తరపున విచ్చేసిన శ్రీ లలూ భాయ్ పటేల్ అనే పార్లమెంట్ సభ్యుడు ఈ డామన్ దయ్యు ప్రాంతాలు అతి చిన్న భూభాగం కలిగి ఒక వైపు సముద్రం, మరొక వైపు ఉపనదులు కలిగి ఉన్నాయని అన్నారు. CRZ నిబంధనలు ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకున్నాయని తెలిపారు. ఈయన డామన్ అండ్ దయ్యు ప్రాంతాన్ని వీటిలో అడవులు వున్న CRZI ప్రాంతాలను మినహాయించి CRZ II ప్రాంతంలో చేర్చాలని మంత్రిత్వ శాఖను కోరారు. అంతేకాక CRZ ప్రాంతంలో శ్మశాన భూములకు వీలు ఉండాలన్నారు.

9. గుజరాత్ గవర్నమెంట్ నుండి శ్రీ నందా ఈ సెట్‌బ్యాక్ లైన్ గుర్తింపు అనేది చాలా సమయం తీసుకుంటుందని, ఆ సమయం వరకు CMZ నోటిఫికేషన్ అమలు వీలు కాదని తెలిపారు. కాబట్టి అమలులో ఉండే ఈ జాప్యం వల్ల అతిక్రమణలు ఎక్కువ అవుతాయని తెలిపారు. సముద్రంలో భాగాలను కూడా ఈ జోన్‌లో కలపటాన్ని ఈయన సమర్థించారు. అంతేకాక మడఅడవులను కదిలించకూడదని, స్థానిక ప్రజల సహకారంతో వీటిని సంరక్షించాలని అన్నారు. అంతేకాక జోన్ II లోనూ III లోనూ ఉన్న లోపాలను ఎత్తిచూపారు. అంతేకాక ఇసుక పూడిక తీత జోను CRZ III లో ఇవ్వబడింది. దానిని సవరించాలి అన్నారు. అంతేకాక ఈ ప్రాంతంలో వచ్చే ప్రాజెక్టులకు 4 క్లియరెన్స్‌లు అవసరం అని, దీనివల్ల చాలా సమయం వృధా అవుతుంది అని కావున ఒకే క్లియరెన్స్ ఉండేలా చూడాలి అని అన్నారు.

10. కర్ణాటక నుండి వచ్చిన అధికారులు కూడా ఇవ్వబడిన సమయంలో ఈ సెట్ బ్యాక్ లైన్‌ను నిర్ణయించడం జరుగుతుందా అని అనుమానపడ్డారు. నేషనల్ బోర్డ్‌లో తీరప్రాంత రాష్ట్రాల సభ్యులను చేర్చాలని కోరారు. ముఖ్యంగా ప్రణాళికలను, కోస్తా ప్రాంత ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వటానికి జనాభా సాంద్రత ఆధారంగా CMZ-II ని నిర్ణయించే విధానంలో 2000 సం॥ నాటి జనాభా లెక్కలు పరిగణలోకి తీసుకోవాలన్నారు. అలాగే క్లియరెన్స్‌లకు సంబంధించి కూడా ఒకే మార్గం ఉండాలి అన్నారు.

11. తమిళనాడు ప్రభుత్వం నుండి వచ్చిన శ్రీ అన్నామలై గౌ॥ తమిళనాడు ముఖ్యమంత్రి గారు ఈ నోటిఫికేషన్‌పై సలహాల కోసం మరింత సమయాన్ని కోరుతున్నారని చెప్పారు. అంతేకాక ఈ నోటిఫికేషన్‌ను తమిళంలో కూడా ఇవ్వాలని కోరారు. అంతేకాక సముద్రం నుండి భూమివైపుకి అభివృద్ధి కార్యక్రమాలని నియంత్రించడం ద్వారా పట్టణాల అభివృద్ధిపై వల్‌నరబిలిటీ లైన్ ప్రభావం ఉంటుందని చెప్పారు. అంతేకాక అటవీకరణ ప్రాజెక్టులకు క్లియరెన్స్ అవసరం లేకుండా చేయాలని అన్నారు.

12. CIDCO నుంచి విచ్చేసిన శ్రీ జి.ఎస్. గిల్ ముంబై వంటి మెట్రోపాలిటన్ సిటీల అభివృద్ధికి ఈ నియంత్రణలు ఆపాదించకుండా కేవలం స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులకు విడిచిపెట్టాలి అని కోరారు. ఈ విషయంలో ఎటువంటి నియంత్రణలు అయినా ఈ పట్టణాల అభివృద్ధిని ఆటంకపరుస్తాయని, ఏ విధంగాను గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు వలసలను అరికట్టలేమని చెప్పారు. మడ అడవులున్న లోతట్టు ప్రాంతంలో పూడిక తీయడం ద్వారా ఈ ప్రాంతంలో వరద నీరును నిలిపి ఉంచే సామర్థ్యాన్ని పెంచాలన్నారు. ముఖ్యంగా నివాసాల అభివృద్ధిని గూర్చి మాట్లాడుతూ ఇక్కడ అనేక మురికివాడల్లో సక్రమంగా లేని / కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ఇళ్ళలో అనేకమంది నివశిస్తున్నారని చెప్పారు. నేషనల్ పాలసీ ఆఫ్ హౌసింగ్ ప్రకారం వీరికి వీరికి భద్రమైన ఇళ్ళను అందించటానికి ఆర్థికంగా మెరుగైన FSI ని నియమించాలని కోరారు. DCR రూల్స్ పరంగా సముద్రం వైపుకు లేక భూమి వైపుకు FSIను ఫ్రీజ్ చెయ్యకూడదన్నారు. అంతే కాక Vulnerability Line ను నిర్ణయించేందుకు ఖచ్చితమైన మార్గదర్శకాలు ఉండాలని, దీనిని వివిధ ఏజెన్సీలు కాక ఒక్క ఏజెన్సీనే చేపడితే అభిప్రాయ భేదాలకు తావుండదని తెలిపారు. అంతేకాక దీనికి సంబంధించిన డేటాను డిజిటల్ విధానంలో ఎక్కువ స్కేలు గల (పటం) మ్యాప్‌లో MoEF ప్రచురించాలన్నారు.

13. ఈ అభిప్రాయాలు అన్నీ విన్న తరువాత గౌ॥ ఛైర్మన్ గారు వీటినన్నింటినీ పరిశీలిస్తామని చెప్పారు. ఛైర్మన్ యొక్క వందన సమర్పణలో సమావేశం ముగిసింది.

★ ★ ★

## పాల్గొన్న సభ్యుల జాబితా (7.7.2009)

1. ప్రొ॥ ఎం.ఎస్. స్వామినాథన్, ఛైర్మన్, ఎం.ఎస్. స్వామినాథన్ రీసెర్చి ఫౌండేషన్, 3rd క్రాస్ స్ట్రీట్, ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, తారామణి, చెన్నై.
2. డా॥ శైలేష్ నాయక్, సెక్రటరీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఓషన్ డెవలప్‌మెంట్, మహాసాగర్ భవన్, బ్లాక్-12, C.G.O. కాంప్లెక్స్, లోధీ రోడ్, న్యూఢిల్లీ.
3. Ms. సునీత నారాయణ్, సెంటర్ ఫర్ సైన్స్ ఎండ్ ఎన్విరాన్‌మెంట్, 41 తుగ్లక్‌బాద్, ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, న్యూఢిల్లీ - 110062.
4. శ్రీ J.M. మౌస్కర్, అడిషనల్ సెక్రటరీ, పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ.
5. డా॥ నళిని భట్, సలహాదారులు, పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ.
6. డా॥ సెంథిల్ వేల్, అడిషనల్ డైరెక్టర్, పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ.
7. డా॥ జితేంద్ర సింగ్, NPCIL ముంబై.
8. శ్రీ ఎ.బి. ఆవటి, సైంటిఫిక్ ఆఫీసర్-జి, అటామిక్ ఎనర్జీ డిపార్ట్‌మెంట్, స్ట్రేటజిక్ ప్లానింగ్ గ్రూప్, అణుశక్తి భవన్, C.S.M. మార్గ్, ముంబై - 400 001.
9. శ్రీ C.B. జైన్, ప్రాజెక్ట్ డైరెక్టర్, (TNPB), న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, 2, ENT బ్లాక్, నూబ్, అణుశక్తి నగర్, ముంబై.
10. కెప్టెన్ సుభాష్ కుమార్, ఛైర్మన్, చెన్నై పోర్టు ట్రస్టు, చెన్నై, తమిళనాడు.
11. Ms. గీతూ జోషి, డిప్యూటీ సెక్రటరీ (పోర్ట్ డెవలప్‌మెంట్), నౌకాయాన మంత్రిత్వశాఖ.
12. శ్రీ జి.పి. రాయ్, మానేజర్ (PPD), జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ ట్రస్ట్, అడిమిన్ బిల్డింగ్, షేవా, తల్, ఉరన్, నవీ ముంబై - 400 707.
13. శ్రీ ఉదిత్ రత్న, టౌన్ అండ్ కంట్రీ ప్లానర్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆర్గనైజేషన్, ఇ బ్లాక్, వికాస్ భవన్, ఐ.పి. ఎస్టేట్, న్యూఢిల్లీ-2.
14. శ్రీ సతీష్ కుమార్, P.M., సీనియర్ ఇంజినీర్, సివిల్, కొచ్చిన్ పోర్ట్ ట్రస్ట్
15. శ్రీ పి. మాదేశ్వరన్, సైంటిస్ట్-F, మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్, న్యూఢిల్లీ.
16. శ్రీ శంకర్ ఎల్., డిప్యూటీ కమీషనర్ (ఫిషింగ్ హార్బర్), వ్యవసాయ మంత్రిత్వ శ్రాఖ.
17. డా॥ ఆర్. అన్నామలై, డైరెక్టర్, ఎన్విరాన్‌మెంట్ డిపార్ట్‌మెంట్, పానగాల్ బిల్డింగ్స్, సైదాపేట్, చెన్నై, తమిళనాడు.
18. శ్రీ కన్వర్ పాల్, సెక్రటరీ (ఇకాలజీ అండ్ ఎన్విరాన్‌మెంట్), కర్ణాటక ప్రభుత్వం, బెంగుళూరు.
19. Ms. ఉమ అడుసుమిల్లి, చీఫ్ ప్లానింగ్ డివిజన్, MMRDA, ముంబై.
20. శ్రీ S.K. నందా, ప్రిన్సిపల్ సెక్రటరీ, గుజరాత్.
21. శ్రీ లలూ భాయ్ పటేల్, డామన్ అండ్ దయ్యూ, శాసనసభ సభ్యులు, లోక్ సభ.
22. శ్రీ జి.ఎస్. గిల్, వైస్ CMD, CIDCO, నరిమన్ పాయింట్, ముంబై.

★ ★ ★

**కోస్టల్ మేనేజ్‌మెంట్ జోన్ (CMZ) నోటిఫికేషన్‌కు తుది రూపునిచ్చేందుకు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ మూడవ సమావేశం ప్రొఫెసర్ ఎం.ఎస్.స్వామినాథన్ అధ్యక్షతన 8 జూలై 2009వ తేదీన రూమ్ నెంబర్.402, 4వ అంతస్థు, పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ, పర్యావరణ భవన్, సిజిఓ కాంప్లెక్స్, లోధి రోడ్, న్యూ ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.**

1. కోస్టల్ మేనేజ్‌మెంట్ జోన్ (CMZ) నోటిఫికేషన్‌కు తుది రూపునిచ్చేందుకు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ మూడవ సమావేశం పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ లో ప్రొఫెసర్ ఎం.ఎస్.స్వామినాథన్ అధ్యక్షతన 8.07.2009వ తేదీన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వారి జాబితాను అనుబంధంలో ఇవ్వటం జరిగింది.
2. 27.06.2009వ తేదీన జరిగిన తొలి సమావేశం వివరాల కాపీలను, ఐలాండ్ ప్రొటెక్షన్ జోన్ (IPZ) నోటిఫికేషన్ ముసాయిదా కాపీలతో పాటు పంపిణీ చేయటం జరిగింది.
3. అసోసియేషన్ సభ్యులను అధ్యక్షుడు ఆహ్వానించి, కోస్టల్ మేనేజ్‌మెంట్ జోన్ నోటిఫికేషన్, 2008 ముసాయిదాపై వారి అభిప్రాయాలను తెలియజేయవలసిందిగా కోరారు.
4. వల్నరబిలిటీ లైన్‌ను నిర్ణయించే అధికారాన్ని స్థానిక సంస్థలకు వదిలి పెట్టాలని CREDAI, తమిళనాడు సభ్యుడు సూచించారు. తీర ప్రాంత యాజమాన్య నిర్వహణ నోటిఫికేషన్‌లో ఇళ్ల ప్రస్తావన లేదని, దీనిని నోటిఫికేషన్‌లో చేర్చాలని సూచించారు. కోస్టల్ మేనేజ్‌మెంట్ జోన్ –II గా ప్రకటించటానికి చదరపు కిలో మీటరుకు 400 మంది వ్యక్తులను ఏ ప్రాతిపదిక మీద తీసుకోవటం జరిగిందో తెలియజేయాలని ఆయన కోరారు.
5. కేరళ లోని బ్యాక్‌వాటర్స్ ప్రాంతాలను విడిగా చూడాలని కేరళ బిల్డర్స్ అసోసియేషన్ సభ్యుడు సూచించారు. కేరళలో సముద్ర తీర ప్రాంతం కంటే బ్యాక్‌వాటర్స్ ప్రాంతాలే ఎక్కువని, ఈ ప్రాంతాల్లో జన సాంద్రత కూడా ఎక్కువేనని ఆయన పేర్కొన్నారు. సెట్‌బ్యాక్ లైన్‌ను నిర్ణయించేందుకు మార్గదర్శకాలను తెలియజేయాలని ఆయన మంత్రిత్వ శాఖను కోరారు. దీని అమలును స్థానిక సంస్థలకే వదిలివేయాలని ఆయన సూచించారు.
6. ముంబాయిలో 60 శాతంకు పైగా ప్రజలు మురికివాడలలో నివసిస్తారని, CRZ ప్రాంతంలో 16000 పాత భవనాలు ఉన్నాయని CREDAI, ముంబాయి సభ్యులు తెలియజేశారు. ఈ పాత భవనాలు కూలిపోవటం వల్ల గతంలో ఎందరో ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. మురికివాడల ప్రజలకు, ఈ పాత భవనాల్లో నివసిస్తున్న వారికి మంచి ఇళ్ల సదుపాయాన్ని కల్పించేందుకు ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్‌ను పెంచాలని వాళ్లు అభిప్రాయపడ్డారు. DCR రూల్స్‌లో ప్రకారం ఎక్కువ FSIని అనుమతించే విషయాన్ని పరిశీలించాలని వారు మంత్రిత్వ శాఖను కోరారు.
7. CREDAI సభ్యుల అభిప్రాయాలతో రీమేకింగ్ ముంబాయి సభ్యులు ఏకీభవించారు. ముంబాయిలో ఇళ్ల స్థితిగతులను గురించి ప్రస్తావిస్తూ అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో FSIని పెంచాలని, ఇందుకు బైలాస్‌లో పర్యావరణాంశాలను పరిగణన లోకి తీసుకోవాలని అన్నారు.
8. పైన పేర్కొన్న అంశాలనే ACE లింక్స్ సభ్యుడు కూడా సమర్థించారు. జోనల్ ప్లానింగ్‌కు కోస్టల్ మేనేజ్‌మెంట్ జోన్ నోటిఫికేషన్ అవకాశం ఇస్తుందంటూ ఆయన పేర్కొన్నారు.
9. ఇప్పటికే కొనసాగుతున్న కాస్టిక్ సోడా, ఉప్పు తయారీ యూనిట్లను, సముద్రపు నీటిని ముడి సరుకుగా ఉపయోగించుకొనే ఇతర యూనిట్లను యధాతథంగా ఉంచాలని అల్కాని మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ సభ్యులు, టాటా కెమికల్స్ సభ్యులు సూచించారు. సిఆర్‌జెడ్ ప్రాంతం లోని ఈ యూనిట్ల ఆధునీకరణకు, విస్తరణకు అనుమతి ఇవ్వాలని వారు కోరారు. జోనల్ ప్లాన్‌లో సామాజిక, జీవనోపాధి అంశాలను చేర్చేందుకు కోస్టల్ మేనేజ్‌మెంట్ జోన్ నోటిఫికేషన్ దోహదపడుతుందని టాటా కెమికల్స్ సభ్యుడు పేర్కొన్నారు. తీర ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న యూనిట్లు తమ ప్రాజెక్టులలో భాగంగా సామాజిక బాధ్యతను కూడా నెరవేర్చే విధంగా నియమావళిని రూపొందించాలని మంత్రిత్వ శాఖకు సూచించారు.
10. అన్ని రకాల ఉత్పత్తులను తీర ప్రాంతాల్లో నిల్వ చేసుకొనేందుకు అనుమతి ఇవ్వాలని గణేష్ బెంజోప్లాస్ట్ సభ్యుడు సూచించారు.
11. అధికారుల అభిప్రాయాలను విన్న తర్వాత వారు చేసిన కామెంట్లను దృష్టిలో ఉంచుకొంటామని, తగు చర్యలు తీసుకొంటామని అధ్యక్షుడు హామీ ఇచ్చారు.
    అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేయటంతో సమావేశం ముగిసింది.

★ ★ ★

## పాల్గొన్న సభ్యుల జాబితా

1. ప్రొఫెసర్ ఎం.ఎస్.స్వామినాథన్, అధ్యక్షుడు, ఎం ఎస్ స్వామినాథన్ రిసెర్చ్ ఫౌండేషన్ (ఎంఎస్ఎస్ఆర్ఎఫ్), 3వ క్రాస్ స్ట్రీట్, ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, తారామణి, చెన్నై
2. డాక్టర్ శైలేష్ నాయక్, కార్యదర్శి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఓషన్ డెవలప్‌మెంట్, మహాసాగర్ భవన్, బ్లాక్ 12, CGO కాంప్లెక్స్, లోధి రోడ్, న్యూ ఢిల్లీ – 110 003
3. మిస్. సునీతా నారాయణ్, సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్, 41, తుగ్లకాబాద్ ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, న్యూ ఢిల్లీ – 110 062
4. శ్రీ జె.ఎం. మౌస్కర్, అదనపు కార్యదర్శి, పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ
5. డాక్టర్ నళినీ భట్, సలహాదారు, పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ
6. శ్రీ పి. మదేశ్వరన్, సంచాలకుడు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఓషన్ డెవలప్‌మెంట్, మహాసాగర్ భవన్, బ్లాక్ 12, CGO కాంప్లెక్స్, లోధి రోడ్, న్యూ ఢిల్లీ – 110 003
7. డాక్టర్ ఎ.సెంథిల్ వేల్, అదనపు సంచాలకుడు, పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ
8. M/s ACE Links, 1401, కాంటినెంటల్ టవర్, షెర్లీ రాజన్ రోడ్, రిజ్వి కాంప్లెక్స్, బాంద్రా (వెస్ట్), ముంబాయి 400050
9. శ్రీ అమిత్ రంజన్, మహీంద్రా హాలిడేస్, 873/4, నేతాజీ సుభాష్ ప్లేస్, పితంపురా, న్యూఢిల్లీ
10. డాక్టర్ వై.ఆర్.సింగ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎఎంఎఐ
11. డాక్టర్ అరుప్ బసు, టాటా కెమికల్స్ లిమిటెడ్, అంధేరి –కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబాయి 400059
12. శ్రీ రమేష్ పిలాని పొడ్రిగుజ్, గణేష్ బెంజో ప్లాస్ట్, మెరైన్ లైన్స్, ముంబాయి
13. శ్రీ థంకాచన్ థామస్, కేరళ బిల్డర్స్ ఫోరం, కొచ్చిన్
14. శ్రీ ప్రకాశ్ చల్లా, వైస్ ప్రెసిడెంట్, CREDAI, చెన్నై
15. శ్రీ జి.పి.సవ్‌లాని, రెసిడెంట్ డైరెక్టర్, CREDAI, 105, అన్సాల్ భవన్, 16, కె.జి.మార్గ్, న్యూ ఢిల్లీ 1
16. ది జనరల్ మేనేజర్ (రియల్ ఎస్టేట్స్), అవర్‌సేకర్ అండ్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, 1252, పుష్పాంజలి అపార్ట్‌మెంట్స్, మొదటి అంతస్తు, ఓల్డ్ ప్రభాదేవి రోడ్డు, ప్రభాదేవి, ముంబాయి 400012
17. ది ఛైర్‌మన్ అండ్ మానేజింగ్ డైరెక్టర్, యునీ రియాలిటీ అండ్ డెవలర్స్ లిమిటెడ్, కెకె టవర్స్, గ్రౌండ్ ఫ్లోర్, పరేల్ ట్యాంక్ రోడ్డు, ఆఫ్ జిడి అంబేద్కర్ మార్గ్, పరేల్, ముంబాయి 400012
18. ది ఛైర్‌మన్ అండ్ మానేజింగ్ డైరెక్టర్, లోక్ హౌసింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్, లోక్ భవన్, గ్రౌండ్ ఫ్లోర్, లోక్ భార్తి కాంప్లెక్స్, మరోల్ మరోషి రోడ్డు, మరోల్, అంధేరి ఈస్ట్, ముంబాయి 400059
19. ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ మహారాష్ట్ర, ముంబాయి
20. రీమేకింగ్ ఆఫ్ ముంబాయి ఫెడరేషన్, 18, మోతి బిల్డింగ్
21. శ్రీ డి.డి.లావనియా, యూనిటీ ఇన్‌ఫ్రాస్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, మండోలి ప్రిజన్ కాంప్లెక్స్, హర్ష్‌విహార్, ఢిల్లీ – 93
22. శ్రీ కె.కె. శర్మ, మంగుళూరు కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్, 1002, భికాజి కామా భవన్, న్యూ ఢిల్లీ – 66
23. మిస్ నిధి లాధా, CII, థాపర్ హౌస్, రెండవ అంతస్తు, జనపథ్, న్యూ ఢిల్లీ –1

★ ★ ★

**కోస్టల్ మేనేజ్‌మెంట్ జోన్ (CMZ) నోటిఫికేషన్‌కు తుది రూపునిచ్చేందుకు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ నాలుగవ సమావేశం ప్రొఫెసర్ ఎం.ఎస్.స్వామినాథన్ అధ్యక్షతన 11 జూలై 2009వ తేదీన రూమ్ నెంబర్.403, 4వ అంతస్థు, పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ, పర్యావరణ భవన్, సిజిఓ కాంప్లెక్స్, లోధి రోడ్, న్యూ ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.**

1. కోస్టల్ మేనేజ్‌మెంట్ జోన్ (CMZ) నోటిఫికేషన్‌కు తుది రూపునిచ్చేందుకు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ నాలుగవ సమావేశం పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ లో ప్రొఫెసర్ ఎం.ఎస్.స్వామినాథన్ అధ్యక్షతన 11.07.2009వ తేదీన జరిగింది. మత్స్యకారులు, మత్స్యకారుల సంఘాలను ఈ సమావేశానికి ఆహ్వానించటం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వారి జాబితాను అనుబంధంలో ఇవ్వటం జరిగింది.
2. అసోసియేషన్ సభ్యులను అధ్యక్షుడు ఆహ్వానించి, కోస్టల్ మేనేజ్‌మెంట్ జోన్ నోటిఫికేషన్, 2008 ముసాయిదాపై వారి అభిప్రాయాలను తెలియజేయవలసిందిగా కోరారు.
3. CMZ నోటిఫికేషన్ ఖరారు అయితే వేలాది మత్స్యకారులు నిర్వాసితులవుతారని, వారి జీవనోపాధి దెబ్బ తింటుందని కె.హేమలత, ప్రధాన కార్యదర్శి, ఆల్ ఇండియా ఫిషర్స్ అండ్ ఫిషరీస్ వర్కర్స్ ఫెడరేషన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. తీర ప్రాంతాల్లో భారీ ఎత్తున పారిశ్రామికాభివృద్ధి చోటు చేసుకొని, థర్మల్ పవర్ స్టేషన్లు, పోర్టుల వంటి వాటిని నిర్మించటం వలన మత్స్యకారులపై వాటి ప్రభావం పడుతుందన్నారు. CRZ నోటిఫికేషన్ అభివృద్ధిని నియంత్రించి, సంబంధిత కార్యక్రమాలను నిషేధిస్తుందని, కాని కోస్టల్ మేనేజ్‌మెంట్ జోన్ నోటిఫికేషన్ ఇందుకు విరుద్ధంగా పరిశ్రమలు, రిసార్టులు, గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుల ఏర్పాటును అనుమతిస్తుందని ఆమె అన్నారు. ఏ నోటిఫికేషన్‌ను అయినా ఖరారు చేసేముందు విస్తృతంగా చర్చలు, సంప్రదింపులు జరపాలని ఆమె కోరారు. ఎన్నికయిన స్థానిక సంస్థలు, గ్రామ సభల అనుమతి ఉంటేనే తీర ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలను అనుమతించాలని ఆమె అన్నారు. మత్స్యకారుల ప్రాతినిధ్యం ఉన్న ట్రేడ్ యూనియన్‌లకు నేషనల్ బోర్డులో స్థానం కల్పించాలని అన్నారు.
4. మిస్ కె.హేమలత అభిప్రాయాలతో శ్రీ మహేశ్ పాండ్య, పర్యావరణ మిత్ర, అహమ్మదాబాద్ ఏకీభవించారు. గుజరాత్‌లో ముఖ్యంగా ముంద్రాలో జరిగిన ఉల్లంఘనలను కమిటీకి ఆయన తెలియజేశారు. ప్రత్యేక ఆర్థిక మండళ్ల ఏర్పాటు కోసం భారీ ఎత్తున ముంద్రా ప్రాంతంలో మడ అడవులను నాశనం చేస్తున్నారని ఆయన కమిటీకి తెలిపారు. ఎన్ని సార్లు తెలియజేసినా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, SEZ ల పనులు జరుగుతూనే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.
5. ముంబాయి ప్రాంతాల్లో నివసిస్తున్న మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి శ్రీ మంగెరా, అధ్యక్షుడు, జుహు నారాయణ్, జుహు మొరగాన్, ముంబాయి కమిటీకి తెలియజేశారు. మురికి వాడల అభివృద్ధి పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు చెందిన భూమిని బిల్డర్ల చేతుల్లో పెడుతోందని, మత్స్యకారులకు మంచి ఇళ్లు లభిస్తాయంటూ ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరలేదని అన్నారు. ముంబాయిలో ముఖ్య ప్రాంతాలలో ఉన్న మత్స్యకారులు ఇపుడు నిర్వాసితులయ్యారని, వారి భూమిని డెవలపర్‌లకు అత్యధిక రేట్లకు విక్రయించటం జరిగిందని చెప్పారు. జాలరుల గ్రామమైన వెర్సోవాలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల చిత్రాలను ఆయన చూపించి, వీటికి వ్యతిరేకంగా ఎన్నో సంవత్సరాలుగా తాము చట్టపరంగా పోరాడుతున్నామని తెలిపారు. మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని, వారి జీవనోపాధి దెబ్బ తినకుండా చూడాలని ఆయన కమిటీని కోరారు. అనుమతి ఇస్తే తామే స్వయంగా ఇళ్లను నిర్మించుకోగలమని, అయితే కుటుంబ అవసరాలు పెరుగుతున్నందున ఎక్కువ ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్‌ను అనుమతించాలని కోరారు.
6. 8.7.2009వ తేదీన డెవలపర్స్ అభిప్రాయాలను తెలుసుకొనేందుకు జరిగిన సమావేశానికి తాను హాజరు కాలేకపోయానని శ్రీ రవీంద్ర డి. భోస్లే చెప్పారు. తీరం వెంబడి ఎత్తయిన ప్రాంతాల్లో టూరిజమ్ ప్రాజెక్టులను అనుమతించాలని ఆయన కమిటీని కోరారు.
7. ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన 10 వేల మందికి ఇళ్ల స్థలాలు మంజూరయినా, అవి మడ అడవుల బఫర్ ప్రాంతంలో ఉన్నందున వాళ్లు ఇళ్లను నిర్మించుకోలేక పోయారని శ్రీ టి.ఎస్.పవార్, అధ్యక్షుడు, ఎంహెచ్ఎడిఎ, ముంబాయి తెలిపారు. వారి సమస్యలను దృష్టిలో ఉంచుకొని నోటిఫికేషన్‌లో సవరణలు చేయాలని ఆయన కోరారు.
8. పైన ప్రతినిధి పేర్కొన్న విషయాలతో గ్రీన్ పీస్ ప్రతినిధులు ఏకీభవించారు.

అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలియజేయటంతో సమావేశం ముగిసింది.

* * *

## పాల్గొన్న సభ్యుల జాబితా

1. ప్రొఫెసర్ ఎం.ఎస్.స్వామినాథన్, అధ్యక్షుడు, ఎం ఎస్ స్వామినాథన్ రిసెర్చ్ ఫౌండేషన్ (ఎంఎస్ఎస్ఆర్ఎఫ్), 3వ క్రాస్ స్ట్రీట్, ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, తారామణి, చెన్నై
2. డాక్టర్ శైలేష్ నాయక్, కార్యదర్శి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఓషన్ డెవలప్‌మెంట్, మహాసాగర్ భవన్, బ్లాక్ 12, CGO కాంప్లెక్స్, లోధి రోడ్, న్యూ ఢిల్లీ - 110 003
3. మిస్. సునీతా నారాయణ్, సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్, 41, తుగ్లకాబాద్ ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, న్యూ ఢిల్లీ - 110 062
4. శ్రీ జె.ఎం. మౌస్కర్, అదనపు కార్యదర్శి, పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ
5. డాక్టర్ నళినీ భట్, సలహాదారు, పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ
6. డాక్టర్ వి.సెల్వం, సంచాలకులు, కోస్టల్ సిస్టమ్స్ రిసెర్చ్, ఎం ఎస్ స్వామినాథన్ రిసెర్చ్ ఫౌండేషన్ (ఎంఎస్ఎస్ఆర్ఎఫ్), 3వ క్రాస్ స్ట్రీట్, ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, తారామణి, చెన్నై
7. శ్రీ పి. మదేశ్వరన్, సంచాలకుడు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఓషన్ డెవలప్‌మెంట్, మహాసాగర్ భవన్, బ్లాక్ 12, C:G కాంప్లెక్స్, లోధి రోడ్, న్యూ ఢిల్లీ - 110 003
8. డాక్టర్ ఎ.సెంథిల్ వేల్, అదనపు సంచాలకులు, పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ
9. అడ్వకేట్ లక్ష్మణ్ నారాయణ్, బెదెతార్, ఆర్ నెం. బి107, శాస్త్రి నగర్, ప్రతిక్షా నగర్, సియాన్ (ఇ), ముంబాయి, మొబైల్ - 09221004093. ఎ)ఫ్రెండ్స్ ఆఫ్ సొసైటీ - ఎన్‌జిఒ బి) నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఫిషర్‌మెన్ సి) కొలి మకాసంఘ్, ముంబాయి
10. మిస్ కె.హేమలత, జనరల్ సెక్రటరీ, ఆల్ ఇండియా ఫిషర్స్, ఫిషరీస్ వర్కర్స్ ఫెడరేషన్, బిటి రానాడైవ్ భవన్, 13- ఎ, రౌజ్ ఎవెన్యూ, న్యూ ఢిల్లీ. మొబైల్ : 9868280410
11. శ్రీ మహేశ్ పాండ్య, పర్యావరణ్ మిత్ర, 502, రాజ్ అవెన్యూ, థాల్‌తేజ్, అహమ్మదాబాద్, 380059. ఫోన్ : 079- 26851801
12. శ్రీ మంగెరా, ఛైర్‌మన్, జుహు నారాయణ్, జుహు మొరగావ్, ఆర్ఆర్ఎం రోడ్డు, జుహు, ముంబాయి - 400 049
13. శ్రీ సంజీవ్ గోపాల్, 60, రిచ్‌మండ్, లాన్, బెంగుళూరు - 25
14. శ్రీ రాహుల్ ఎన్ పరదేశ్, 71 బి, రత్నాసనత్ సొసైటీ, న్యూ డిఎన్ నగర్, లింక్ రోడ్డు, అంధేరి (వెస్ట్), ముంబాయి -53 మొబైల్ : 09869039310
15. శ్రీ రవీంద్ర డి భోసలే, శ్రుతి విల్, యుమునా నగర్ హిగాది, ఎస్ నెం.21, ప్లాట్ నెం.100, ప్రాధికాం, పూనే 411 044 మొబైల్ : 9881636558
16. శ్రీ టి.ఎస్.పవార్, అధ్యక్షుడు, ఎంహెచ్ఎడిఎ, భుఖండ్, ముంబాయి. మొబైల్ : 09892782408

★ ★ ★